www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
ఆదివారం 23 ఫిబ్రవరి 2025
సంపుటి :06 సంచిక : 266 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాదం పై సీఎం ఆరా

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 22:



ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద జరిగిన ప్రమాదం పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టన్నెల్ వద్ద పై కప్పు

2 లో..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ ఫోన్

- ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాదం పై పీఎం ఆరా



2 లో..

## కులగణన రాహుల్ ఇచ్చిన అవకాశం

- నూటికినూరు శాతం ఖచ్చితమైన సర్వే ఇది
- కాంగ్రెస్ శ్రేణులు దీనిని అవకాశంగా తీసుకోవాలి
- విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలి
- కాంగ్రెస్ బిసి నేతల సమావేశంలో సిఎం రేవంత్ స్పష్టీకరణ




హైదరాబాద్,ఫిబ్రవరి22( వెలుతురు): బీసీ కులగణన సర్వే చేపట్టడం ద్వారా చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కులగణన విషయంలో భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన అవకాశం ఇదని, దీనిని ప్రజల్లోకి తీసుకుని వెళ్లి విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలన్నారు. కేవలం అంతా సిఎం రేవంత్ చూసుకుంటారని అనుకుంటే కుదరదని అన్నారు. ప్రతి ఒక్కరూ కులాల వారీగా మీటింగ్‌లు పెట్టి ప్రజలకు వివరించాలన్నారు. దాదాపు 25 రోజుల పాటు తెలంగాణలో పాదయాత్ర చేశారని.. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని సోనియాగాంధీ తెలంగాణను ఇచ్చారన్నారు. రాహుల్ గాంధీ మాట ఇచ్చిన తర్వాతే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకే సమగ్రమైన కులగణన చేపట్టామన్నారు. ఈ మేరకు బీసీ కులగణన సర్వేపై



2 లో..

## శక్తికాంత దాస్‌కు ప్రమోషన్

- ప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీ-2 గా నియామకం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి22( వెలుతురు): రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ ఆమోదించింది. శక్తికాంత దాస్ భాద్యతలు చేపట్టినప్పటి నుంచి ఆయన నియమాకం అమల్లోకి వస్తుంది. ప్రధానమంత్రి టర్మ్ వరకు కానీ

2 లో..

## పోలీస్ శాఖ అవసరాలు తీరుస్తాం

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



2 లో..

## గ్రామీణ ప్రాంత నీటి సరఫరా పై సచివాలయంలో అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష



2 లో..

## కేటీఆర్.. నోరు హద్దులో ఉంచి మాట్లాడు

నువ్వెంత నీ బతుకెంత....

నీ చిట్టా అంతా నా దగ్గరుంది...

- సవాల్ చేస్తే బండారమంతా బయటపెడతా
- మీ అయ్య లేకుండా నిన్ను రాళ్లతో కొడతారు
- డేట్, టైం ఫిక్స్ చేయాలని సవాల్
- కాంగ్రెస్ పై పోరాడుతున్న చరిత్ర బీజేపీదే
- మీరిద్దరే కేఆర్ బ్రదర్స్
- కేటీఆర్ పై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- సీఎంతో బహిరంగ చర్చకు సిద్ధమని వెల్లడి
- 6 గ్యారంటీలు, 15 శాతం కమీషన్ పైనా చర్చిద్దామని వెల్లడి
- గ్రామాల వారీగా కేంద్రం ఏం చేసిందో, రాష్ట్ర ప్రభుత్వం ఏం చేసిందో లెక్కలతో వివరిస్తానని స్పష్టీకరణ



- కాంగ్రెస్ పై పోరాడుతున్న చరిత్ర బీజేపీదేనని వెల్లడి
- ఎస్ఎల్ బీసీ ఘటనపట్ల కేంద్ర మంత్రి దిగ్భ్రాంతి

కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 22: రేవంత్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచంగా నిలిచారని, వీరిద్దరూ ఆర్ఎస్ బ్రదర్సేనంటూ మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర

3 లో..

## ఒక్కరోజే 1.29 కోట్ల మంది భక్తులు స్నానాలు

- ఇప్పటివరకు మొత్తం 60.2 కోట్లకు పైగా భక్తులు రాక
- శివరాత్రికి భారీగా ఏర్పాట్లు చేసిన యూపి ప్రభుత్వం

ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి22( వెలుతురు): ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాకు దేశంతోపాటు ప్రపంచం నలుమూలల నుంచి కోట్లాది మంది భక్తులు తరలివస్తున్నారు. ఈ క్రమంలోనే మరో అరుదైన రికార్డుకు చేరువైంది. శనివారం ఫిబ్రవరి 22న సాయంత్రం 6 గంటల వరకు 1.29 కోట్ల మంది భక్తులు స్నానాలు ఆచరించారు. దీంతో ఇప్పటివరకు

2 లో..

## మహిళా శిశు సంక్షేమ శాఖలో కొలువులు

- మొత్తం 14,236 పోస్టుల భర్తీకి రంగం సిద్ధం

హైదరాబాద్,ఫిబ్రవరి22( వెలుతురు): రాష్ట్రంలోని మహిళా శిశు సంక్షేమ శాఖలో కొలువుల జాతర మొదలైంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీకి ప్రభుత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చేసింది. ఖాళీల భర్తీకి సంబంధించిన ఫైల్ మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంతకం చేశారు. మొత్తం 6399 అంగన్వాడీ టీచర్లు, 7837 హెల్పర్ల పోస్టుల భర్తీకి

2 లో..

## ఎపికి ఇద్దరు ఐపిఎస్ అధికారులు

- అంజనీకుమార్, అభిలాష్ బిస్త్‌ల రిలీవ్

హైదరాబాద్,ఫిబ్రవరి22( వెలుతురు): ఐపీఎస్ అధికారులు అంజనీ కుమార్, అభిలాష్ బిస్త్‌ను తెలంగాణ ప్రభుత్వం రిలీవ్ చేసింది. ఏపీలో చేరేందుకు వీలుగా వెంటనే రిలీవ్ చేస్తున్నట్లు సీఎస్ శాంతికుమారి జీవోలో పేర్కొన్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి రిలీవ్‌పై ఎన్నికల కమిషన్‌కు ప్రభుత్వం లేఖ రాసింది. కరీంనగర్‌లో ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నందున అభిషేక్ మహంతి విషయంలో నిర్ణయం తీసుకోవాలని

2 లో..



## తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ రెడ్డి



- యాక్సిడెంటల్ సిఎం అంటూ విమర్శలు
- దమ్ముంటే ఏడాది పాలనపై అసెంబ్లీలో చర్చ చేద్దాం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ సవాల్

హైదరాబాద్,ఫిబ్రవరి22( వెలుతురు): కాంగ్రెస్ ఏడాది పాలనపై అసెంబ్లీలో చర్చించేందుకు సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ చేశారు.తెలంగాణ ఆర్థిక స్థితిపై అసెంబ్లీలో చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు. సభ సాక్షిగా నాలుగు కోట్ల ప్రజల ముందు సీఎం రేవంత్

2 లో..

## అసెంబ్లీ సమావేశాలకు హాజరు కానున్న జగన్



2 లో..

## కులగణనతో బిసిల భవిష్యత్ అంధకారం


- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి



3 లో..

## శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద భారీ ప్రమాదం

- సొరంగ పనులు చేపడుతుండగా కూలిన పైకప్పు
- ఏడుగురు కార్మికులకు తీవ్ర గాయాలు
- ఆస్పత్రికి తరలించి చికిత్స
- సిఎం రేవంత్ దిగ్భ్రాంతి... హుటాహుటిని ఉత్తమ్ చేరిక



నాగర్‌కర్నూలు,ఫిబ్రవరి22( వెలుతురు): ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం చోటుచేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద ఈ భారీ ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం ఉదయం 8:30 గంటల సమయంలో మూడుమీటర్ల మేర పైకప్పు కూలిపోయిన ఘటనలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. టన్నెల్ పనులు జరుగుతున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించడంతో ప్రాజెక్టు పరిసరాల్లో తీవ్ర కలకలం రేగింది. ఎడమవైపు సొరంగ పనులు జరుగుతుండగా, 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల

2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ ఫోన్

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 22:**
నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో ఎస్ఎల్బీసీ టన్నెల్ లో జరిగిన ప్రమాదంపై ఆరా తీసిన ప్రధాని.జరిగిన ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను ప్రధాని మోదీకి వివరించిన సీఎం రేవంత్ రెడ్డి.సొరంగంలో ఎనిమిది మంది కార్మికులు చిక్కుకున్నారని, వారిని కాపాడేందుకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టామని ప్రధానికి తెలిపిన సీఎం.సహాయక చర్యలను మంత్రులు ఉత్తమ్ కుమార్? రెడ్డి, జూపల్లి కృష్ణారావు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారని ప్రధానికి వివరించిన సీఎం.సహాయక చర్యల కోసం వెంటనే ఎన్డీఆరెఫ్ టీం ను పంపిస్తామని సీఎంకు చెప్పిన ప్రధాని మోదీ.పూర్తిస్థాయి సహకారం అందించేందుకు కేంద్రప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చిన ప్రధాని మోదీ. దీంతో ప్రధాని మంత్రి కి ధన్యవాదాలను తెలియజేసిన సీఎం రేవంత్ రెడ్డి అలాగే తమకు కవసిల్సిన సహాయం గురించి పీఎం కు తెలియజేఅయినట్లు సీఎం తెలిపారు,

## ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాదం పై సీఎం ఆరా

కూలి పలువురికి గాయాలైన సమాచారం అందిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్,ఎస్పీ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, ఇరిగేషన్ విభాగం అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు అందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్య నాథ్ దాస్, ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక హెలీకాప్టర్ లో ప్రమాదం జరిగిన పాంతానికిబయలుదేరారు.అనంతరం అక్కడి పరిస్థితి పై అధికారులతో వారు సమీక్షించారు,

## పోలీస్ శాఖ అవసరాలు తీరుస్తాం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 22:**
దేశంలో తెలంగాణ పోలీస్ కు మంచి పేరు ఉందని వారికి ఎలాంటి సమస్యలున్న పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో శనివారం హోం శాఖ ప్రీ బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించి పలు అంశాలపైపోలీసుఉన్నతాధికారులతో చర్చించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం శర వేగంగా అభివృద్ధి చెందుతుంది. హైదరాబాదులో ప్రస్తుతం ఉన్న మూడు నగరాలకు తోడు నాలుగవ నగరం ఫ్యూచర్ సిటీ సైతం సిద్ధం అవుతుందని భట్టి విక్రమార్క చెప్పారు,రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వనరులు, వాతావరణం, ఉపాధి అవకాశాల నేపథ్యంలో పెద్ద ఎత్తున హైదరాబాద్ కు, రాష్ట్రానికి వలసలు పెరుగుతున్నాయి ఈ మేరకు భద్రత విషయంలో హోం శాఖ సిద్ధం కావాల్సిన అవసరం ఉందనీ ఈ సందర్భంగా భట్టి విక్రమార్క పేర్కొన్నారు, అలాగే రాష్ట్రంలో సరిహద్దుల్లో ఉండే సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి పరిష్కరిస్తామనీ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై పోలీసులు తక్షణమే స్పందించి అనేక సమస్యలను పరిష్కరించారని భట్టి విక్రమార్క తెలిపారు, ఈ సమావేశంలో రాష్ట్ర పోలీస్ అధికారులు జితేందర్, రవి గుప్తా, ఆనంద్ తదితర పోలీస్ అధికారులతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు,

## గ్రామీణ ప్రాంత నీటి సరఫరా పై సచివాలయంలో అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 22:**
సచివాలయంలో శనివారం నాడు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ పై మంత్రి సీతక్క అధికారులతో సమీక్ష నిర్వహించారు, ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి సీతక్క అధికారులకు ఆదేశాలను జారీచేశారు,రిజర్వాయర్ల నీటి నిల్వలు, విద్యుత్ సరఫరా, పంప్ హౌస్ మోటర్ల పనితీరును నిరంతరం పరిశీలిస్తూ, ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించాలన్నారు. అవసరమైతే జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక నిధులు కేటాయించే అంశాన్ని పరిశీలిస్తామనీ మంత్రి సీతక్క తెలిపారు , ఈ సమావేశంలో వేసవికి సంబంధించిన అనేక అంశాలపై చర్చించించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి సీతక్క తెలిపారు, ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయి గ్రామీణ, పట్టణ నీటి వనరుల అధికారులు తదితరులు పాల్గొన్నారు,

## మహిళా శిశు సంక్షేమ శాఖలో కొలువులు

రంగం సిద్ధమైంది. ఎన్నికల కోడ్ ముగియగానే నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఉంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల పోస్టుల భర్తీకి సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లు నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. మొత్తం 14,236 పోస్టులను తెలంగాణ ప్రభుత్వం భర్తీ చేయనుంది. తెలంగాణలో ఈ స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల కొలువులను భర్తీ చేయడం ఇదే తొలిసారి. ఖాళీల భర్తీ ప్రకియతో అంగన్వాడీలు మరింత పటిష్టంగా పనిచేయనున్నారు.


## శక్తికాంత దాస్‌కు ప్రమోషన్

తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. పీకే మిశ్రా 2019 సెప్టెంబర్ 11 నుంచి ప్రధానమంత్రికి పర్సనల్ సెక్రటరీగా ఉన్నారు. ఆరేళ్ల పాటు ఆర్బీఐ గవర్నర్‌గా పనిచేసిన శక్తికాంత దాస్ గత ఏడాది డిసెంబర్‌లో పదవీ విరమణ చేశారు. దీంతో ఆర్బీఐ 26వ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు స్వీకరించారు. 67 ఏళ్ల శక్తికాంత దాస్ 2018లో ఊర్జిత్ పటేల్ అకస్మాత్తుగా రాజీనామా చేయడంలో ఆర్బీఐ గవర్నర్ గవర్నర్ బాధ్యతలు చేపట్టారు. 1980 తమిళనాడు ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన దాస్ ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్ కాలేజీలో మాస్టర్ డిగ్రీ చేశారు. బర్మింగ్‌హామ్ యూనివర్శిటీలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. 2016 నవంబర్‌లో పెద్దనోట్లను రద్దు చేసినప్పుడు ఆర్థిక వ్యవహారాల కార్యదర్శిగా శక్తికాంతదాస్ ఉన్నారు. 2017 జూలై 1 నుంచి పలు ప్రత్యక్ష పన్నులు జీఎస్టీలో విలీనం చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. 2021లో ఆర్బీఐ గవర్నర్‌గా ఆయన పదవికాలం ముగియాల్సి ఉండగా మరో మూడేళ్ల పదవీకాలాన్ని పొడిగించారు.

## అసెంబ్లీ సమావేశాలకు హాజరు కానున్న జగన్

**అమరావతి,ఫిబ్రవరి22( వెలుతురు):**
అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని వైకాపా అధినేత జగన్ నిర్ణయించినట్టు సమాచారం. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సోమవారం గవర్నర్ ప్రసంగానికి హాజరుకానున్నారు. మంగళవారం నుంచి శాసనసభకు హాజరుపై జగన్ ఇంకా నిర్ణయానికి రాలేదని సమాచారం. శాసనసభకు, బ్జడెట్ సమావేశాలకు రావడంపై పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకోనున్నారని తెలుస్తోంది. ఈనెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నారు. 24న ఉదయం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. 28న 2025-26 ఆర్థిక సంవత్సరానికి బ్జడెట్ ప్రవేశపెట్టే అవకాశముంది. 15 పనిదినాలు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉంది. మొదటి రోజు బీఏసీ తర్వాత సభ ఎన్ని రోజులు జరపాలనేదానిపై నిర్ణయం తీసుకోనున్నారు.

## ఎపికి ఇద్దరు ఐపిఎస్ అధికారులు



ఈసీని కోరుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి లేఖ రాశారు. రహదారి భద్రత అథారిటీ ఛైర్మన్ అంజనీకుమార్(1990), తెలంగాణ పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్(1994), కరీంనగర్ పోలీసు కమిషనర్ అభిషేక్ మహంతి(2011)లు ఏపీకి వెళ్లాలని కేంద్ర హోంశాఖ శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చింది. 2014లో ఉమ్మడి రాష్ట్ర విభజన అనంతరం డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్(డీవోపీటీ)... రెండు రాష్ట్రాలకు అఖిల భారత సర్వీసు అధికారులను కేటాయించింది. దీనిపై కొందరు అధికారులు క్యాట్‌ను ఆశ్రయించడం.. తర్వాత డీవోపీటీ హైకోర్టులో పిటిషన్ వేయడం వంటి పరిణామాలు జరిగాయి. చివరకు 2024లో నియమించిన ఖండేకర్ కమిటీ సిఫార్సుల మేరకు ఇప్పుడు ముగ్గురు ఐపీఎస్‌లను ఏపీలో రిపోర్ట్ చేయాలని హోంశాఖ ఆదేశించింది.

# కులగణన రాహుల్ ఇచ్చిన అవకాశం

(మొదటి పేజీ తరువాయి..)
అనుమానాల నివృత్తిపై ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.బిసి సంగాల నేతలతో ఆయన మాట్లాడారు. విపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేస్తూ పూర్తి పారదర్శకంగా సర్వే చేపట్టాం. అధికారిక కార్యచరణకు అధికార బృందాన్ని వేశాం. బిహార్, కర్ణాటక సహా వివిధ రాష్ట్రాల్లోఅధ్యయనం చేశాం. కులగణనలో మూడు రోజుల పాటు ఇళ్ల వివరాలు సేకరించాం. ఇందుకోసం ప్రభుత్వంలోని 15 శాఖలకు చెందిన అధికారులను నియమించాం. మొత్తం 8 పేజీలతో ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని సేకరించాం. 36 వేల మంది డేటా ఆపరేటర్లను అదనంగా నియమించాం. ఎన్‌రోలర్‌గా సమాచారం సేకరించిన వారే డేటా ఎంట్రీ చేశారు. దాదాపు కోటి 12 లక్షలకుపైగా కుటుంబాలు కులగణన సర్వేలో పాల్గొన్నాయని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కులగణన ప్రయత్నమే చేయలేదు. న్యాయపరంగా, చట్టపరంగా నిబంధనలకు లోబడి చేశాం. 96.9 శాతం జరిగింది... 3.1 శాతం సర్వే రాలేదు. ఇంత పారదర్శకంగా కులగణన చేపడుతున్నా కొంత మంది నాయకులు ఇంకా చేయించుకోలేదు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 4 విభాగాలుగా జనాభా శాతాన్ని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేలో 5 కేటగిరీలున్నాయి. ముస్లింలలో ఓబీసీలను నాడు కేసీఆర్ ప్రభుత్వం విడిగా చెప్పలేదన్నారు. గుజరాత్‌లో కూడా ఓబీసీ ముస్లింలు ఉన్నారని ప్రధాని చెప్పారు. బీసీల లెక్క తేలితే మాకేంటి.. అని ఆ వర్గం అడుగుతారని భాజపా, భారాస భయపడుతోంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుంది. రాహుల్ గాంధీ ప్రధాని అయితే.. అన్ని రాష్ట్రాల్లో కులగణన జరిగితీరుతుంది. కులగణనను కాపాడుకోకపోతే.. బీసీలే నష్టపోతారు. ఇంత పకడ్బందీగా సర్వే చేసిన రాష్ట్రం ఇకపై కూడా మరొకటి ఉండదని సీఎం అన్నారు. నివేదిక ఆధారంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలో సూచనలు ఇవ్వాలని బీసీ సంఘాల నేతలను కోరారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ కార్యాచరణపై సూచనలివ్వాలని కోరారు. బీసీ జనాభా ప్రకారం వారికి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. కేసీఆర్ ,కేటీఆర్, హరీశ్ రావు జనాభా లెక్కల్లోనే లేరన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇన్ని అవకాశాలు ఇచ్చిన.. వాళ్లు కులగణన సర్వేలో పాల్గొనలేదన్నారు. కులగణన సర్వే లెక్క తప్పైతే ఎట్ల తప్పో వచ్చి చూపించాలన్నారు. ప్రతిపక్షాలు మొండిగా..తొండిగా వాదిస్తున్నారని సిఎం రేవంత్ విమర్శించారు. కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే తప్పుల తడక అని అందుకు సర్వే వివరాలు బయటపెట్టలేదన్నారు. కేసీఆర్ చెప్పిన లెక్కల ప్రకారం బీసీలు తగ్గారు..ఓసీలు పెరిగారని చెప్పారు. కాకి లెక్కలు చెప్పి జనాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు రేవంత్. కులగణన సర్వే తెలంగాణ దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ నిలుస్తోందన్నారు . దేశమంతా కులగణన చేయాల్సి వస్తుందని బీజేపీ భయపడుతోందన్నారు. కులగణన నూటికి నూరు శాతం పక్కా అని సీఎం రేవంత్ అన్నారు.కులగణన చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. బీసీ సంఘాలతో భేటీ అయిన రేవంత్ రెడ్డి.. కులగణనలో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలువబోతుందన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దన్నారు. సర్వే తప్పు అయితే..ఎట్ల తప్పో చూపించాలని బీజేపీ,బీఆర్ఎస్ కు సవాల్ విసిరారు. కుట్రలో భాగంగానే బీజేపీ,బీఆర్ఎస్ కులగణన సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కులగణన లెక్కలు తప్పు కాదని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కులాల వారీగా సమావేశాలు నిర్వహించి కులగణన లెక్క పక్కా అని మార్చి 10 లోగా తీర్మానం చేయాలని సూచించారు. ఇకపోతే బీసీ నేతల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఫైరయ్యారు. పార్టీ నేతలకు ముఖ్యమంత్రి క్లాస్ పీకారు. నేను చేసేది చేసినా.. ఇక మీ ఇష్టం అని నేతలకు సూచించారు. రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన ఆస్తి సర్వే.. కర్ర పట్టుకుని కాపాడుకుంటారో లేదో మీ ఇష్టం అని అన్నారు. సర్వే చేసినా నన్ను తిడుతున్నారు.. సర్వేలో కూడా పాల్గొనని వాళ్లను మంచోడు అంటున్నారని తెలిపారు. సర్వేలో పాల్గొనని వాళ్ల ఇంటి ముందు డప్పు కొట్టండి.. బలహీన వర్గాల నేతలు కులాల వారిగా సమావేశాలు పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బీసీల కోసం సర్వే చేసిన అని తనకు గర్వంగా ఉందని తెలిపారు. తాను తల ఎత్తుకుని తిరిగే పని చేశానన్నారు.. సర్వే బలహీన వర్గాల భావోద్వేగం.. మీరు కలిసి రండి అని అన్నారు. మిగిలిన విషయాల్లో విభేదించినా ఇబ్బంది లేదు.. కానీ కుల గణన విషయంలో మాత్రం తనకు సహకరించండని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మార్చి 10 లోపు అన్ని సంఘాలతో మీటింగులు పెట్టి చెప్పండి.. ఈ లెక్కలు కాదు.. కూడదు అని అంటే జీవితంలో మళ్ళీ అవకాశం రాదని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నివేదికను అనాధ చేయకండి.. ఎవరి కులం వారు ఆ సంఘాల సమావేశం పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ నేతలకు సూచించారు. కేసీఆర్ సర్వే ఎంత గొప్పగా ఉందో ఎస్సీ, ఎస్టీ ఉప కులాల లెక్క చూస్తే అర్థం అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. సమగ్ర సర్వేలో ఎస్సీలలో 82 కులాలు అని చెప్పారు.. ఎస్సీ, ఎస్టీ ఉప కులాల సంఖ్య పెరిగింది. సమగ్ర సర్వే అర్థం పర్థం లేని లెక్కలు. సిగ్గుతో బయట పెట్టలేదు. బీఆర్ఎస్, బీజేపీ కోర్టుకు వెళ్లి బీసీ కుల గణన ఆపాలని చూస్తున్నాయి. అందుకే లెక్క సరిగ్గా.. ఆధారాలతో సహా చేశాం. కంప్యూటర్ లోనే కాదు.. సర్వే చేసిన పేపర్ బండిల్ కూడా సిద్ధంగా ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, విహెచ్, మంత్రులు భట్టి, పొన్నం తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కరోజే 1.29 కోట్ల మంది భక్తులు స్నానాలు

మొత్తం 60.2 కోట్లకు పైగా భక్తులు సంగంమంలో పుణ్య స్నానాలు చేసినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. అంతేకాదు ఫిబ్రవరి 26 నాటికి ఈ భక్తుల సంఖ్య 65 కోట్లకు పైగా చేరుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే చివరి రోజుకు మరో నాలుగు రోజుల సమయం ఉంది. ఈ క్రమంలో ముఖ్యంగా శివరాత్రి చివరి పవిత్ర స్నానోత్సవం కోసం భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా శనివారం సంగంమంలో పవిత్ర స్నానం చేశారు. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉప ముఖ్యమంత్రి బ్రిజేష్ పాఠక్, మంత్రులు స్వతంత్ర దేవ్ సింగ్, నంద్ గోపాల్ గుప్తా కూడా ఆయనతో పాటు పాల్గొన్నారు. ఈ నాయకులందరూ కలిసి సంగమంలో స్నానం ఆచరించారు. ఆ తర్వాత నడ్డా తన కుటుంబంతో కలిసి సూర్య భగవానుడికి ప్రార్థనలు చేసి, గంగా తల్లికి చీర, కొబ్బరికాయ, పూలు భక్తితో సమర్పించారు. ఈ సందర్భంగా నడ్డా ఇద్దరు పిల్లలు కూడా సంగమంలో స్నానం చేసేందుకు ఆయనతో కలిసి వచ్చారు. మహా కుంభమేళాలో ఇప్పటివరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్, ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, ఎంపీ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ పుణ్య స్నానం చేశారు. దీంతోపాటు ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, హర్యానా సీఎం నయాబ్ సింగ్ సైనీ, మణిపూర్ సీఎం ఎన్ బిరేన్ సింగ్, సీఎం యోగి, ఆయన మొత్తం మంత్రివర్గం, అఖిలేష్ యాదవ్, రవి కిషన్, కవి కుమార్ విశ్వాస్ కూడా పవిత్ర స్నానం చేశారు. మరోవైపు 73 దేశాల ప్రతినిధులు, భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యాల్ వాంగ్‌చుక్ సహా అనేక మంది ఇతర ప్రముఖులు కూడా ఈ సంగమంలో స్నానం చేశారు. మహా కుంభమేళా చివరి తేదీ ఫిబ్రవరి 26కి ఇంకా కొన్ని రోజులే ఉంది. దీనికి తోడు ఆరోజు మహా శివరాత్రి పండుగ వస్తున్న నేపథ్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమృత స్నానం చేయనున్నారు. ఇది 144 సంవత్సరాల తర్వాత వస్తున్న అద్భుతమైన యాదృచ్ఛికమని పండితులు చెబుతున్నారు. ఆ క్రమంలో శివుని ఆరాధనలో సంగమంలో స్నానం చేయడం ద్వారా భక్తులకు ఎంతో పుణ్యం లభిస్తుందని పండితులు అంటున్నారు. మహాశివరాత్రి రోజున భక్తులు ప్రత్యేకంగా శివలింగానికి అభిషేకం చేసి రాత్రంతా జాగరణ చేస్తారు. మహాశివరాత్రి రోజు ఉపవాసం కూడా ఉంటారు. ఈ కారణంగా ప్రయాగ్‌రాజ్‌లో జనసమూహం మరింత పెరిగే అవకాశం ఉంది. అందుకే దీని కోసం ప్రభుత్వం కొత్త ఎ÷-లాన్స్ అమలు చేసేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో జిల్లా యంత్రాంగం, పోలీసులు ఉత్తర రైల్వే అధికారుల సహకారంతో కొత్త ప్రణాళికను రూపొందించారు. వంతెనపై తోపులాటలు జరగకుండా, జనసమూహం పెరగకుండా ఉండేందుకు ప్రత్యేక ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఉంటాయి. దీంతోపాటు వారణాసి జంక్షన్, కాంట్ రైల్వే స్టేషన్ వద్ద హోల్డింగ్ ప్రాంతాన్ని పెంచాలని నిర్ణయించారు. ఒకే చోట రద్దీని నివారించడానికి, వివిధ మార్గాల్లో ప్రయాణించే ప్రయాణీకులకు ప్రత్యేక హోల్డింగ్ ప్రాంతాలు ఉంటాయి. ప్రయాణ సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండటానికి రిజర్వ్ చేసుకున్న టిక్కెట్లు ఉన్న ప్రయాణీకులకు మొదట ప్రాధాన్యత ఇస్తారు. ఎ÷-లాట్‌ఫామ్‌లపై రద్దీని నివారించడానికి, రైళ్లు ఆలస్యంగా లేదా గంటల తరబడి వచ్చే వ్యక్తులు హోల్డింగ్ ప్రాంతంలో వేచి ఉండాల్సి ఉంటుంది. స్టేషన్లలో ప్రకటనల ద్వారా వచ్చే రైళ్ల గురించి సమాచారం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటుంది. దీని కారణంగా, ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం ఉండదు. వారు తమ రైళ్లను మిస్ అవకుండా ఉంటారు. ఎ÷-లాట్‌ఫామ్‌పైకి వెళ్లే ముందు, ప్రయాణీకులు తమ టిక్కెట్లను చూపించాల్సి ఉంటుంది. ఆ తర్వాతే వారిని వెళ్లడానికి అనుమతిస్తారు. ఇది కాకుండా ఇతర మార్గాల్లో వెళ్లే వారికి జనసమూహాన్ని రోడ్డు నుంచి నేరుగా వారి ఎ÷-లాట్‌ఫామ్‌లకు పంపడానికి సన్నాహాలు జరుగుతాయి. మహా కుంభమేళాకు వెళ్లేందుకు యూపీకి చెందిన 1200 రోడ్డు బస్సులను రిజర్వ్‌లో ఉంచారు. ఫిబ్రవరి 21 నుంచి 28 వరకు మహా కుంభమేళాకు ఈ 1200 బస్సులు రిజర్వ్ చేయబడతాయి. ఇది కాకుండా ప్రస్తుతం సంగం ప్రాంతంలో మరో 750 షటిల్ బస్సులు నిరంతరం నడుస్తున్నాయి. మహాశివరాత్రికి భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు ప్రభుత్వం ముందుగానే సిద్ధమైంది.

# తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి..)
బట్టలు విప్పుతామని హెచ్చరించారు. పాలన చేతకాని సన్యాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విరుచుకుపడ్డారు. సీఎం రేవంత్.. అచ్చోసిన ఆంబోతు మాదిరి రంకెలు వేయటం మానుకోవాలన్నారు. సొంత రాష్ట్రాన్ని క్యాన్సర్‌తో పోల్చిన భావదారిద్య్రపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కోటీశ్వరులైన మహిళలను మాత్రమే రేవంత్ ఓట్లు అడగాలన్నారు. తెలంగాణ దివాలా తీసిందని.. గత 15 నెలలుగా కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. స్వయంగా ముఖ్యమంత్రి తెలంగాణ పరువును గంగలో కలుపుతున్నారన్నారు. కాళేశ్వరంపై కొంతమంది సన్యాసులు చెత్తవాగుడు బంద్ చేయాలని అన్నారు. తెలంగాణ ఆర్థికస్థితిపై ఫిబ్రవరి 17న డిప్యూటీ సీఎం భట్టి విడుదల చేసిన సమగ్రమైన నివేదికను రేవంత్ చదువుకోవాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వాస్తవాలు చెప్పిన ఉప ముఖ్యమంత్రి భట్టికి ధన్యవాదాలు తెలియజేశారు. సంపద సృష్టించటంలో కేసీఆర్ ప్రభుత్వం అద్భుతంగా పనిచేసిందన్నారు. రేవంత్ రెడ్డి యాక్సిడెంటల్ సీఎం అంటూ వ్యాఖ్యలు చేశారు. సిగ్గు.. మానం లేని మూర్ఖపు ముఖ్యమంత్రి అని విమర్శించారు. కేసీఆర్‌ను దూషించటం మానుకోకుంటే రేవంత్ మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. పాపం భట్టి విక్రమార్క అమాయకంగా ఇరుక్కున్నారని.. ఆయన ఉద్యోగం ఉంటదో.. పోతుందో? అని అనుమానం వ్యక్తం చేశారు. అప్పులకు వడ్డీ.. రేవంత్ 6వేల 500 కోట్లు అంటున్నారని.. భట్టి 2 వేల 200 కోట్లు అంటున్నారని తెలిపారు. ఢిల్లీ పార్టీలకు తెలంగాణను పరిపాలించుట చేదకాదని తేలిందన్నారు. కేంద్రం ఇచ్చే దానికంటే.. కేంద్రానికి పన్నుల రూపంలో తెలంగాణ ఇచ్చేది ఎక్కువ అని చెప్పుకొచ్చారు. ఒక్క హామీ కూడా అమలు చేయకుండా.. అప్పులు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. హైడ్రాతో రేవంత్ రెడ్డి.. రియల్ ఎస్టేట్‌కు వెన్నుపోటు పొడిచారన్నారు. నీళ్ళు ఇచ్చుడు చేతకాకుంటే క్రాప్ హాలిడే ప్రకటించాలని మాజీమంత్రి డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌పై కూడా కేటీఆర్ ÷ర్ అయ్యారు. రేవంత్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచంగా నిలబడుతున్నారన్నారు. రేవంత్, సంజయ్‌లు.. ఆర్ఎస్ బ్రదర్స్ అని మార్కెట్‌లో చెప్పుకుంటున్నారని అన్నారు. సీఎం రేవంత్ అవినీతిపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. బిల్డర్స్ దగ్గర స్వేర్ ఫీట్‌కు రేవంత్ రెడ్డి.. 150 రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. రాహుల్, మోదీ కులంతో ప్రజలకు ఏంటి లాభం అని ప్రశ్నించారు. అమృత్ టెండర్లు, పొంగులేటి ఇంటిపై ఈడీ రైడ్స్ ను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. సుంకిశాల ప్రాజెక్టు కుంగితే.. మేఘా కృష్ణారెడ్డిని రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారని నిలదీశారు. కృష్ణజాలల దోపిడీ విషయంలో అసెంబ్లీలో ఎండగడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద భారీ ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)
ప్రభుత్వం పనులను తిరిగి ప్రారంభించింది. ఇందులో భాగంగా నాలుగు రోజుల క్రితం పనులు ప్రారంభమయ్యాయి. ఈ ఉదయం ఆ పనుల్లో ప్రమాదం చోటుచేసుకుంది. టన్నెల్ పైభాగంలో మూడు మీటర్ల మేర పడిపోయింది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో పనులు జరుగుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. అధికారులు ఘటనాస్థలికి వెళ్లి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఈ ఘటనలో ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. వీరిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాల నుంచి టన్నెల్ ద్వారా వెనుకబడిన నల్గొండ జిల్లాకు సాగు, తాగు నీరందించేందుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో సొరంగ మార్గం నిర్మిస్తున్నారు. ఆ పనుల్లో మొదటి షిఫ్ట్‌లో సుమారు 50 మంది కార్మికులు సొరంగంలోకి వెళ్లారు. ఉదయం 8.30 గంటల సమయంలో కార్మికులు పని చేస్తుండగా.. ఆకస్మాతుగా పైకప్పు కూలి మట్టిపెల్లలు విరిగి పడ్డాయి. దీంతో కార్మికులు భయాందోళనకు గురయ్యారు. వారిలో 42 మంది బయటకి రాగా.. 8 మంది కార్మికులు లోపల చిక్కుకున్నట్లు సమాచారం. ఘటనాస్థలి వద్ద నీటిపారుదల శాఖ అధికారులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. టన్నెల్‌లో పైకప్పు కూలి కార్మికులు గాయడిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, నీటిపారుదల శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. విషయం తెలుసుకున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెంటనే ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఘటనాస్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. ఉత్తమ్ వెంట నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, అధికారులు ఉన్నారు. ఈ ప్రమాదంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం ఎలా జరిగిందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. లోపల చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకురావాలని.. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. గమనించదగిన విషయం ఏమిటంటే, ఈ టన్నెల్‌లో నాలుగు రోజుల క్రితమే ఎడమవైపు పనులు ప్రారంభమయ్యాయి. అయితే, ఎంతో త్వరగా ఈ ప్రమాదం జరగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. టన్నల్ బోర్ మెషిన్‌తో డ్రిల్లింగ్ జరుగుతుండగా, కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదం జరిగిన క్షణాల్లో టన్నెల్ లోపల పనిచేస్తున్న కార్మికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. భారీ శబ్దం రావడంతో సమీపంలోని కార్మికులు అప్రమత్తమై లోపలికి పరుగెత్తారు. అప్పటికే పైకప్పు కూలిపోవడంతో ఏడుగురు తీవ్ర గాయాల పాలయ్యారు. ప్రభుత్వం టన్నెల్ నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేయాలనే లక్ష్యంతో ఇంజినీర్లపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చినట్లు సమాచారం. సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఏడాదిలోపు పనులు ముగియాలన్న లక్ష్యంతో ఇరిగేషన్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారు. అయితే, ఇలాంటి తక్షణ ప్రాజెక్ట్‌లలో పనుల నాణ్యతను విస్మరించడం ప్రమాదాలకు దారితీసే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఈ ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే ఇరిగేషన్ అధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. ప్రమాదానికి అసలు కారణం ఏమిటన్న దానిపై వారు సమగ్ర విచారణ చేపట్టారు. పనుల్లో ఎక్కడ తప్పుదొర్లిందో అంచనా వేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులపై ఒత్తిడి పెరుగుతోంది. ఈ ప్రమాదం తర్వాత టన్నెల్ వద్ద పనిచేస్తున్న కార్మికుల్లో భయం నెలకొంది. బాధిత కార్మికుల కుటుంబ సభ్యులు కూడా భద్రతా చర్యల పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం, ఇరిగేషన్ శాఖ అధికారుల నుండి మరిన్ని వివరాలు రావాల్సి ఉంది. ఈ ప్రమాదానికి నిజమైన కారణం ఏంటనే దానిపై త్వరలో స్పష్టత రానుంది.

## ఆదివాసి సమస్యల పై కోదండరామ్ ను కలిసిన ఆదివాసీ సంఘాల నేతలు



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 22**

తెలంగాణలో ఆదివాసీ సమస్యలైన జీవో నెంబర్. 3 పోడు భూముల శాశ్వత పరిష్కారం, నల్లమల్ల ప్రాంత సెంచు గ్రామాల తరలింపు నిలుపుదల, 2026 డీలిమిటేషన్ లో 5th షెడ్యూల్ ఏరియా ప్రాంతం "నల్లమల్ల" ను ప్రత్యేక ఎస్టీ నియోజకవర్గం ఏర్పాటు, మరియు స్థానిక సమస్యలైన ఆదివాసి ట్రైబల్ రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలో సమస్యలను పరిష్కరించడంలో వచ్చే అసెంబ్లీ సమావేశాలలో మండలిలో ప్రస్తావించాలని ప్రొఫెసర్ కోదండరాం ను కోరిన "నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్"... ఆదివాసి రాజకీయ జేఏసీ.. తుడుం దెబ్బ నాయకులు కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు.

## మంత్రి ఉత్తమ్- ఉన్నతాధికారులతో సీఎం భేటీ

- సంఘటన పై పూర్తి సమాచారం అందుకున్న సీఎం



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 22:**

ఎస్ఎల్బీసీ (SLBC) టన్నెల్లో ప్రమాదంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఘటన స్థలాన్ని సందర్శించి వచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,సాగునీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో పాటు ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.సొరంగంలో చిక్కుకున్న 8 మంది కార్మికులను కాపాడేందుకు సహాయక చర్యల్లో మరింత వేగం పెంచాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. గాయపడ్డ వారి పరిస్థితిని ఆరా తీశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సాయం అందించాలని చెప్పారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించాలని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్ (NDRF), ఎస్డీఆర్ఎఫ్ (SDRF) బృందాలు ప్రమాద స్థలికి చేరుకు న్నాయని మంత్రి వివరించారు. సహాయక చర్యల విషయంలో అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

## కేటీఆర్.. నోరు హద్దులో ఉంచి మాట్లాడు

(మొదటి పేజీ తరువాయి..)

హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో స్పందించారు. ఏమన్నారంటే...



కేటీఆర్ కు పనీపాట లేదు. ప్రజలెవరూ దేఖడం లేదు. ఎమ్మెల్సీ అభ్యర్థులే దొరకక ఎన్నికల బరి నుండి పారిపోయినోడు. కాంగ్రెస్ కు లోపాయికారీ సపోర్ట్ చేస్తున్నది మీరే. అందుకే కాళేశ్వరంలో, ఫోన్ ట్యాపింగ్, బామ్మర్థి ఫాంహౌజ్ లో డ్రగ్స్ కేసు, ఫార్ములా ఈ రేసు స్కాంలో కచ్చితమైన ఆధారాలున్నా మిమ్ముల్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు. అంటే నిజమైన కేఆర్ బ్రదర్స్ (కేటీఆర్, రేవంత్ రెడ్డి) మీరే. నీ దొంగ నాటకాలు బంద్ చేయ్. నీది బిచ్చపు బతుకు. ఇంకా నీ అహంకారం పోలే. నీ బతుకంతా నా దగ్గర ఉంది. పర్సనల్ గా పోవద్దని నేను ఆగుతున్నా. సవాల్ చేస్తే అవన్నీ బయటపెడతా. నాపై లీగల్ నోటీసు ఇచ్చి పారిపోయిన పరికిపందవు నువ్వు. కేసీఆర్ లేకపోతే నిన్ను కుక్కలు కూడా దేకవు. కేసీఆర్ అనేటోడు లేకపోతే నిన్ను రాళ్లతో కొడతారు. అమెరికాలో చిప్పలు కడిగినోడివి. తెలంగాణ ఉద్యమం తీవ్ర స్థాయిలో జరుగుతుంటే ఇక్కడికి వచ్చి ఉద్యమం పేరు చెప్పి టిక్కెట్లు దండుకున్నోడివి. అయ్యపేరు చెప్పి బతుకతలే. నేను సామాన్య కార్యకర్తను. కింది స్థాయి నుండి ఉద్యమాలు చేసి లాఠీదెబ్బలు తిని జైళ్లకు పోయి ఈ స్థాయికి వచ్చిన సామాన్య కార్యకర్తను నేను. మీ అయ్య ఉద్యమకారుడిగా చలామణి అవుతుంటే ఇక్కడ దోశలేసినట్లు ఫోజులిచ్చి సిరిసిల్లలో మహేందర్ రెడ్డికి దక్కాల్సిన టిక్కెట్ ను గుంజుకుని పోటీ చేసి నీ సొంత పార్టీ నాయకులనే మోసం చేసిన చరిత్ర నీది. నువ్వు అవినీతి పరుడివే. రేవంత్ రెడ్డి అవినీతి పరులే. కాంగ్రెస్ పై కొట్లాడేది బీజేపీయే. అందుకే మీ పార్టీకి పోటీ చేయడానికి అభ్యర్థులే కరువయ్యారు. మీరు చేసిన అవినీతికి అరెస్ట్ కాకుండా ఉండేందుకు కేసీఆర్ ఢిల్లీ కాంగ్రెస్ పెద్దల వద్దకు పోయి డబ్బులు ఇచ్చి వస్తున్నడు. కాంగ్రెస్ కు మీ పార్టీ ఏటీఎంలా మారింది. నువ్వు ఇంకోసారి మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు. యూజ్ లెస్ ఫెలో... నోరుంది కదా అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే రాళ్లతో కొడతరు. నీలెక్క పైసలిచ్చి బీరు, బిర్యానీలతో సభలు పెట్టి పార్టీ నడిపే చరిత్ర బీజేపీది కాదు..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సవాల్ ను స్వీకరిస్తున్నాం. డేట్, టైం, వేదిక ఫిక్స్ చేయమని కోరుతున్నా. మా పార్టీ అధ్యక్షులు ఎవరి పేరును ప్రతిపాదిస్తే... వారు సీఎంతో చర్చకు సిద్ధం. 14 నెలల రేవంత్ రెడ్డి పాలనపైన, 10 ఏళ్ల కేసీఆర్ పైన, మోదీ పాలనపై ఎవరేం చేశారో? గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీల వారీగా లెక్కలతో వివరించేందుకు సిద్ధంగా ఉన్నాం. అంతేకాదు 6 గ్యారంటీలతో కాంగ్రెస్ చేసిన మోసాలను, అవినీతి, అక్రమాలను, 15 శాతం కమీషన్ వివరాలపైనా బహిరంగ చర్చకు సిద్ధం. సీఎంకు దమ్ముంటే చర్చ జరపాలి...

మరోవైపు ఎస్ఎల్ బీసీ సొరంగం పైకప్పు కూలిన దుర్ఘటనపట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు వెంటనే మెరుగైన సాయం అందించాలని కోరారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరపాలని కోరారు.

# బలహీన వర్గాల టార్చ్ బేరర్ సీఎం రేవంత్ అన్న

- కులగణనపై బీఆర్ఎస్, బీజేపీ కుట్ర
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఇందిరా శోభన్



**వెలుతురు హైదరాబాద్, ఫిబ్రవరి:**

బడుగు, బలహీన వర్గాల టార్చ్ బేరర్ సీఎం రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఇందిరా శోభన్ అన్నారు. శనివారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో జరిగిన బీసీ నేతల మీటింగ్ లో మాజీ ఎంపీ గుండు సుధారాణి, కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు సునితారావు, సరిత, శ్రీదేవి పాల్గొన్నారు. సమావేశ అనంతరం వారు సీఎం రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి బీసీ కులగణన చేపట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఈమె మాట్లాడుతూ.. దేశ చరిత్రలో ఎవరూ చేయని విధంగా కులగణన చేపట్టిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అన్న అని అన్నారు. రాష్ట్ర జనాభాలో ఎవరి లెక్కలు ఎంతో తేల్చి చెప్పారన్నారు. ముఖ్యంగా బీసీ కులగణన చేపట్టడమే కాకుండా చట్టం కోసం ప్రయత్నం చేయడం మరింత అభినందనీయం అన్నారు. జనాభా ప్రాతిపదికన అన్ని కులాలు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో సమాన హక్కు కల్పించేందుకు సీఎం కృషి చేస్తున్నారని అన్నారు. కులగణనతో దేశానికి ఆదర్శంగా నిలిచారని, ఇది జీర్ణించుకోలేని బిఆర్ఎస్, బీజేపి నేతలు నిజ రాజకీయాలు చేయడం దుర్మార్గమన్నారు. మీకు ధైర్యం ఉంటే ప్రధాని మోడీతో మాట్లాడి దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి వేసే జనాభాలో ఎవరి వాటా ఎంతో తేల్చాలని ఆమె సవాల్ విసిరారు. మీరు చేయలేక, రేవంత్ రెడ్డి చేసి చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు కులగణనలో ఇప్పటి వరకు వారి వివరాలు ఎందుకు నమోదు చేసుకోలేదో ముందుగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 50శాతం ఉన్న ప్రజలు, అర శాతం ఉన్న వాళ్లను ప్రశ్నిస్తారని వాళ్లకు భయపట్టుకుందని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మాటిచ్చారని, ఆ మాట ప్రకారం రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ మాట నెరవేర్చారని అన్నారు. బీసీల రాజకీయ, ఆర్థిక అభివృద్ధి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని ఆమె ఉద్ఘాటించారు.

# గురుకుల ప్రవేశాల పరీక్షకు 1,69,171 మంది దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు

- గత సంవత్సరం కంటే 15 వేలు అధికం..
- నాణ్యమైన విద్య డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో డిమాండ్
- పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి
- దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరూ పరీక్షకు హాజరు కావాలి
- ఎంట్రన్స్ టెస్ట్ బాగా రాయాలి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ -మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 22:**

రాష్ట్రంలోని అని గురుకుల విద్యాలయాల లో 5 నుంచి 9వ తరగతి ప్రవేశాల కోసం ప్రవేశపరీక్ష ఈనెల 23న నిర్వహించడానికి అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరూ పరీక్షకు హాజరు కావాలని ఆయన సూచించారు. ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో పనిచేస్తుందని ఆయన అన్నారు. గత ఏడాది కంటే ఈసారి 15వేల మంది విద్యార్థులు అధికంగా ప్రవేశపరీక్షకు దరఖాస్తు చేసున్నారని, ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచి నాణ్యమైన విద్యను అందించడమే ఇందుకు కారణమ న్నారు. గురుకుల విద్యాసంస్థల్లో తమ పిల్లలను చేర్చేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారని, దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య బాగా పెరిగిందన్నారు. 5వ తరగతిలో 51,880 సీట్లు ఉండగా 89,246 మంది విద్యార్థులు, అదే విధంగా 6 వ తరగతిలో 2271 సీట్లు ఉండగా 20088 మంది, 7వ తరగతిలో 1034 సీట్లు ఉండగా 19108 మంది, 8వ తరగతిలో 1006 సీట్లు ఉండగా 15746 మంది. 9 వ తరగతిలో 1150 సీటు ఉండగా 11983 మంది దరఖాస్తు చేసుకున్నారని మంత్రి వివరించారు. కార్పోరేట్ పాఠశాలల కంటే మెరుగైన సౌకర్యాలు, సిబ్బంది ఉన్నందును చేరే వారి సంఖ్య పెరుగుతోందని, అన్నీ పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తామని ఆయన చెప్పారు. సిఎం రేవంత్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ప్రవేశపరీక్షను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఎంట్రన్స్ టెస్ట్ రాస్తున్న విద్యార్థులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆల్ ది బెస్ట్ చెప్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్, డిఏలు, హెల్త్ కార్డ్స్, పి ఆర్ సి లను వెంటనే ప్రకటించాలి




**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 22:**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం కార్యవర్గ సమావేశం తేది 22-02-2025న ఉదయం 10.30గం.లకు ఇసిఇ ఆడిటోరియం, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్ నందు రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు గారి అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ సమావేశాన్ని ప్రారంభించగా ఈ సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్రసంఘ కార్యవర్గం, తెలంగాణ 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు మరియు సచివాలయం హైదరాబాద్ సిటీ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం 106 శాఖల ఫోరమ్స్ అధ్యక్ష, కార్యదర్శులు మహిళా విభాగం కార్యవర్గం పాల్గొన్నారు. పలు ముఖ్యమైన విషయాలపై విస్తృత మైన చర్చ అనంతరం క్రింది తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.

1. ఆర్థిక శాఖ (ఈ-కుబేర్)లో పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే చెల్లించాలని తీర్మానించనైనది.
2. పెండింగ్ లో ఉన్న నాలుగు (4) డిఏ (01-01-2023, 01-07-20123, 01-01-2024 %ఒ% 01-07-2024) వెంటనే విడుదల చేయాలని తీర్మానించనైనది.
3. ప్రభుత్వం మరియు ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ సమాన నిష్పత్తి లో చేసి ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఇ.హెచ్.ఎస్) ను వెంటనే అమలు పరచాలి. ట్రస్ట్ లో ఉద్యోగులకు సమాన భాగస్వామ్యం ఉండాలని తీర్మానించనైనది.
4. రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ చేయాలని తీర్మానించనైనది.
5. ఉద్యోగ సంఘాలకు రికగ్నైజేషన్ పునరుద్ధరించి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ను మరియు ఆఫీసర్స్ కమిటీని ఏర్పాటు చేసి, రికగ్నైజ్డ్ సంఘాలకు ఆన్ డ్యూటీ పెసిలిటీని రెగ్యులర్ బేసిస్ లో పునరుద్ధరించాలని తీర్మానించనైనది.
6. డి.పి.సి.ని సెప్టెంబర్ మాసంలోనే అన్ని శాఖలలో నిర్వహించి ఉద్యోగులకు వెంటనే పదోన్నతి కల్పించాలని తీర్మానించనైనది.
7. పి.ఆర్.సి. రిపోర్ట్ ను వెంటనే తెప్పించుకొని ఉద్యోగులకు తెలంగాణ రెండవ పి.ఆర్.సి. ని వెంటనే అమలు చేయాలని తీర్మానించనైనది.
8. పెండింగ్ లో ఉన్న అద్దె వాహనాల బకాయిలను వెంటనే విడుదల చేయాలి. అద్దె వాహనాలకు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ. 34 వేలను 2012లో నిర్ధారించిన విధంగా ఇప్పటికి చెల్లిస్తున్నారు. పెరిగిన డీజిల్ ధరలకు అనుగుణంగా కనీసం రూ.50 వేలకు పెందాలని తీర్మానించనైనది.
9. జి.ఓ.317 అమలులో నష్టపోయి ఉద్యోగులు చేసుకొన్న ఫిర్యాదులను, దరఖాస్తులను పరిశీలించి క్యాబినెట్ కమిటీ సమర్పించిన నివేదిక ప్రకారం ఉద్యోగ సంఘ ప్రతినిధులతో చర్చించి ఉద్యోగులకు న్యాయం చేయాలని తీర్మానించనైనది.
10. హెచ్.ఓ.డి. ఉద్యోగులను 12.5% కోటను పునరుద్ధరించి సెక్రటేరియట్ లోకి తీసుకోవాలని తీర్మానించనైనది.
11. కొత్తగా ఏర్పడిన జిల్లాలలో, పాత జిల్లాల ప్రకారం అన్ని విభాగాలలో అదనపు క్యాడర్ స్ట్రెంత్ ను వెంటనే మంజూరు చేయాలని తీర్మానించనైనది.
12. ప్రస్తుతం 1వ పి.ఆర్.సి. ని అమలుకు నోచుకోని ఉద్యోగులకు మరో (6) నెలలు చివరి అవకాశం కల్పిస్తూ జిల్లాస్థాయి హెచ్.ఓ.డి.లకు అధికారాలు ఇస్తూ గడువు పెంచాలని తీర్మానించనైనది.
13. పదవీ విరమణ పొందిన అధికారుల సర్వీసు పొడిగింపు ఎట్టి పరిస్థితిలో చేయరాదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయనైనది.

పై తీర్మానాలను కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించనైనది. ఇట్టి సమావేశంలో తీర్మానించిన తీర్మానాల వినతి పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారికి మంత్రివర్గ ఉప సంఘానికి మరియు త్రిసభ్య కమిటీకి (ఉద్యోగుల సమస్యలపై వేసిన) కలిసి అంద చేయడం జరుగుతుంది. ఈ కార్యవర్గ సమావేశంలో అసోసియేట్ అధ్యక్షులు బి.శ్యామ్, కోశాధికారి ఎం. ఉపేందర్ రెడ్డి, 1) ఉపాధ్యకులు ఏ. జగన్మోహన్ రావు, 2) బి. సహదేవ్, 3) ఎం. రామకృష్ణ గౌడ్, 4) ఎస్.నరహరి రావు, 5) ప్రొ. మల్లేశం, మహిళా ప్రతినిధి దీపారెడ్డి, సెక్రటరీస్: 1) ఏ. పరమేశ్వర్ రెడ్డి, 2) శిరీష, 3) కె. శ్రీనివాస్ రెడ్డి, 4) డా.టి. హరికృష్ణ, 5) పి శ్రీధర్, 6) సుజాత, ఆర్గనైజింగ్ సెక్రేటరీస్: కె. కిరణ్ కుమార్, వి. సురేశ్, పబ్లిసిటీ సెక్రటరీస్ అస్నాల శ్రీనివాస్, సంతోష్ కుమార్, ఆఫీస్ సెక్రటరీస్ : శ్రీనివాస్ మూర్తి, ప్రసాద్, కిరణ్మయి, కల్చరల్ సెక్రటరీస్: కోటాజీ, రాజేష్ కుమార్, స్పోర్ట్స్ %ఒ% గేమ్స్ సెక్రటరీస్ బట్టు గోపి, గంప శ్రీనివాస్, కార్యనిర్వాహక సభ్యులు: పి. యాదగిరి, పూనమ్, నవీన్ జ్యోతి, మోహియుద్దీన్, బక్క శ్రీనివాస్, రఘురాం, టి. లక్ష్మణ్ గౌడ్, 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, డిపార్ట్మెంట్స్ ఫోరమ్స్ అధ్యక్ష కార్యదర్శులు మరియు మహిళా విభాగాల కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

## కులగణనతో బిసిల భవిష్యత్ అంధకారం

(మొదటి పేజీ తరువాయి..)

**నిజామాబాద్,ఫిబ్రవరి22( వెలుతురు):**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తుందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆరోపించారు . శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన వల్ల రానున్న కాలంలో బీసీల భవిష్యత్ అంధకారంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కులగణనపై తమతో చర్చకు వస్తామని కాంగ్రెస్ చెప్పడం హాస్యస్పదంగా ఉందని పేర్కొన్నారు. తాము చర్చలకు సిద్ధంగానే ఉన్నామని, దానికి ముందు వారు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చిన అనంతరం తమతో చర్చలకు రావాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు వంద రోజుల్లో వాగ్దానాలు పూరి చేస్తామని మాటిచ్చిన కాంగ్రెస్, 400 రోజులు గడుస్తున్న వారిచ్చిన వాగ్దానాలు అమలుకు నోచుకోలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కంటున్న కలలు నీరుగారి పోతున్నాయని, దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చింది గాడిద గుడ్డేనని విమర్శించారు. అందుకు ఢిల్లీ ఎన్నికలే నిదర్శనమని కేంద్రమంత్రి అన్నారు. రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని వెల్లడించారు. ఈ సమావేశంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ ప్లలె గంగారెడ్డి, ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# సంపాదకీయం..

## మన దేశ వ్యవహారాల్లో వేలు పెడుతున్నదెవరు ?

స్వాతంత్ర్యానంతరం మనం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాం. ఇటీవల మళ్లీ అలాంటి కుయుక్తులు సాగుతున్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. మనదేశ అంతర్గత వ్యవహారాల్లో బైడెన్ ప్రభుత్వం జోక్యం చేసుకున్నట్లు వెల్లడయ్యింది. అదికూడా ఎన్నికల వ్యవహారంలో తలదూర్చి నిధులు కేటాయించినట్లుగా తెలుస్తోంది. ఇక్కడ ఓ విషయం గమనిస్తే..కాంగ్రెస్ నేత రాహుల్ గతంలో అమెరికాలో పర్యటించారు. ఆయన అక్కడే ఉండి మనదేశ అంతర్గత వ్యవహారాలపై అనేకం మాట్లాడారు. ఆ తరవాతే ఆదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ నివేదిక వచ్చింది. ఇప్పుడు ట్రంప్ మరో బాంబు పేల్చారు. ఈ రెంటికీ ఏమైనా సంబంధం ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. వీటిని జాగ్రత్తగా గమనిస్తే అనుమానాలు ఉన్నట్లు రాజకీయ నిపుణులు కూడా భావిస్తున్నారు. అయితే అంతర్గ వ్యవహారాల్లో దూరి దేశాన్ని అస్థిరపరచాలన్న చీప్ ట్రిక్స్ ఆడారా అన్నది మున్ముందు తేలనుంది.
భారత్, అమెరికాలు ప్రపంచంలో రెండు అతి పెద్ద ప్రజాస్వామిక దేశాలు మాత్రమే కాదు, అగ్రగామి ఆర్థిక వ్యవస్థలు కూడా. ఆర్థిక సత్తాలో ప్రథమ స్థానంలో ఉన్న అమెరికా, ఐదవ స్థానంలో ఉన్న భారత్ మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడడం ప్రపంచానికి అత్యంత ప్రయోజనకరంగా మారనుంది. అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్‌ను అమెరికా వదులుకోవడానికి సిద్దంగా లేదు. అలాగే అనేకమంది మన మేధావులు ఇప్పుడు అమెరికన్ ఐటిని శాసిస్తున్నారు. గతంలో మోదీ పర్యటనతో భారతీయ అమెరికన్లలో ఒక రకమైన ఆత్మ స్థైర్యం, బలం ఏర్పడిందనడంలో సందేహం లేదు. అమెరికా జనాభాలో ఒక శాతంగా ఉన్న భారత అమెరికన్లు ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కావాలని కోరుకుంటున్నారు. ఈ క్రమంలో కొందరు అస్థిరపరచే చర్యలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇలాటి వారిపై కఠినంగా ఉండాల్సిందే. నిజానికి మనం ఏ దేశంలోనూ వేలుపెట్టే అవకాశం తెచ్చుకోం. ఇతరులు జోలికి వస్తే ఊరుకోం. ఏ దేశానికైనా పటిష్టమైన విదేశాంగ విధానం ఉండాలి. ప్రపంచ దేశాల్లో ఇదే ముఖ్యం. ఇతర దేశాలు కష్టసమయాల్లో ఉంటే ఆదుకోవాలి. అన్నార్తులను ఆదుకునే ప్రయత్నం చేయాలి. ఇరుగుపొరుగుతో ఇచ్చిపుచ్చుకునే ధోరణి ముందునుంచీ మనం పాటిస్తున్నాం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటూనే..సర్వస్వతంత్రంగా మనగలగేలా మన గత పాలకులు, ప్రస్తుత పాలకులు వ్యవహరిస్తున్నారు. గతంలో పాక్ మంత్రులు పలువురు ఇలాగే ప్రేలారు. తల్లిపాలు తాగి రొమ్ముగుద్దే రకంలో పాక్ ముందుంటుంది. ఇప్పుడు బంగ్లా తోడయ్యింది. బిబిసి కూడా అడపాదడపా తన కుట్రలను వెల్లడిస్తోంది. మొన్నటికి మొన్న మాజీ చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ ఇంటర్వ్యూలో కూడా బిబిసి అడిగిన ప్రశ్నలు దాని కుత్సిత స్వభావాన్ని బయటపెట్టాయి. ఆదానీ విషయంలో కూడా అమెరికా హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలను గర్హించాల్సిందే. దేశంలో మనం నిలదీయాల్సిన సమస్యల్లో విదేశీయులను తలదూర్చేలా చేయడం వల్ల అంతర్జాతీయంగా మనపరువును మనమే పోగొట్టుకున్న వారం అవుతాం. నిజానికిమోదీ హయాంలో ప్రపంచ దేశాల్లో భారత్‌కు లభించినంత గుర్తింపు మరే ప్రధానమంత్రి హయాంలో లభించలేదన్న విషయం ఎవరైనా గుర్తించాల్సిందే. కరోనా సమయంలో అనేక పేద దేశాలకు ఉచితంగా వ్యాక్సిన సరఫరా చేసి వారికి అండగా నిలిచారు. అలాగే టర్కీ, సిరియా భూకంప బాధితులకు అండగా నిలిచిన మన బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. గత పదేళ్లలో మోదీ ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలలోనూ పర్యటించి భారత్‌కు అంతర్జాతీయంగా అనితరసాధ్యమైన గుర్తింపు తీసుకుని వచ్చారు. ఏదేశమేగినా మోడీ గురంచి చర్చించుకునేలా చేశారు. విదేశాగ విధానంలో మోడీ కొత్త ఒరవడిని సృష్టించారు. అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాలతోపాటు చైనాతో కూడా సత్సంబధాలు నెలకొల్పడంలో మోడీ విజయం సాధించారు. చిన్నిచిన దేశాలకు ఆపన్నహస్తం అందించడం ద్వారా భారత్ వారికి అండగా నిలుస్తుందన్న భరోసా ఇచ్చారు. భారతదేశంలో విచ్ఛిన్నకర శక్తులను ఏరివేయడం, కశ్మీర్‌లో పాక్ ఉగ్రవాదానికి కళ్లెం వేయడం వెనుక ప్రపంచ దేశాల అండదండలున్నాయని,మోదీ వివిధ దేశాధినేతలతో ఏర్పర్చుకున్న సత్సంబంధాల వల్లే ఇవాళ మనకు అంతర్జాతీయ మద్దతు లభిస్తున్నదని విదేశీ వ్యవహారా లను పరిశీలించే వారెవరికైనా అర్థమవుతుంది. పాక్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించడం, ఇస్లామిక్ దేశాలు కూడా ఆ దేశానికి మద్దతు నీయకపోవడం, అంతర్జాతీయంగా పాకిస్థాన్ ఏకాకి కావడం మొదలైన పరిణా మాలు భారత్‌కు అంతర్జాతీయంగా ఉన్న పట్టును సూచిస్తున్నాయి. ముఖ్యంగా అమెరికా అండదండలు బలంగా లభించాయని స్పష్టమవుతోంది. ప్రపంచంలో మోడీ సమర్థ నేతగా ఎదగడం వల్లనే అనేక దేశాలు ఇప్పుడు భారత్‌వైపు చూస్తున్నాయి. ఈ రకమైన మద్దతు ద్వారా మనదేశ ప్రతిభ విస్తరించడమే గాకుండా ప్రపంచంలో మనకు పెద్దన్న పాత్రను కట్టబెడుతున్నాయి. ప్రధానంగా ఇస్లామిక్ టెర్రరిజంపై పోరాడుతున్న దేశంగా భారత్‌తో కలసి అనేక దేశాలు ముందుకు వస్తున్నాయి. అందులో అమెరికా కూడా ఉంది. అందుకే అమెరికాలో మోదీ పర్యటించినప్పుడల్లా ప్రపంచం ఆసక్తిగా చూస్తోంది. ఇరు దేశాల్లో గతంలో ఎన్నడూ లేనంత చెలిమి నెలకొంది. ముఖ్యంగా మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారత్ – అమెరికాల మధ్య సాన్నిహిత్యం మరింత పెరిగింది. భారత్, అమెరికా ప్రభుత్వాధినేతల మధ్య ఎన్నడూ లేని రీతిలో దృఢంగా వున్నాయి.ఉగ్రవాదం,ఆర్థిక అసమానతలు, రక్షణ సహకారం,ఇంటెలిజెన్స్ సమాచార పంపిణీ, పర్యావరణం, సైబర్ నేరాలు, ఇంధన భద్రత, కమ్యూనికేషన్ విప్లవం, వర్తక సంబంధాలు, పెట్టుబడులు, మార్కెట్ విస్తరణ, ఉపాధి కల్పన వంటి అనేక విషయాలపై అమెరికా భారత్‌లు ఒక స్పష్టమైన అవగాహనతో ఉన్నాయి. ఉగ్రవాదాన్ని కలిసికట్టుగా నిర్మూలించడం ఎంత ముఖ్యమో, ప్రపంచ మార్కెట్‌లో చైనా దూకుడు తగ్గించడం కూడా అంతే ముఖ్యమని ఇరు దేశాలు భావిస్తున్నాయి. అమెరికా,చైనా దేశాల మధ్య పెరుగుతున్న స్పర్థలు, వాణిజ్య పోటీ భారత్‌కు ఎంతో ఉపకరిస్తుందనడంలో సందేహం లేదు. అంతేకాక అమెరికా టెక్నాలజీ సంస్థలకు భారత్‌లో లభిస్తున్న అతి పెద్ద వినియోగ మార్కెట్, బహిరంగ డేటా వరప్రదాయినిగా కనిపిస్తోంది. టెక్నాలజీ రంగంలో వస్తున్న మార్పులను వినియోగించుకోకపోతే ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదని అందరికీ తెలుసు. ఈ క్రమంలో ఎలాంటి సవాళ్లనయినా తిప్పికొట్టగలగాలి.

# బీసీలకు అండగా రెడ్డి బిడ్డా - రేవంత్ పూలే!



సూర్యకేంద్రక సిద్ధాంతంలో పేర్కొన్నట్టు.. సూర్యుని చుట్టూ భూమి తిరుగుతున్నట్టు... ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు బీసీల చుట్టూ తిరుగుతున్నాయి. ఇందుకు కారణం... కారకం రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి అన్నది సుస్పష్టం. ఈ బీసీ కేంద్రీకృత విధాన రూపకర్త అని కూడా అభివర్ణించవచ్చు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సరం లోపే బీసీ సర్వే చేపట్టి దాన్ని బహిర్గతం చేసిన ఘనత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానిదే. ఇంకా చెప్పాలంటే సీఎం రేవంత్ రెడ్డిదే. అందుకే బలహీనవర్గాల సమాజం, బీసీ బిడ్డలంతా ఆయన్ను రేవంత్ పూలే అని పిలిస్తే సముచితమని నేను సంపూర్ణంగా భావిస్తున్న. అందుకే నేను అదే పేరు పెట్టి ఆయన్ను పిలవాలని ఈ వ్యాసం రాస్తూ, మా బీసీ సమాజానికి తెలియజేస్తున్న. తెలంగాణలోని బడుగు, బలహీన వర్గాలకు 2025 ఫిబ్రవరి 4వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం వంటింది. రాష్ట్ర జనాభాలో సగానికిపైగా ఉన్నా అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతున్న బీసీలకు సరైన న్యాయం చేయాలని నడుం బిగించింది. కామారెడ్డిలో 'బీసీ డిక్లరేషన్' ప్రకటించి, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ హామీల అమలుకు తీవ్రంగా కృషి చేస్తున్నది. రానున్న రోజుల్లో మరింత న్యాయ జరిగే అవకాశమూ ఉన్నది.
ఇక ఇటీవల సీఎం రేవంత్? ఇచ్చిన స్టేట్? మెంట్? ఒకటి యావత్? తెలంగాణ రాజకీయ యవనికను కుదిపేసింది. ఈ రాష్ట్రానికి నేను లాస్టు రెడ్డి సీఎంను అయితే కావొచ్చు.. కానీ, మా పార్టీన నమ్ముకొని ఓటేసిన బీసీ సోదరులకు దీర్ఘకాలికంగా జరుగుతున్న అన్యాయాన్ని మాత్రం ఆపేది లేదు అని చెప్పడమంటే చాలా సాహసోపేతమైన చర్యగా చెప్పవచ్చు. తెలంగాణ ఆవిర్భావంకి తర్వాత.. ముందు ఈ తెలుగు నేల మీద ఎంతో మంది రెడ్డి లీడర్లు సీఎంలు అయ్యారు. కానీ, బీసీల అభ్యున్నతిపై ఏ రెడ్డి సీఎం కూడా లేని చిత్తశుద్ధి రేవంత్? రెడ్డి ప్రదర్శించడం చాలా గొప్ప విషయం. అయితే, తెలంగాణ ప్రభుత్వం ఎన్నో రోజులు తీవ్రంగా శ్రమించి సర్వేను విజయవంతం చేసిన విషయం మన అందరికీ తెలిసిందే. ఆ సర్వే నివేదికలను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం రేవంత్?రెడ్డి ఫిబ్రవరి 4వ తేదీని సామాజిక న్యాయ దినోత్సవంగా పాటిద్దామని పిలుపునిచ్చారు. ఇంకా చెప్పాలంటే, రాష్ట్రంలోని ఈ దినంగా సామాజిక స్వాతంత్ర్య దినంగా భావించాలి. ఇతర రాష్ట్రాలకు ఇదొక దిక్సూచిగా చెప్పవచ్చు. తెలంగాణను ఆదర్శంగా తీసుకొని దేశవ్యాప్తంగా కులగణనను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి తీర్మానాలు చేయడం దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక బలమైన విజ్ఞప్తి స్పష్టం చేసింది. స్వతంత్ర భారతంలో కులగణన చేపట్టిన రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయింది. కులగణన సర్వేకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఏర్పడకుండా ఉండేందుకు రూ.160 కోట్లను ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన విషయం విదితమే. అధికారికంగా 2024 ఫిబ్రవరి 4వ తేదీన సర్వే ప్రక్రియ ప్రారంభించి 2025 ఫిబ్రవరి 4వ తేదీని పూర్తి చేసింది. క్షేత్రస్థాయిలో 2024 నవంబర్ 6వ తేదీన సర్వే మొదలుపెట్టి 2024 డిసెంబర్ 25తో పూర్తి చేసింది. మొత్తంగా 3.70 కోట్ల జనాభా గల తెలంగాణలో 3.54 కోట్ల మంది నుంచి శాస్త్రీయ పద్ధతిలో సమాచారం సేకరించింది. సర్వేలో ఎలాంటి గందరగోళం లేకుండా ఒక్కో యూనిట్ 150 ఇళ్లను తీసుకొని ముందుకు వెళ్ళింది. ఇందుకు 1.03 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు తీవ్రంగా శ్రమించారు. వీరికి అదనంగా 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు కూడా పని చేయడంతో అందరి కృషితో ఈ సర్వే జరిగింది. తెలంగాణ ప్రజలకిచ్చిన వాగ్దానాలపై ఏమాత్రం వెనక్కి వెళ్ళని కాంగ్రెస్ ఒక్కో హామీని పూర్తి చేస్తుండడం సంతోషకరం. అయితే, ఈ హామీలన్నీ నేరవేరుతుంటే ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు తమ రాజకీయ ఉనికి కోల్పోతామనే భయంతో వణికిపోతున్నాయి. దీంతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సర్వేపై విష ప్రచారం చేస్తున్నాయి. ప్రభుత్వం, బీసీ సర్వేపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్ర చేస్తున్నాయి. 95 శాతంపైగా సర్వే పూర్తయ్యిందని ప్రభుత్వం లెక్కలతో సహా ప్రకటిస్తున్నా సర్వేను అసంపూర్తిగా ముగించారని విమర్శించడం వారి అజ్ఞానానికి నిదర్శనం. దేశంలో గతంలో ప్రతి పదేళ్లకు జనాభా లెక్కల్ని సేకరించేవారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక జనాభా లెక్కలకు బ్రేక్ పడింది. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో కూడా అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం కూడా జనాభా లెక్కలను గణించడం ఆపలేదు. మరి మన మోడీ ప్రభుత్వం ఎందుకు ఆపిందో బండి సంజయులు... కిషన్ రెడ్డిలు సమాధానం చెప్పడం లేదు. బీజేపీకి నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే జనాభా లెక్కలు అధికారికంగా బీసీ గణన చేపట్టాలని డిమాండు చేయడం లేదో చెప్పాలి. జనాభా లెక్కలు చేపట్టాలని, అందులో భాగంగా కులగణన కూడా నిర్వహించాలని కాంగ్రెస్ పార్లమెంట్ వేదికగా ఎన్ని విన్నపాలు చేసినా సామాజిక న్యాయం పట్టని కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పూర్తిగా ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. దేశంలో కులగణనపై బీజేపీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో స్పష్టం చేయనంతవరకు ఆ పార్టీకి కాంగ్రెస్?పై వ్యాఖ్యలు చేసే అర్హతే లేదన్నది సుస్పష్టం.
ఇక ఎన్నో పోరాటాలు, మరెన్నో బలిదానాల తర్వాత దేశంలో 28వ రాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే, ఆయన ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్ళలోనే 2015లోనే కేవలం ఒకటే రోజు హడావుడి సర్వే చేస్తూ నాటకాలు చేసింది. ఏదో వేరే రాజ్యంతో యుద్ధం చేస్తున్నట్టు ఆగమేఘాల మీద సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించింది. మరి ఆ లెక్కలను అధికారికంగా కేసీఆర్ ప్రభుత్వం బయటపెట్టలేదు. తమ రాజకీయ స్వార్థానికి ఆ సర్వే నివేదికను ఉపయోగించుకున్న బీఆర్ఎస్ అగ్రనేతలు... ఇప్పుడు తప్పుడు లెక్కలతో సోషల్ మీడియాలో సమగ్ర కుటుంబ సర్వే నివేదిక అంటూ సోషల్? మీడియాలో దొంగ ప్రచారాలు చేయడం వారి కపట రాజకీయ వైఖరికి నిలువుటద్దం. ఇక ఇంకో కీలక విషయం కూడా మన ఈ సందర్భంగా చర్చ చేసుకోవాలి. గతంలో స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 23 శాతానికి తగ్గించింది బీఆర్ఎస్ ప్రభుత్వమే కదా. ఇప్పుడు కాంగ్రెస్ 42 శాతం టికెట్లు బీసీలకు ఇస్తామన్నా విమర్శించడంలో వారికి కొంచమైనా సిగ్గు ఉందా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి.



మిద్దె శ్రీనివాసులు,
టీపీసీసీ కోఆర్డినేటర్.
98851 85689

# మారని ఎయిర్ ఇండియా తీరు

- విరిగిన సీట్లో గంటన్నర ప్రయాణించా
- కేంద్రమంత్రి చౌహాన్ అసహనం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి22( వెలుతురు):**
ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా తీరుపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మండిపడ్డారు. టాటాల చేతికి వచ్చినా పనితీరులో మార్పు రాలేదని అన్నారు. ఇంత అధ్వానంగా ఉంటుందని ఊహించలేక పోతున్నానని అన్నారు. ఇటీవల భోపాల్ నుంచి దిల్లీకి ప్రయాణించిన సందర్భం లో తనకు విరిగిపోయిన సీటు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ప్రయాణికులను మోసం చేయడమే అవుతుందని వ్యాఖ్యానించారు. ఎయిర్ ఇండియా నిర్వహణను టాటా గ్రూప్ తీసుకున్న తర్వాత ఎయిర్‌లైన్స్ సేవలు మెరుగుపడతాయని అనుకున్నానని.. కానీ అది తన అపోహేనని అర్థమయ్యిందని మంత్రి అసహనం వ్యక్తంచేశారు. విమానం ఎక్కిన వెంటనే నేను బుక్ చేసుకున్న సీటు విరిగి ఉండడంతో ఆశ్చర్యపోయాను. దీనిపై ఎయిర్‌లైన్స్ సిబ్బందిని ప్రశ్నించగా.. ఈ సమస్యను యాజమాన్యం ఆలస్యంగా గుర్తించిందని..ఈ సీటు టికెట్‌ను ప్రయాణికులకు విక్రయించకూడదని ఆదేశించిందని తెలిపారు. విమానంలో అదొక్కటే కాకుండా మరిన్ని సీట్లు కూడా సరిగా లేవని సిబ్బంది చెప్పారని కేంద్రమంత్రి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. తోటి ప్రయాణికులు తమ సీట్లలో కూర్చోమని ఆఫర్ చేశారని అన్నారు. కానీ వారికి ఇబ్బంది కలిగించడం ఇష్టంలేక తాను అదే విరిగిపోయిన సీట్‌లోనే గంటన్నర పాటు కూర్చొని ప్రయాణించానని తెలిపారు. ప్రయాణికుల నుంచి పూర్తి ఛార్జీలు వసూలు చేసి, అసౌకర్యమైన సీట్లు కేటాయించడం ప్రయాణికులను మోసం చేసినట్లు కాదా అని మండిపడ్డారు. భవిష్యత్తులో అయినా ఎయిర్ ఇండియా యాజమాన్యం తమ ప్రయాణికులను ఇటువంటి అసౌకర్యానికి గురికాకుండా చర్యలు తీసుకుంటుందా లేదంటే వారి అవసరాన్ని సొమ్ము చేసుకోవడానికి వాడుకుంటుందా అని ప్రశ్నించారు. కేంద్రమంత్రి ట్వీట్‌పై ఎయిర్‌లైన్స్ స్పందిస్తూ.. ఆయనకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు చెప్పింది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. 1932లో టాటా గ్రూప్ టాటా ఎయిర్ సర్వీసెస్ పేరుతో ఎయిర్ ఇండియాను స్థాపించగా.. స్వాతంత్యం÷–ర వచ్చాక 1953లో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఈ సంస్థను జాతీయం చేశారు. సుమారు 69 ఏళ్ల తర్వాత 2022లో ప్రభుత్వం విమానయాన సంస్థ ఎయిరిండియాను టాటా గ్రూప్‌నకు అధికారికంగా అప్పగించింది.






# మనసులో మాలిన్యం ప్రమాదం!

**తిరుమల,ఫిబ్రవరి22( వెలుతురు):**
మన ఆలోచనల్లో స్వచ్ఛత లేకపోతే, ఎన్ని ఆలయాలు సందర్శించి, ఎంతమంది దేవుళ్లను మొక్కుకున్నా లాభం లేదు. మాలిన్యంతో దేవుడిని పూజించినా ఫలితం ఉండదు. మరకత మాణిక్యాలతో అలంకరించి, సుగంధ పూలతో, వేద మంత్రాలతో పూజించినా పుణ్యం సంప్రాప్తించదు. మనసులో మాలిన్యం పెట్టుకుని స్వార్థంతో వ్యవహరించే వారిని భగవంతుగు కూడా దగ్గరకు రానీయడు. సమస్త జీవరాశి పట్ల కారుణ్య భావన కలిగి ఉండాలంటారు ద్రష్టలు. సాటి మనుషులను చిన్న చూపు చూసే మానవులు, జీవ జంతుజాలం పట్ల ఉదాత్తంగా, సమదృష్టితో ఎలా వ్యవహరించగలరు?ఈ భూమ్మీదకు వచ్చిన వాళ్లందరూ రక్తసంబంధం లేకపోయినా, మనకు భ్రాతృ సమానులే. అందరిలో తనను చూసుకునే వ్యక్తి ఉన్నత వ్యక్తిత్వం గల ఉత్తముడు. వయసుతో పాటు మనసు పరిధి విస్తృతం కావాలి. భూమ్మీద ముక్తి సంపాదించుకునే



మార్గాలు ఇన్ని ఉన్నా, కారుచీకట్లో కొట్టుమిట్టాడటం మనిషికే చెల్లింది.'ఎక్కడో ఏదో ఉందని కాక, ఇక్కడే భూమ్మీద, ఈ జన్మతో దాన్ని సాధించడమే జన్మ సార్థకత' అని తెలుసుకుంటే ముముక్షు భావనలు మనలో అంకురించినట్లే!ప్రతి మనిషిలోనూ ఈ మానవత్వ భావనలు వెల్లివిరిస్తే, భూలోకమే ముక్తిదాయక వనం. సర్వత్రా పరిశు ద్ధాత్మలు సంచరించే పుణ్యస్థలమై స్వర్గతుల్యమై విలసిల్లుతుంది. సర్వేజనా సుఖినో భవంతు అన్న ఆర్యోక్తిని అంతా పాటించాలి.

## ఘనంగా ముగిసిన CODEVERSE 2025 హాకతాన్



**హైదరాబాద్ వెలుతురు 22 ఫిబ్రవరి 2025:**

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న రెండు రోజుల హ్యాకథాన్, CODEVERSE - 2025, జేబీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (JBIET)లో 21-02-2025 రోజున ప్రారంభమైంది, వివిధ కళాశాలల నుండి 254 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఈ రెండు రోజులు పాటు తమ సాంకేతిక నైపుణ్యాలతో వైద్య, వ్యవసాయ , కృత్రిమ మేధస్సు, సైబర్ భద్రత తదితర రంగాలలో నూతన ఆవిష్కరణలు చేశారు. సాఫ్ట్ వేర్ పరిశ్రమకు చెందిన నిపుణులచే విద్యార్థులు అభివృద్ధి చేసిన ఆవిష్కరణలను పరిశీలించి ఉత్తమ ఆవిష్కరణలను నిర్ణయించడం జరిగింది. హ్యాకథాన్ ముగింపులో ఉత్తమ ఆవిష్కరణలు చేసిన విద్యార్థులకు బహుమతులు, పాల్గొన్న విద్యార్థులందరికీ వారందరికీ ప్రశంసా పత్రాలు అందజేశారు. సెక్రటరీ, JBES, శ్రీ జెవి కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ పిసి కృష్ణమాచారి కొత్త ఆవిష్కరణలను అభివృద్ధి చేసిన విద్యార్థుల కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులంతా భాగస్వాములు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## డ్రీమ్స్ స్కూల్ లో ఘనంగా ఆరెంజ్ కలర్ డే వేడుకలు..

**వెలుతురు, హైదరాబాద్ 22 ఫిబ్రవరి:**

అంబర్ పేటలోని డ్రీమ్స్ కిడ్స్ అ ప్పర్ ప్రైమరీ స్కూల్లో శని వారం ఆరెంజ్ కలర్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో చిన్నారులు ఆరెంజ్ కలర్ దుస్తులు ధరించి ఆట, పాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా ఆరెంజ్ రంగు ప్రాధాన్యతను వివరించే పలు







కార్యక్రమాలను నిర్వహించగా చి న్నారులు ఉత్సాహంగా పాల్గొన్నా రు. అదేవిధంగా విద్యార్థులు షేరిం గ్ డే వేడుక నిర్వహించారు. ఈ కా ర్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ వేణు గోపాల్ ముఖ్య అతిథిగా హాజరై చి న్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృం దం, సిబ్బంది పాల్గొన్నారు.

## సాహెబ్ నగర్ లో నూతన డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**వెలుతురు, ఎల్ బి నగర్, ఫిబ్రవరి 22:**

ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్, సాహెబ్ నగర్ క్రాంతి యువజన సంఘం వద్ద దాదాపు రూ. 25 లక్షల వ్యయంతో చేపట్టిన నూతన డ్రైనేజీ పనులకు ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శనివారం నాడు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ, నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో ఎలాంటి ఆటంకం లేకుండా అధికారులతో నిత్యం ఫోన్‌లో మాట్లాడి పనులను ముందుకు నడిపించానని తెలిపారు.అలాగే, 118 జీఓ (GO) విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ భారస పార్టీ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, సుమన్ గౌడ్, అనిల్ చౌదరి, మాధవరం నర్సింహరావు, సతీష్ గౌడ్, గడ్డం మల్లేష్, జగ్ మోహన్, శివశంకర్, భిక్షపతి, నరేశ్, నక్క వెంకటస్వామి, మనోజ్, గౌరిశెట్టి, కాజా శ్రీనివాస్, అర్జున్ గౌడ్ గార్లు తదితరులు పాల్గొన్నారు.

## మహాకుంభమేళలో పుణ్య స్నానం చేసిన మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి...

**కూకట్ పల్లి ఫిబ్రవరి 22 వెలుతురు:**

ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళాలోని త్రివేణి సంగమంలో శనివారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ. బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తమ కుటుంబ సభ్యులతో పుణ్య స్నానం చేశారు. పుణ్య స్నానం చేస్తూ మహాశివునికి సూర్య నమస్కారం చేసి దేశం, తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.



## విద్యా ప్రమాణాలు పాటించని ఇంజనీరింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

- **జేఎన్టీయూ వీసీ కిషన్ కుమార్ రెడ్డికి వినతి పత్రం సమర్పించిన బీసీ ఉద్యమ నేత లింగంగౌడ్**

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 22:**

ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రతి సంవత్సరం విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని వాటిని మెరుగుపరచడానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరుతు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ నేతృత్వంలో నూతన వీసీ కిషన్ కుమార్ రెడ్డి గారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ ధనార్జనే ధ్యేయంగా ఇంజనీరింగ్ కళాశాలలు పనిచేస్తున్నాయని అన్నారు.కళాశాలలో విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా ప్రొఫెసర్లు అందుబాటులో ఉండడం లేదని,ల్యాబ్ లో పరికరాలు కూడా నాసిరకమైనవి ఉంటున్నాయని, అరకొర వసతులతో నడిపిస్తున్న ఇంజనీరింగ్ కళాశాల బండారం బయటపడాలంటే ఉన్నత విద్యా శాఖ విజిలెన్స్ ఆకస్మిక తనిఖీ చేయాల్సిన అవసరం ఉందన్నారు.లక్షలకు లక్షల రూపాయల ఫీజులు తీసుకుంటూ విద్యార్థుల



జీవితాలతో చెలగాడమాడితే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా జాజుల హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ బండి నరేష్, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు రవికిరణ్, మాల మహానాడు అధ్యక్షులు చంద్రమోహన్ రాయ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోదా రవీందర్ పాల్గొన్నారు.

## సనాతన ధర్మంలో భార్యాభర్తల బంధం పవిత్రమైంది



**వెలుతురు, సిటీ కల్చరల్ 22 ఫిబ్రవరి:**

సనాతన ధర్మంలో భార్యాభర్తల బంధం ఎంతో పవిత్రమైనదని పద్మ శ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, తె లంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా పూర్వ చైర్మన్ అన్నారు. కళాతపస్వి పద్మశ్రీ డాక్టర్ కె విశ్వనాథ్ 90వ జయంతి సంద ర్భంగా శిఖరం థియేటర్స్, రఘు అరికపూడి సేవా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో అనురాగ దంపతుల పురస్కారాలు ప్రధానోత్సవ కార్యక్ర మం చిక్కడపల్లి శ్రీత్యాగరాయగా నసభలో నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా కొల కలూరి ఇనాక్, ఉప్పల శ్రీనివాస గు ప్తా పాల్గొని సాహిత్య, సంగీతం రం గంలో విశే షంగా రాణిస్తున్న ప్రము ఖ కవి వేమూరి అనంత రామకృ ష్ణశర్మ, ప్రముఖ లలిత సంగీత గా యని వేమూరి మంజుల, వండర్ బుక్ ఆఫ్ రికార్డు ఇండియా కో-ఆర్డి నేటర్ బింగి నరేందర్ గౌడ్-జ్యోతి గౌడ్, రంగస్థల నటి, సంఘసే విక దస్తగిరి హసీనాజాన్, బీడీఎల్ డీజీఎం డా. మన్నెం వసంత, డా. వెంకట రామిరెడ్డి, నిమ్స్ హెచ్ఒడి డా. యం.అమరేష్ రావు దంపతులకు అనురాగ దంపతులకు పుర స్కారాలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భర్త విజయం వెనుక భార్య ప్రోత్సాహం ఎంతో ఉంటుందన్నారు. తెలు గు సంస్కృతి, సంప్రదాయాలలో భార్య భర్తల బంధం ఎంతో గొప్ప దన్నారు. అనురాగ దంపతులను ఎంపిక చేసి వారిని పురస్కారాలతో సన్మానించడం అభినందనీయమ న్నారు. సరస్వతి ఉపాసకులు దైవా జ్ఞశర్మ అధ్యక్షత వహించిన కార్యక్ర మంలో హెచ్ఎండిఏ డైరెక్టర్ డి చక్ర పాణి, తెలంగాణ గవర్నర్ అవార్డు గ్రహీత డాక్టర్ ఆరికపూడి రఘు, ప్రముఖ కేరళ జ్యోతిష్య నిపుణు లు శివ నరసింహన్ తాంత్రి, బిజెపి నగర కార్యవర్గ సభ్యులు ప్రతాప్ వంశీ , శిఖరం ఆర్ట్స్ అధ్యక్షుడు గొల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు. సభకు గాయకులు లలితరావు నిర్వహ ణలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆకట్టుకుంది.

## లబ్బి దారులకు చెక్ లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రంగారెడ్డి

**వెలుతురు, అబ్దుల్లా పూర్ మెట్, ఫిబ్రవరి 22:**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శనివారం నాడు అబ్దుల్లా పూర్ మెట్టు మండలానికి సంబందించిన 1 కోటి 63 లక్షలకళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కుల ను పంపిణి చేశారు, అలాగే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని ఆదిబట్ల మున్సిపాలిటీ-చింతపల్లి గూడ చౌరస్తా లో- కన్స్ ట్రక్షన్ అఫ్ రూరల్ రోడ్స్ (%జ==%) ఫండ్స్ కింద 11 -07 కిలోమీటర్లు,రూ 10 కోట్ల 50 లక్షల వ్యయం తో రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ,ఈ కార్యక్రమం లో రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల మున్సిపల్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.ప్రజా ప్రభుత్వంలో



అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందచేస్తాం. కల్యాణలక్ష్మి షాధిముభారక్ చెక్కులు పంపిణీ చేసిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి ఈ చెక్ లను అబ్దుల్లాపూర్ మెట్ మండలం రెవెన్యూ పరిధిలోని 145 మంది కల్యాణలక్ష్మ 18 మంది షాధిముభారక్ లబ్ధిదారులకు సంబంధించి మొత్తం 163 మందికి 1,63,18,908/- ఒక కోటి అరవై మూడు లక్షల పద్దెనిమిది వేల తొమ్మిదివందల ఎనిమిది రూపాయల చెక్కుల పంపిణి చేశారు, ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు,

## బ్రిలియంట్ కాలేజీ లో డ్రగ్ పై అవగాహన కార్యక్రమం

- **మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎమ్మెల్యే రంగారెడ్డి విద్యార్థులకు పిలుపు**





**వెలుతురు, అబ్దుల్లా పూర్ మెట్, ఫిబ్రవరి 22:**

డ్రగ్స్ మత్తు పానీయాలపై ఉక్కుపాదం మోపుదాం.యువత విద్యార్థులు ఇలాంటి చెడు అలవాట్ల పట్ల దూరంగా ఉండాలని యువత విద్యార్థులకు ఇబ్రహీంపట్నం ఎ మ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పిలుపు నిచ్చారు,శనివారం నాడు అబ్దుల్లాపూర్ మెట్ మండలం పరిధిలోని బ్రిలియంట్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన "డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ" కార్యక్రమంలో పాల్గొన్న ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డ్రగ్స్ నిర్మూలనపై ప్రత్యేక చర్యలు చేపట్టామని అన్నారు.డ్రగ్స్ మత్తు పానీయాల వాడకంపై కఠిన మైన చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖ కి పూర్తి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.డ్రగ్స్ బారిన పడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు.ఒకసారి జీవితం ఆగమైతే తిరిగి రాదన్నారు.గత ప్రభుత్వం నిర్వాకం వల్ల డ్రగ్స్ గ్రామాల్లోకి పాకిందని.గత ప్రభుత్వ పెద్దలు మరి ప్రోత్సహించారని గుర్తు చేశారు, గ్రామాల్లో యువత విద్యార్థులు ఇలాంటి మాదక ద్రవ్యాలపై వ్యతిరేకంగా చేపట్టాలని,సమాజంలో ఇలాంటి అలవాట్లపై పూర్తిగా నిషేధం విధించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు యువత నాయకుల తో కలిసి డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ నిర్వహించి అనంతరం ర్యాలి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలేజీ యాజమాన్యం మరియు విద్యార్థులు పాల్గొన్నారు,

## రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉద్యోగి మృతి



**మేడిపల్లి, వెలుతురు:-**

రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉద్యోగి మృతి చెందిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.. స్థానిక సీఎం గోవింద రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మేడిపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న నక్క సందీప్ (32) శుక్రవారం రాత్రి తన బైక్ పై వస్తుండగా పీర్జాదిగూడ రోడ్డు వద్ద అదుపు తప్పి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నట్టు వెల్లడించారు.. మృతుని భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాల పై దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి దినపత్రికలు...

- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్..

**కూకట్ పల్లి ఫిబ్రవరి 22 వెలుతురు:**

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి దిన పత్రికలని కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. శనివారం బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్ చేతుల మీదుగా వెలుతురు తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరవేయడంలో పత్రికల పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, లక్ష్మయ్య, యువ నాయకుడు శివ చౌదరి, అస్లాం, హరి ప్రసాద్ నాయుడు, రమణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే.. పిల్లలకు ఒక మైలు రాయి



**మేడిపల్లి, వెలుతురు:-**
ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే అనేది పిల్లల విద్యా ప్రమాణంలో ఒక కీలకమైన మైలురాయిని సూచిస్తుందని సంస్కృతి గ్లోబల్ ప్రీ స్కూల్ కరస్పాండెంట్ చంద్రకాంత్ రెడ్డి తెలిపారు.. శనివారం సంస్కృతి గ్లోబల్ ప్రీ స్కూల్ 6వ వార్షికోత్సవం సందర్భంగా పిల్లల గ్రాడ్యుయేషన్ డే ను యాజమాన్యం స్కూల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను, పిల్లలను ఉద్దేశించి చంద్రకాంత్ రెడ్డి మాట్లాడారు.. ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ వేడుక అనేది పిల్లలు సాధించిన విజయాల వేడుక అని ఆయన తెలిపారు.. ప్రీ స్కూల్ పూర్తి చేసి, తదుపరి విద్యా సంవత్సరం ప్రారంభంలో కిండర్ గార్టెన్‌కు హాజరయ్యే విద్యార్థులకు విద్యా సంవత్సరం చివరిలో జరుపుకునే వేడుక ఇది అన్నారు.. ఈ అభివృద్ధి దశలో ఒక పిల్లవాడు ఆట ద్వారా నేర్చుకుంటాడు, ప్రీస్కూల్‌లోని పిల్లలు అక్షరమాల మరియు ఫోనెమిక్ అవగాహనను నేర్చుకోవడమే కాకుండా, సమాజంలో విజయానికి అవసరమైన సామాజిక నైపుణ్యాలను కూడా నేర్చుకుంటున్నారని వివరించారు. వాస్తవానికి, ప్రీస్కూల్ అనేది పిల్లల జీవితంలో అత్యంత కీలకమైన అభ్యాస కాలాలలో ఒకటి అని పరిశోధనలు సూచిస్తున్నాయని పేర్కొన్నారు.. నాణ్యమైన ప్రీస్కూల్ విద్య పిల్లలు వారి పాఠశాల వయస్సు అంతటా విజయం సాధించడానికి దోహద పడ్తుందన్నారు.. దీంతో పిల్లలు అనేక విషయాలను నేర్చుకోని తమ బాధ్యతను స్వీకరించే సామర్థ్యాన్ని సూచిస్తుందని తెలిపారు. గత సంవత్సరంలో పిల్లలు ఏమి నేర్చుకున్నారో వ్యక్తపరిచే కార్యక్రమం అని చిన్ననాటి నుండే స్టేజిపై మాట్లాడే అలవాటును అలవర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అర్చన రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కవిత రెడ్డి, టీచర్లు లావణ్య, రజిని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# మోడీ కాలంలో కార్పొరేట్ సంస్థలకు రాయితీలు పెరిగాయి

## బొంతల చంద్రారెడ్డి, సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు



**వెలుతురు, చౌటుప్పల్ , ఫిబ్రవరి 22 :**
నరేంద్ర మోడీ అధికారులకు వచ్చిన తర్వాత కార్పొరేట్ సంస్థలకు ప్రాయోద్యులు పెరిగాయని సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి అన్నారు. శనివారం అమరజీవి కందాల రంగారెడ్డి 40వ వర్ధంతి సందర్భంగా రెడ్డి బావి గ్రామంలో మండల కార్యదర్శి గంగాదేవి సైదులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం రైతాంగాన్ని విస్మరించి రైతాంగ సంక్షేమాన్ని నిరాకరిస్తుందని, బడ్జెట్లో 16 కోట్ల మంది రైతాంగానికి 14 కోట్ల బ్యాంక్ బాకీలు ఉంటే ఇప్పటివరకు మాఫీ చేయని మోడీ ప్రభుత్వం 43 పెద్ద కార్పొరేట్ సంస్థల యొక్క బ్రాంచీల అప్పులు 16 లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేశారని వారు అన్నారు. ఎరువులకు ఇచ్చే సబ్సిడీ తగ్గించారని, వ్యవసాయ ఉపకరణాల రేట్లు పెంచారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెస్ పి చట్టాన్ని చట్టబద్ధం చేస్తానని రాతపూర్వక హామీ ఇచ్చి నమ్మకద్రోహం చేసిన మొట్టమొదటి ప్రధాని నరేంద్ర మోడీ అని వారు విమర్శించారు. ఒకే దేశం ఒకే ఎన్నిక అనే విధానాన్ని బలపరిచే బిజెపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయని ఎడల పోటీ చేయడానికి అర్హత లేదని చట్టాన్ని ఎందుకు తీసుకురారని వారు ప్రశ్నించారు. కృష్ణా జలాలు తెలంగాణ రాష్ట్రానికి న్యాయబద్ధంగా రావలసిన నీటిని రాకుండా కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు ఏకపక్షంగా వ్యవహరిస్తుంటే కేంద్ర ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషిస్తుందని వారు ఎద్దేవ చేశారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ రాష్ట్రాల హక్కులను తమ చెప్పు చేతుల్లో ఉంచుకోవడం కోసం బిజెపి ప్రయత్నిస్తుందని కృష్ణ గోదావరి బేసిన్ లో లభ్యం అయ్యే గ్యాస్ను న్యాయంగా ఉమ్మడి రాష్ట్రానికి రావాల్సిన వాటాను ఇవ్వకుండా వారికి అనుకూలమైన రాష్ట్రాలకు మళ్లించడం దారుణమని వారు అన్నారు. అదేవిధంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నెలకొన్న అనేక స్థానిక సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కోసం భవిష్యత్తులో సిపిఎం తీసుకోబోయే ప్రజా పోరాటాలను నిర్మిస్తూ ఈనెల 25వ తేదీన వలిగొండ మండలంలో సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరిగే జిల్లా విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గడ్డం వెంకటేష్, రాగిరి కిష్టయ్య, గోశిక కరుణాకర్, పిఎన్ఎం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, మండల కార్యదర్శివర్గ సభ్యులు తడక మోహన్, చింతల సుదర్శన్, బోయ యాదయ్య, బొజ్జ బాలయ్య, చీరిక సంజీవరెడ్డి, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు చీరిక అలివేలు, మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, చెరుకు లక్ష్మమ్మ, నందగిరి వసంత, రోడ్డ సోని, కొంతం సుశీల, జక్కిడి రామిరెడ్డి, బోదాసు వెంకటేష్, శాఖ కార్యదర్శి జంగయ్య, మాజీ సర్పంచ్ భీమిడి ప్రభాకర్ రెడ్డి, రత్నం శ్రీకాంత్, గుండ్ల మహేష్, కొంతం శ్రీనివాసరెడ్డి, జక్కిడి రమణారెడ్డి భీమగోని బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన రహీం షరీఫ్



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు ఫిబ్రవరి 22:**
భారతీయ రాజకీయవేత్త, రచయిత. భారత జాతీయ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు , భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత, ఆయన భారత ప్రభుత్వంలో మొదటి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో మునుగోడు నియోజకవర్గ మైనారిటీ నాయకులు ఎం.డి రహీం షరీఫ్ ఆధ్వర్యంలో అబుల్ కలామ్ ఆజాద్ కి ఘన నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం వృద్దులకు పండ్లు పంపిణీ చేసి దుప్పట్లు కప్పి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.అనంతరం రహీమ్ షరీఫ్ మాట్లాడుతూ ఆయన గొప్ప నాయకుడు అని అతి చిన్న వయసులోనే జాతీయ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు అని తెలిపారు.భారత దేశంలో విద్యావ్యాప్తికి, అభివృద్ధికి, అబుల్ కలాం చేసిన సేవలు మరవలేము అని ఆజాద్ ఆలోచనలను సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకోవాలి అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,మహ్మద్ వాజీద్ ,మహిళలు వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ ప్రభుత్వ కళాశాలలో డ్రగ్ పై విద్యార్థులకు అవగాహన



**వెలుతురు, నల్గొండ జిల్లా, ఫిబ్రవరి 22:**
ప్రభుత్వ జూనియర్ కళాశాల నకిరేకల్ లో "విక్టిమ్స్ ఆఫ్ డ్రాగ్ అబ్యూస్ అండ్ ది ఎరాడికేషన్ ఆఫ్ "ప్రోగ్రామ్ (మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమం) మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నాక్రేకల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల్ లీగల్ సర్వీస్ చైర్మన్ కుమారి మంజుల సూర్యవార్ హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ చామల మల్లారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుంచి క్రమశిక్షణతో చదివి ఎలాంటి దుష్ప్రభావాలకు లోను కాకుండా సమాజంలో మంచి పేరు తెచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మండల్ సీనియర్ సివిల్ సర్వీస్ చైర్మన్ కుమారి మంజుల సూర్యవార్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఎలాంటి వ్యసనాలకు, దురలవాట్లకు లోను కాకుండా ముఖ్యంగా గంజాయి, గుట్కా, సిగరెట్లు, మద్యానికి లోను కాకుండా క్రమశిక్షణతో చదివి మంచి పేరు తెచ్చుకోవాలని ఆరోగ్యానికి హాని కలిగించే ఏ దురలవాట్ల జోలికి పోవద్దని తెలియజేశారు. ఈ సందర్భంగా నకిరేకల్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, ఎక్కడైనా గంజాయి గాని మాదకద్రవ్యాలు గాని విక్రయించినట్లయితే ఆ సమాచారాన్ని వెంటనే 100 నెంబర్ కి కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.శంబయ,అడ్వకేట్స్ బి. ప్రకాష్ రావు, వి. వెంకన్న, పి. పాపయ్య పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఆధ్యాపకులు మద్దెల శ్రీనివాస్ అధ్యాపక, అధ్యాపకేతరులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఏ. యాదగిరి మరియు మరియుఎన్ఎస్ఎస్ వాలంటీర్స్,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేలపట్ల కోళ్లు ఫారమ్ లో బర్డ్ ఫ్లూ కారణంగానే మృతి

● **జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ జానయ్య**

**వెలుతురు, యాదాద్రి భువనగిరి జిల్లా, ఫిబ్రవరి 22:**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మండలంలోని నేలపట్ల గ్రామంలో ఉన్న కొళ్ళఫారం లోని చచ్చిన కోళ్ల కు బర్డ్ ఫ్లూ సాకిందని అది ల్యాబ్ ద్వారా నిర్ధారణ అయిందని జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ జానయ్య తెలిపారు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత కోళ్లు మృతి చెందాయని తెలిపారు, అలాగే గత వారం రోజుల క్రితం నేలపట్ల లో ఉన్న కోళ్లు ఫారం లో వెయ్యి కోళ్లు మృతి చెందాయని వాటిని వ్యాధి



నిర్ధారణ పరీక్షలు చేశామని వాటికి బర్డ్ ఫ్లూ సోకిందని తెలిపారు, అయితే వ్యాధి తీవ్రత దృష్ట్యా ప్రజలు భయపడవద్దు అని జానయ్య తెలిపారు, అయితే ఈ బర్డ్ ఫ్లూ వ్యాధి సోకి మరణించిన కోళ్లు సంఘటన రాష్ట్రంలో మొదటిదిగా గుర్తించామని జనయ్య పేర్కొన్నారు,

## శ్రీ మల్లిఖార్జున స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డికి అందజేత



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 22**
భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని నిధాన్ పల్లి గ్రామంలో వెలసియున్న స్వయంభూ శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను మాజీ సర్పంచ్ గుత్తా నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో గుత్తా శ్రీనివాస్ రెడ్డి కట్టగురి ప్రసాద్ బొడ్డు పల్లి సాలి కొండ వెంకటేష్ పబ్బతి చింటూ గౌడ్ కదారి రాజశేఖర్ బొడ్డుపల్లి మహేష్ తదితరులు పాల్గొని అందజేశారు. తేదీ: 26-02-2025 నుండి 01-03-2025 వరకు మహా శివరాత్రి సందర్భంగా నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు ఎంపీ హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందాలని ఆలయ ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి బ్రహ్మోత్సవాల నిర్వహణకు శుభాకాంక్షలు తెలుపుతూ, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపను పొందాలని, సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని, ఆకాంక్షించారు..

## మహాశివరాత్రి ఉత్సవాలకు రూ.20,116/- అందజేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



**మునుగోడు వెలుతురు ఫిబ్రవరి 22:**
మునుగోడు మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ.శివరామ క్షేత్ర ఆలయంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ శ్రీ.కుంభం శ్రీనివాస్ రెడ్డి తన వంతుగా రూ.20,116/- నగదును ఆలయ కమిటీ చైర్మన్ పాల్వాయి చెన్నా రెడ్డి గారికి అందజేశారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, పాక్స్ డైరెక్టర్ మేకల మల్లయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు జంగిలి నాగరాజు పాల్గొన్నారు


## స్వపరి పాలన దినోత్సవ వేడుకలు



**వెలుతురు, చౌటుప్పల్, ఫిబ్రవరి 22 :**
చౌటుప్పల్ పట్టణ బిసి కాలనీ ప్రాథమిక పాఠశాల యందు శనివారం రోజున హెడ్మాస్టర్ కంచర్ల హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు వివిధ తరగతుల, పిల్లలకు ఉత్సాహంగా పాఠాలు బోధించారు అదేవిధంగా ప్రజాప్రతినిధులు అధికారులుగా వ్యవరించిన విద్యార్థులు, పాఠశాల నిర్వహణ గురించి తెలుసుకొని సూచనలు చేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్ పర్సన్ ఎం . అరుణ, ఉపాధ్యాయురాలు ప్రభావతి, అన్నపూర్ణ,దుర్గాబాయి, సవిత విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య రాసిన సాహిత్య వ్యాస సంపుటి నెరుసు పుస్తకం

### పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య చేతుల మీదుగా నెరుసు పుస్తకం ఆవిష్కరణ



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 22**
ప్రముఖ కవి, విమర్శకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య రాసిన సాహిత్య వ్యాస సంపుటి 'నెరుసు' పుస్తకాన్ని ఈరోజు వెల్లంకిలోని కూరెళ్ల గ్రంథాలయంలో మధురకవి, మహాకవి దాశరథి పురస్కార గ్రహీత, పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ కృష్ణ కౌండిన్య గత 30 సంవత్సరాల నుండి రాసిన వ్యాసాలలో కొన్నింటిని పుస్తక రూపంలో తీసుకురావడం ఎంతో సంతోషదాయకమని అన్నారు. కవిగా, రచయితగా, అధ్యాపకునిగా, సాహితీ సంస్థ నిర్వాహకునిగా బహుముఖ ప్రజ్ఞావంతుడైన డాక్టర్ కృష్ణ కౌండిన్య సాహితీరంగంలో దిగ్గజాలైనటువంటి కవులు, రచయితలు రాసిన పుస్తకాలపై విమర్శనాత్మకమైన వ్యాసాలను రాసి విమర్శకుడిగా సాహితీ రంగంలో తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. ఆయా పత్రికలలో ప్రచురించబడిన కొన్ని వ్యాసాలను 'నెరుసు' అను పేరుతో పుస్తకంగా తీసుకురావడం అభినందనీయమని అన్నారు. రచయిత డాక్టర్ కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ పలువురు కవులు, రచయితలు రాసిన పుస్తకాలపై విమర్శనాత్మకంగా రాసిన వ్యాసాలు పలు పత్రికల్లో ప్రచురించబడి పాఠకుల మన్ననల్ని పొందడం జరిగిందని, డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య చేతుల మీదుగా కూరెళ్ళ గ్రంథాలయంలో తన పుస్తకం ఆవిష్కరించబడడం చాలా సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ళ గ్రంథాలయ గ్రంథపాలకులు తాటిపాముల స్వామి, మధు, తదితరులు పాల్గొన్నారు.

# చండూరు మున్సిపాలిటీ లో నిర్మిస్తున్న రోడ్డు వెడల్పు పనులను పరిశీలించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**చండూరు వెలుతురు ఫిబ్రవరి 22:**
చండూరు మున్సిపాలిటీలో నిర్మిస్తున్న రోడ్డు వెడల్పు పనులను పరిశీలించి కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రోడ్డు వెడల్ పనుల్లో భాగంగా విద్యుత్ స్తంభాలను షిఫ్ట్ చేసి త్వరితగతన పనులను పూర్తి చేయాలన్నారు.... భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని చండూరు పట్టణ ప్రధాన రహదారి కి వివిధ గ్రామాల నుండి కనెక్ట్ అయ్యే రోడ్లను చండూరు మున్సిపాలిటీ పరిధి వరకు 60 ఫీట్లు వెడల్పు రోడ్డు గా మార్చాలని ఆలోచన చేశారు... దానికి సంబంధించి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు.. చండూరు పట్టణ సెంటర్లో వాణిజ్య భవనాల వద్ద రోడ్డు వెడల్పు ప్రాసెస్ ఎంతవరకు వచ్చిందో పరిశీలించారు... చండూరు బస్టాండ్ నుండి కనగల్ వైపు శివారు ప్రాంతం వరకు చేపట్టిన రోడ్డు డివైడర్ పనులను పరిశీలించి పలుమార్పులను సూచించారు... రోడ్డు డివైడర్ మధ్యలో పచ్చగడ్డి లాన్ తో పాటు అందమైన చెట్లను పెంచేలా నిర్మాణం జరగాలన్నారు.... భవిష్యత్తు అవసరాల దృష్ట్యా రోడ్డు వెడల్పు పనులతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించి చండూరు పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు.

# ఆత్మ లింగేశ్వర స్వామి ప్రాణ ప్రతిష్ట మహోత్సవాల్లో పాల్గొన్న జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్

**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 22 :**





నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని గొట్టిముక్కుల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆత్మ లింగేశ్వర స్వామి శివాలయ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాల్లో శనివారం జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు చేశారు.. శనివారం ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా దేవత పూజలు.. మూల మంత్ర హవనం.. రుద్ర హోమం.. ధాన్య అభిషేకం.. పుష్పాభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమాల లో పాల్గొంటున్నారు.. ఈ కార్యక్రమంలో పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్.. గొట్టిముక్కుల గ్రామ పెద్దలు ఆలయ కమిటీ బాధ్యులు దత్తు సూర్యప్రకాష్ హనుమంతు సంగయ్య కిషన్ గంగారాం . కృష్ణమూర్తి.. బిజెపి నాయకులు పత్రి రామకృష్ణ శ్రావణ్ కుమార్ బొగుడాల కృష్ణ అధిక సంఖ్యలో మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్

**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 22 :**





మెదక్ జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.. అనంతరం బిజెపి ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి అంజిరెడ్డి.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు.. దేశం మొత్తం భారతీయ జనతా పార్టీ వైపు చూస్తుందని.. ఇటీవల ఢిల్లీలో మహారాష్ట్రలో భారీ మెజార్టీతో గెలుపొందడం జరిగిందన్నారు.. బిజెపితోనే సుస్థిర పాలన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్.. సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పత్రి రామకృష్ణ.. మాజీ సర్పంచ్ సుధాకర్.. మండల బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్.. బొగుడాల కృష్ణ. రాజమళ్ళ సాయిలు.. ఆయా గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# పెద్దల సభకు విద్యావంతుడు నరేందర్ రెడ్డిని పంపిద్దాం

- మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాలో కొండా సురేఖ సుడిగాలి ప్రచారం
- మంత్రి సురేఖ ప్రచారంతో... కాంగ్రెస్ అభ్యర్థికి అనూహ్య స్పందన

**మెదక్ వెలుతురు ఫిబ్రవరి 22:**




మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ గ్రాడ్యుయేట్ నియోజకవర్గంకు విద్యావంతుడైన కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి పంపించాలని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ కొండా సురేఖ పిలుపునిచ్చారు. శనివారం ఆమె మెదక్, సిద్ధిపేట, సంగారెడ్డి జిల్లాలో సుడిగాలి ప్రచారం చేశారు. మంత్రి సురేఖ ప్రచారంతో ఈ మూడు జిల్లాల్లో కాంగ్రెసు అభ్యర్థికి అనూహ్య స్పందన లభించింది. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఈ ఎమ్మెల్సీ ఎన్నికలను ఛాలెంజ్ గా తీసుకోవాలని సూచించారు. విద్యవేత్తలు రాజకీయలలోకి రావడం మంచి పరిణామం అని వ్యాఖ్యానించారు. బిజినెస్ చేసే వాళ్ళు రాజకీయం చేస్తే ప్రజల సమస్యలపై చర్చ జరగదని చెప్పారు. వేరే వాళ్ళు వస్తే పరిస్థితి అంతా శూన్యంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. సమస్యలు పరిష్కరచడం కోసం ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేంద్ర రెడ్డి ఉంటారని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కు అయ్యారని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి బీజేపీ గాడిద గుడ్డు ఇచ్చిందని అన్నారు. చిన్న పిల్లలకు చాక్లెట్ ఇచ్చినట్లు రాష్ట్రానికి బడ్జెట్లో నిధులు ఇచ్చారన్నారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు రెండు సంవత్సరాలు మాటలు చెప్పడం తప్ప... పైసా తీసుకురాలేదన్నారు. దుబ్బాక ఎమ్మెల్యేగా దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి ఏమి చెయ్యలేదన్నారు. మెదక్ ఎంపీగా రాష్ట్రానికి రఘునందన్ గాడిద గుడ్డు తీసుకువచ్చాడని విమర్శించారు. అభివృద్ధి చేసినా... అందుబాటులో ఉన్నా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. అందుచేత, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి అత్యధికంగా ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సీటు మన సిట్టింగ్ సీటు అని... మనం కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. మనం ఈ సీటు మళ్ళీ గెలిచి... మన నాయకుడు సీఎం రేవంత్ అన్నకు కానుక గా ఇవ్వాలన్నారు. రేవంత్ బలం ప్రజలు, ధైర్యం కాంగ్రెస్ కార్యకర్తలేనని అన్నారు. ఎమ్మెల్సీగా గెలిచిన తరువాత స్థానిక ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తారన్నారు.

# నరేందర్ రెడ్డి గెలుపు పట్టభద్రుల గెలుపు



- యంపి సురేష్ కుమార్ షేట్కర్, మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ విజ్ఞప్తి...



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 22:**
గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జహీరాబాద్ పట్టణం లోని సిద్ది హోటల్ లో నిర్వహించిన సమావేశంలో యంపి సురేష్ కుమార్ షేట్కర్ తో కలిసి మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరును ఎండగట్టారు. నిరుద్యోగుల మద్దతుతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. అదికారంలోకి వచ్చిన ఏడాదిలో 50 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది అని అన్నారు. పట్టభద్రులకు ఉద్యోగాలు కల్పించేదుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని తెలిపారు. నిరుద్యోగుల ఉద్యోగాల కల్పనకై కృషి చేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనకు మద్దతుఇచ్చి పట్టబద్రులంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి, రాష్ట్ర సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, యుత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి, డాక్టర్ ఉజ్వల్ రెడ్డి ,టిజిఐడిసి మాజీ చైర్మన్ తన్వీర్, మంకల్ సుభాష్, మండల అధ్యక్షులు హన్మంతరావు పటేల్, రామలింగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహ్మద్ మక్సుద్ అహ్మద్, నర్సింహ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ కండెం నర్సింహులు, కాంగ్రెస్ నాయకులు, పట్టభద్రుల ఓటర్లు పాల్గొన్నారు.

# కరీంనగర్, నిజామాబాద్ ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ బిడ్డ ప్రసన్న హరికృష్ణ ను గెలిపించాలి

- జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 22:**
ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలే రేపటి భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాలను శాసించనున్నాయని ఈ ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులను బీసీలంత ఏకమై గెలిపిస్తే రెడ్ల రాజకీయాలను అడ్డుకట్ట వేసి, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి బీసీ సీఎం కావడం ఖాయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఐదు శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి అన్ని రాజకీయ పార్టీలు గెలుపు గుర్రాల పేరుతో టికెట్లు ఇచ్చి 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు టికెట్లు ఇవ్వకుండా మోసం చేశాయని అన్నారు.అందుకే ఈ ఎన్నికలలో రాష్ట్రంలో రెడ్ల పాలనకు చరమగీతం పాడాలంటే ప్రస్తుతం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల ఓటు బీసీలకే వేసి రెడ్ల రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలని విద్యార్థి, ఉద్యోగ, నిరుద్యోగ ఉపాధ్యాయులకు జాజుల విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసిన ప్రసన్న హరికృష్ణను బీసీలంతా ఏకమై భారీ మెజార్టీతో గెలిపించి బీసీల రాజకీయ చైతన్యాన్ని,ఐక్యతను చూపెట్టాలని ఆయన పిలుపునిచ్చారు ప్రసన్న హరికృష్ణ గెలుపు బీసీ రాజకీయాలకు పెద్ద మలుపు అని వారు గెలవడం బీసీ సమాజం గెలవడం గా భావించాలని, బీసీలలోని ప్రతి ఒక్క వ్యక్తి తాము గెలిచినట్లుగా భావించి అఖండ మెజార్టీతో బీసీ అభ్యర్థిని గెలిపించి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల వాదాన్ని నిలబెట్టాలని ఆయన బీసీలకు విజ్ఞప్తి చేశారు.



ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ

# ప్రొటెం స్పీకర్ గా అరవింద్ సింగ్ లవ్లీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి22( వెలుతురు):**
భారతీయ జనతా పార్టీ నేత అరవింద్ సింగ్ లవ్లీని ప్రొటెం స్పీకర్ గా లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా శనివారంనాడు నియమించారు. ఢిల్లీ అసెంబ్లీ తొలి సమావేశాలు ఈనెల 24వ తేదీ సోమవారంనాడు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశంలో మధ్యాహ్నం 2 గంటలకు స్పీకర్ ఎన్నిక నిర్వహిస్తారు. దీనికి ముందు ఉదయం 11 గంటలకు కొత్త ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం ఉంటుంది. ఢిల్లీ అసెంబ్లీ బులిటెన్ ప్రకారం, ఫిబ్రవరి 25న అసెంబ్లీని ఉద్దేశించి ఎల్జీ సక్సేనా మాట్లాడతారు. అనంతరం కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదికను సభలో ప్రవేశపెడతారు. 26వ తేదీ ఉదయం 11 గంటలకు ఎల్జీ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ జరుగుతుంది. అనంతరం అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకుంటారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా గురువారంనాడు ప్రమాణస్వీకారం చేసిన రేఖా గుప్తా ఆ తర్వాత కొద్ది గంటలకే తొలి క్యాబినెట్ సమావేశం నిర్వహించారు. రెండు కీలక నిర్ణయాలు ప్రకటించారు. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేయాలని, అసెంబ్లీ తొలి సమావేశంలో 14 కాగ్ నివేదికలను సభలో ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్టు తెలిపారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి సి. అంజి రెడ్డి విజయం ఖాయం

- జహీరాబాద్ బీజేపీ పట్టణ అధ్యక్షులు పూల సంతోష్



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 22:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో పట్టణ అధ్యక్షులు పూల సంతోష్ ఆధ్వర్యంలో శనివారం జహీరాబాద్ పట్టణంలోని ఎన్జిఓస్ కాలనీ, సుభాష్ గంజ్ లలో పట్టభద్రులను కలిసి 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సి ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి అయిన సి. అంజి రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించ్చారు. ఈ కార్యక్రమంలో అరుణ్, అప్పం శ్రవణ్, బండి వెంకట్ రాజు, ఎర్రగోళ్ళ శ్రీనివాస్, సుచిత్ర, జీవన్ జైన్, ఉప్పల శ్రీకాంత్, అఖిలేష్ యాదవ్, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పీచెరాగడి పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 22:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో పీచెరాగడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ నిర్వహించి విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించి, సూచనలు చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మరియు సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండడానికి, ఒకవేళ సమస్యలువస్తే వాటిని అధిగమించడానికి చట్టాలు తొడ్పాడుతాయని సూచించారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్, సమాచార హక్కు చట్టం, మోటారు వాహనాల చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనెల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. విద్యార్థులందరూ చట్టాలను గౌరవించాలని సూచించారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది పాండురంగా రెడ్డి, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇల్లు కాలిపోయిన నిరుపేద కుటుంబ బాధితులను ఆదుకుంటాం

- ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 22**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని బట్వాన్ పల్లిలో ఇడీగిరాల భీమయ్య విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఇల్లు పూర్తిగా దగ్ధమైన విషయం విధితమే. శనివారం రోజున పెద్దపెల్లి పార్లమెంట్ ఎంపీ గడ్డం వంశీకృష్ణ బాధితులను పరమార్శించి అన్ని రకాలుగా తోడుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ మాజీ ఎంపీపీ తొంగల మల్లేష్, ఎంపిటిసి బరికేల రఘు, ఇప్ప రవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంగతి బక్కన్న, ముత్తే మురళి, సంగతి కిరణ్ కుమార్, దుర్గం శ్రావణ్, లచ్చన్న, శీను కాంగ్రెస్ యువ నాయకులు వినోద్, ప్రసాద్, శ్యామ్ తదితరు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## దేశ నిర్మాణానికి బిజెపి ఎమ్మెల్సీలను గెలిపించండి

- జడ్పీటిసి ఫోరం మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొయ్యల ఏమాజి



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 22**

బలమైన దేశ నిర్మాణానికి నరేంద్రమోడీ నాయకత్వాన్ని సుస్థిరం చేయడానికి రానున్న శాసన మండలి ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని జడ్పీటిసి ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి ఓటర్లకు పిలుపు ఇచ్చారు. దేశహితం కోసం గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. యావత్ దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బిజెపి గెలుస్తుందని , ఇటీవలి ఢిల్లీలో కూడా గెలుపొంది అధికారం చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణలో కూడా రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బీజేపీని గెలిపిస్తేనే నిరుద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని, శాసన మండలిలో ప్రజల గొంతుక బలంగా వినిపించడానికి అవకాశం ఉంటుంది అని కొయ్యల ఏమాజి అన్నారు. ఈ నెల 27 న జరగనున్న శాసన మండలి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య ను శాసన మండలికి పంపాలని కొయ్యల ఏమాజి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ రోజు కాగజ్ నగర్ పట్టణంలో బాలాజీనగర్, నౌగాం బస్తీ, విద్యానగర్ కాలనీల్లో ఓటర్ల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. డిగ్రీలు పూర్తి చేసుకొని ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న గ్రాడ్యుయేట్ ల సమస్యలు పరిష్కారం కావాలంటే బిజెపి ఎంఎల్ సి అభ్యర్థి అంజిరెడ్డి నీ గెలిపించాలని కోరారు. దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపర్చడానికి బిజెపిని గెలిపించాలని అన్నారు. పట్టణ అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలవడం జరిగింది. ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను కలిసి బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కన్వీనర్ వీరభద్ర చారి, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, రమేష్, ప్రణయ్, శరణ్య, దెబ్బట్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు కేశవరెడ్డి, మంచిర్యాల జిల్లా కార్యదర్శి గోవర్ధన్, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేలాల మహా జాతరకు భారీగా ఏర్పాట్లు

- పరిశీలించిన రామగుండం పోలీస్ కమిషనర్





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 22**

మంచిర్యాల జోన్ జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహాశివ రాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26 నుండి 28 వరకు జరిగే వేలాల జాతర కు భారీ ఏర్పాట్లను మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్, పోలీస్ అధికారులతో కలిసి వేలాల గుట్టపైన, వేలాల గ్రామంలోని టెంపుల్, తదితర ప్రాంతాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ..... ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ఏలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా రోడ్డు మరమ్మతులు చేయించాలని, జాతర సమయం లో ట్రాఫిక్ సమస్య రాకుండా జాతరకు వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవుడి దర్శనం చేసుకుని వారు క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని వేలాల గుట్టపైన, వేలాల గ్రామంలోని టెంపుల్ ను గోదావరి లో బాతింగ్ ప్రదేశాలను, పార్కింగ్ ప్రదేశాలను సందర్శించిన పోలీస్ అధికారులకు డిసీపీ చూచించారు. డిసీపీ, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహాభావం పెంపొందుతుంది.

- బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలోద్దీన్.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 22**

క్రీడలతో స్నేహాభావం పెంపొందుతుందని బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలోద్దీన్ అన్నారు. శనివారం ఆయన బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో పూదరి సత్యనారాయణ గౌడ్ స్మారక క్రికెట్ టోర్నీ ముగింపులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలపై దృష్టి సారించి అత్యుత్తమ ప్రతిభ కనబరచాలన్నారు. ఆటల్లో గెలుపోటములు సహజం అని, గెలిచిన వారు పొంగి పోవద్దని, ఓడిన వారు క్రుంగి పోవద్దని అన్నారు. గెలిచిన వారు మరింత రాణించేందుకు కృషి చేయాలని, ఓడిన వారు తమ తప్పులను గుర్తించి మళ్ళీ అలాంటి తప్పులను చేయకుండా గెలుపొందడానికి ప్రణాళిక వేసుకొని గెలుపు బాటన పయనించాలని సూచించారు. యువత కేవలం క్రికెట్ పైనే కాకుండా అథ్లెటిక్స్ లాంటి వాటిపై కూడా దృష్టి సారించి అందులోను ప్రతిభ చాటలని సూచించారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గంలో నడవాలని బోదించారు. అనంతరం టోర్నమెంట్ ఫైనల్లో గెలిచిన జట్టుకు బహుమతులు అందజేశారు. ఫైనల్లో నెన్నెల, బీమారం జట్లు తలపడాగా నెన్నెల జట్టు పది ఓవర్లలో 88 పరుగులు సాధించగా బీమారం జట్టు 80 పరుగులు చేసి 8 పరుగుల తేడాతో ఓటమి చెందింది. ఫైనల్ విజేత నెన్నెల జట్టుకు షీల్డ్ తో పాటు ఇరవై వేల రూపాయల నగదు, రన్నరప్ జట్టు బీమారంకు షీల్డ్ తో పాటు పది వేల రూపాయల నగదు అందజేశారు. ఈకార్యక్రమంలో నెన్నెల ఎస్సై కుందారపు ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అమ్జద్, టోర్నమెంట్ నిర్వాహకులు పూదరి అంజన్న గౌడ్, పూదరి నరేష్ గౌడ్, పూదరి సురేష్ గౌడ్, ఆర్గనైజర్లు దరావత్ సోని రమేష్, చోటు సమద్ పాషా, ముత్యంపల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గెలిచిన వెంటనే ప్రభుత్వంపై యుద్ధం స్టార్ట్ చేస్తాం..

- నమ్మక ద్రోహానికి...పోరాటానికి మధ్య జరుగుతున్న ఎన్నికలివి...
- నాకు మంత్రి పదవి ముఖ్యం కాదు... ప్రజలే ముఖ్యం
- అందుకోసం ఎందాకైనా తెగిస్తా. రోడ్డెక్కి కొట్లాడేందుకు సిద్ధం...
- బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బీసీకు ద్రోహం చేస్తున్న పార్టీ కాంగ్రెస్
- ఇప్పుడు బీసీ జపం చేస్తే నమ్మి మోసపోదామా?
- బీజేపీ అంటేనే బీసీల పార్టీ...
- నేను గెలిస్తే నా వేతనమంతా స్కూల్స్ అభివృద్ధికే ఇచ్చేస్తానని ప్రకటించిన అంజిరెడ్డి






**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 22:**

నమ్మక ద్రోహం నయవంచనకు – పోరాటాలకు, ధర్మ రక్షణకు మధ్య ఎమ్మెల్సి ఎన్నికలు జరగబోతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. 6 గ్యారంటీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన నయవంచన, నమ్మక ద్రోహానికి తగిన గుణపాఠం చెప్పాలని గ్రాడ్యుయేట్, టీచర్లకు పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులు గెలిచిన వారం రోజుల్లోనే దీక్షలు, ఉద్యమాలతో కాంగ్రెస్ సర్కార్ పై యుద్ధం ఆరంభిస్తామని ప్రకటించారు. తనకు కేంద్ర మంత్రి పదవి ముఖ్యాం కానేకాదని, ప్రజలే తనకు ముఖ్యమని చెప్పారు. మంత్రిగా ఉంటూ గ్రూప్ 1 అభ్యర్థుల పక్షాన హైదరాబాద్ లో ఉద్యమించిన విషయాన్ని గుర్తు చేశారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బీసీలకు వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ పార్టీ...ఇయాళ బీసీ జపం చేయడం సిగ్గు చేటన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పచ్చీస్ ప్రభారీల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తోపాటు ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెంకటరమణారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, గోపి, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, వాసాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...

భారతీయ జనతా పార్టీ నాయకత్వం ఏ అభ్యర్థిని నిలబెట్టినా గెలిపించే బాధ్యత మాదేనని నిరూపిస్తూ ఇంత పెద్ద సంఖ్యలో విచ్చేసిన కార్యకర్తలకు అభినందనలు...ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు రావడం తథ్యం. ప్రజలు బీజేపీకి ఓటేయడానికి సిద్ధంగా ఉన్నారు. టీచర్, గ్రాడ్యూయేట్ ఓటర్ల ఇంటింటికీ వెళ్లి ఓట్లు వేసేలా కష్టపడాలి. ఎందుకంటే ఓటు అడిగే అర్హత బీజేపీకి మాత్రమే ఉంది. బీజేపీ గెలుపును కూడా ఎవ్వరూ ఆపలేరు. అన్ని సర్వేల్లోనూ అంజిరెడ్డి ముందస్తులో ఉన్నారు. రెండో స్థానం కోసమే కాంగ్రెస్, ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీ పడుతున్నారు.

ఇప్పుడు బీసీ జపం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని చూస్తే నవ్వొస్తుంది. భారతీయ జనతా పార్టీ అంటేనే బీసీల పార్టీ. ప్రధానమంత్రి బీసీ వ్యక్తి. తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీనే సీఎంను చేస్తామని గత ఎన్నికల్లో అధికారికంగా ప్రకటించినం. కానీ కాంగ్రెస్ లో సీఎం ఎవరు? బీసీ జాబితాలో ముస్లింలను కలిపి బీసీలకు అన్యాయం చేస్తోందెవరు? బీసీలకు అన్యాయం జరిగితే నోరు మెదపనోరు బీసీ బీసీ అని జపం చేస్తుంటే మోసపోదామా? ఇతరులు ఎవరు గెలిచినా ఎన్నికల తరువాత వాళ్లంతా కాంగ్రెస్ లో చేరతారు. నిఖార్సుగా నిజాయితీగా నిలబడి మీ పక్షాన పోరాడేది బీజేపీ మాత్రమేనని గుర్తుంచుకోవాలి. బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులే లేక పోటీ నుండి తప్పుకుంది. కాంగ్రెస్ కూడా అభ్యర్థులు దొరకక బయటి వాళ్లను అరువు తెచ్చుకుంది. మాజీమంత్రి జీవన్ రెడ్డి పోటీ చేయబోనని తప్పుకోవడమే ఆ పార్టీపట్ల వ్యతిరేకతకు నిదర్శనం. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ఓటుకు రూ.7 నుండి రూ.10 వేలు పంచుతున్నారు. అయినా బాధపడాల్సిన పనిలేదు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పైసలు పంచినా... 2 లక్షల 25 వేల ఓట్లకుపైగా మెజారిటీతో ప్రజలు నన్ను గెలిపించారు. మేధావులు డబ్బుకు అమ్ముడుపోయే వ్యక్తులు రారు. తగిన గుణపాఠం చెబుతారు.

బీజేపీ అభ్యర్థులను గెలిపించిన వారం రోజుల్లోనే ఉద్యోగ, ఉపాధ్యాయుల, నిరుద్యోగుల పక్షాన దీక్షలతో ఉద్యమాలు చేసి ప్రభుత్వ మెడలు వంచుతాం.... ప్రభుత్వంపై యుద్ధం చేస్తాం...ఒక్క ఎల్ఆర్ఎస్ దరఖాస్తుకు రూ.లక్ష నుండి 10 లక్షల దాకా వసూలు చేయబోతున్నరు... ప్రజా సమస్యలపై, 6 గ్యారంటీలపై బీజేపీ నిలదీస్తుంటే... కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎల్ఆర్ఎస్ పేరుతో వేల కోట్ల దోపిడీకి సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ కోసం 25 లక్షల 53 వేల 786 దరఖాస్తులు వస్తే.. ఒక్కో దరఖాస్తుకు తక్కువలో తక్కువ లక్ష రూపాయల నుండి 10 లక్షల రూపాయల దాకా వసూలు చేసి రూ.50 వేల కోట్ల జమ చేయాలని సిద్ధమైనరు. ఖజానాలో పైసల్లేక...అప్పుల పుట్టక...గతిలేక...ఎల్ఆర్ఎస్ పేరుతో భారీ దోపిడీకి స్కెచ్ వేసింది. ఇంతకుముందు ఎల్ఆర్ఎస్ ద్వారా వచ్చే ఆదాయమంతా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకే పోయేంది. ఏ వార్డులో ఎల్ఆర్ఎస్ ద్వారా ఎంత మొత్తం వస్తుందో అందులో 30 శాతం ఆ వార్డు అభివృద్ధికే ఖర్చు చేసేవాళ్లు. మిగిలిన 70 శాతం కూడా ఆ మున్సిపాలిటీ, కార్పొరేషన్ అభివృద్ధికే ఖర్చు చేసేవాళ్లు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిబంధనలను ఎత్తేసింది. మొత్తం స్టేట్ ఖజానాకే జమ చేయాలని రూల్ తెచ్చి దోచుకునేందుకు సిద్ధమైంది. ప్రజల జేబులను గుల్ల చేసేందుకు సిద్ధమైంది. గత ఎన్నికల్లో ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేస్తామని ప్రజలకు మాట ఇచ్చారు. ఒక్క పైసా కూడా కట్టొద్దని ఊరూరా తిరిగి ప్రచారం చేశారు... మాటకు కట్టుబడాల్సిందే. ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాల్సిందే.

నిరుద్యోగులు, ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన నిలదీస్తుందెవరు? మీ కోసం జైలుకు పోయిందెవరు? మీ కోసం లాఠీ దెబ్బలు తిన్నదెవరు? మీ కోసం రక్తం చిందించిందెవరు? పీఆర్సీ కోసం, డీఏల కోసం, బదిలీలు, ప్రమోషన్లు, గ్రూప్ 1 అభ్యర్థుల పక్షాన కొట్లాడి కాళ్లు చేతులు విరగ్గొండెవరు.... బీజేపీ కార్యకర్తలు కాకుండా ఇంకెవరైనా మీ పక్షాన పోరాటాలు చేశారా? నన్ను జైలుకు పంపేందుకు హిందీ పేపర్ లీక్ చేశారని అపవాదు వేసిన సంఘటనను మర్చిపోయారా? కేంద్ర మంత్రిగా ఉంటూ గ్రూప్ 1 అభ్యర్థుల పక్షాన పోరాడిన. ఎందుకంటే నాకు మంత్రి పదవి ముఖ్యం కానేకాదు... నాకు ప్రజలే ముఖ్యం. వాళ్ల సమస్యల పరిష్కారమే ముఖ్యం. అందుకోసం ఎందాకైనా తెగిస్తా. రోడ్డెక్కి కొట్లాడేందుకు సిద్ధం...

ఎమ్మెల్సీ ఎన్నికలు ఇజ్జత్ కా సవాల్... భారీ మెజారిటీతో గెలిచి తీరాలి. అందుకోసం కార్యకర్తలంతా సోషల్ మీడియాను విస్తృతంగా వాడుకోవాలని కోరుతున్నా...

# రైతులకు బోనస్ కింద ఇంకా 98% రూపాయలు చెల్లించాలని డిమాండ్

- మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు
- మంచిర్యాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు డిమాండ్.....

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 22**





బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దండేపల్లి మండల కేంద్రంలో రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఈ మంచిర్యాల నియోజకవర్గంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజలను మోసం చేసే క్రమంలో సన్నవడ్లు, దొడ్డు వడ్లు అని చెప్పకుండా కేవలం వడ్లకు 500 రూపాయల బోనస్ అని చెప్పారు. 20 కోట్ల రూపాయలు మా మంచిర్యాల నియోజకవర్గంలోని రైతులకు ఇవ్వాల్సి ఉంది కానీ గెలిచిన తర్వాత కేవలం సన్నా వడ్లకు మాత్రమే పరిమితం చేసిన 500 రూపాయల బోనస్ ఏదైతే ఉందో దాని ప్రకారం, సన్న వడ్లకే బోనస్ ఇస్తే 7 కోట్ల 49 లక్షల రూపాయలు మంచిర్యాల నియోజకవవర్గంలోని 2291 మంది రైతులకు ఇవ్వాలి కానీ 75 రోజుల క్రితం కేవలం 39 మందికి, కేవలం 18 లక్షల రూపాయలు మాత్రమే ఇవ్వడం జరిగింది. అంటే ఇంకా ఏడున్నర కోట్ల రూపాయలు మంచిర్యాల నియోజకవర్గ రైతులకు బోనస్ డబ్బులు చెల్లించవలసి ఉంది. 500 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈరోజు 2,252 మంది రైతులకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, యువ నాయకులు నడిపెల్లి విజిట్ కుమార్, మండల అధ్యక్షులు చుంచు శ్రీనివాస్, సీనియర్ నాయకులు కాసనగుట్ల లింగన్న , గొల్ల రాయమల్లు, పసర్తి అనిల్, పొందేటి శ్రీనివాస్ గౌడ్, పాదం శ్రీనివాస్, మాజీ సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందన్నారు.

# ఎన్నికల నిర్వహణలో శిక్షణ ముఖ్యం

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 22**


మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల శాసనమండలి సభ్యుల ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడంలో అధికారులు, సిబ్బంది పొందుతున్న శిక్షణ ముఖ్యమైనదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడంలో అధికారులు, సిబ్బందికి ఇస్తున్న ముఖ్యమైనదని అన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తూ.చా. తప్పకుండా పాటించి ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ ఒక రోజు ముందు ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని తెలిపారు. జిల్లాలో పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 40 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 18 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రానికి 300 మీటర్ల వ్యాసార్థం పరిధిలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించి ఎలాంటి ప్రచార సంబంధిత అంశాలు ఉండకూడదని తెలిపారు. పోలింగ్ సమయంలో బ్యాలెట్ బ్యాక్సో ఉన్న స్లిప్పులు, రిజిస్టర్లో నమోదు చేసిన వివరాలలో ఎలాంటి బేధాలు ఉండకూడదని, ఓటర్లు, రిజిస్టర్లు, సంతకాలు, పరికరాల ఇతర అన్ని అంశాలలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ సమయంలో ఓటర్ల గోప్యతకు ప్రాముఖ్యత ఇవ్వాలని, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికలలో పోలింగ్ శాతం పెంపొందించాలని, ఎన్నికల ప్రక్రియపై పి.ఓ.లు, ఎ.పి.ఓ.లకు మాన్యువల్ అందించడం జరుగుతుందని, ఈ మాన్యువల్ ప్రకారంగా ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గం.ఎల నుండి సాయంత్రం 4 గం.ఎల వరకు జరుగనున్న పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సను పోలింగ్ కేంద్రం నుండి స్ట్రాంగ్ రూమ్కు, అక్కడి నుండి కరీంనగర్కు తరలించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలవుతున్న సందర్భంగా ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించినట్లయితే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ క్రింద చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# వెంటనే ఏపీలో రిపోర్ట్ చేయండి

- ఐపీఎస్ ఆఫీసర్లకు ఆదేశం




**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ( వెలుతురు)**

తెలంగాణలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ముగ్గురు ఐపీఎస్‌లకు కేంద్ర హోం శాఖ షాకిచ్చింది. ప్రస్తుతం ఉన్న పోస్టుల నుంచి రిలీవ్ చేస్తూ.. 24 గంటల్లోగా ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ ముగ్గురు ఐపీఎస్‌లు ఎవరంటే.. అంజనీ కుమార్, అభిలాష బిస్త్, అభిషేక్ మహంతి. ఈ ముగ్గురిని వెంటనే రిలీవ్ చేయాలని హోం శాఖ ఆదేశాలిచ్చింది. డీజీ అంజనీ కుమార్ ఏపీ క్యాడర్ ఐపీఎస్ అధికారిగా ఉన్నారు. ఆయన తెలంగాణ డీజీపీగా కూడా గతంలో పనిచేశారు. అభిషేక్ మహంతి ప్రస్తుతం కరీంనగర్ సీపీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అభిలాష బిస్త్ తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. అంజనీ కుమార్, అభిలాష బిస్త్ డీజీ ర్యాంక్‌లో ఉండగా, అభిషేక్ మహంతి ఎస్పీ ర్యాంక్‌లో కొనసాగుతున్నారు.ఈ ముగ్గురికి కేవలం 24 గంటల సమయం మాత్రమే ఇచ్చిన కేంద్ర హోం శాఖ వెంటనే ఏపీ ప్రభుత్వానికి రిపోర్ట్ చేయాలని ఆదేశాలిచ్చింది. అయితే ఈ ఆదేశాలపై ఐపీఎస్‌లు కొంత సమయం కావాలని కోరే అవకాశం ఉంది. మూడు నెలల క్రితం ముగ్గురు ఐఏఎస్ అధికారులను ఇలాగే బదిలీ చేసింది కేంద్ర ప్రభుత్వం. తాజాగా ఈ ముగ్గురు ఐపీఎస్‌లకు షాక్ ఇచ్చింది. తెలంగాణ ఏర్పాటైనప్పటి నుంచి వీళ్లు ఇక్కడే ఉన్నారు. రాష్ట్ర విభజన జరిగిన సమయంలో ఈ ముగ్గురిని కూడా కేంద్రం ఏపీకి అలాట్ చేసింది. కానీ, ఆ నిర్ణయాన్ని వీరు ముగ్గురు సవాల్ చేస్తూ క్యాట్‌ని ఆశ్రయించారు. అక్కడ వీరి అలాట్‌మెంట్‌కు సంబంధించిన వాదనలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.

# చికెన్ కోసం ఎగబడ్డ జనాలు


**గుంటూరు , ఫిబ్రవరి 22, ( వెలుతురు)**



గుంటూరులో ఉచితంగా చికెన్ పంపిణీ చేశారు పౌల్ట్రీ పరిశ్రమ నిర్వాహకులు.బర్డ్ ఫ్లూ వదంతుల తో పడిపోయిన చికెన్ అమ్మకాల ను తిరిగి పుంజుకునేలా చేసేందుకు సిద్ధమయ్యారు.నష్టాల పాలైన నేపథ్యంలో, పౌల్ట్రీ పరిశ్రమకు మద్దతుగా రంగంలోకి దిగి చికెన్ తినాలంటున్న ప్రజా ప్రతినిధులు ప్రచారం చేస్తున్నారు.ప్రజల్లో అవగా హన కల్పించే ప్రయత్నాలు చేస్తు న్నారు.. అందులో భాగంగా.. గుంటూరులోని స్వామి థియేటర్ ప్రాంగణంలో ప్రజలకు ఉచితంగా చికెన్, గుడ్ల వంటకాలను పంపిణీ చేశారు పౌల్ట్రీ పరిశ్రమ నిర్వాహకు లు.. ఉడికించిన చికెన్, గుడ్లు తినడం వల్ల ఎలాంటి సమస్యలు రావని వివరించారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, నసీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.. ఇక, చికెన్ వంటకాల కోసం ఆహార ప్రియులు భారీగా తరలివచ్చారు. ఊహించని విధంగా ప్రజలు తరలిరావడంతో నిర్వాహకులు గేట్లకు తాళం వేయాల్సిన పరిస్థితి వచ్చింది.

# భారీగా పెరిగిన ఎక్స్ చార్జీలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 ( వెలుతురు)**




భారత ఎక్స్ యూజర్లకు ప్రపంచ కుబేరుడు ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్ పెద్ద షాక్ ఇచ్చాడు. ఎక్స్ ప్రీమియం + సబ్‌స్క్రిప్షన్ ధరలను భారత్‌లో భారీగా పెంచేశాడు. ఈ పెంపుతో గతంలో ఉన్న ధరలకు ఈ ధరలు రెంట్టిపు కానున్నాయి. మరోవైపు ఇప్పటికే ఒకసారి ఎక్స్ ప్రీమియం + చార్జీలను పెంచారు. మూడు నెలల వ్యవధిలో రెండోసారి చార్జీలు పెంచేశారు. మస్క్ తీరుపై ఎక్స్ యూజర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రోక్3 ఏఐ విడుదల తర్వాత ఎక్స్ ప్రీమియం + సబ్‌స్క్రిప్షన్ చార్జీలు పెంచడం గమనార్హం.మస్క్‌కు చెందిన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్కు సంబంధించిన స్టార్టప్ సంస్థ ఎక్స్‌ఏఐ తాజాగా గ్రోక్3 సేవలను అందుబాటులోకి తెచ్చింది. ఇక ఈ ఎక్స్‌ఏఐని వినియోగించాలంటే ఎక్స్ ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని గ్రోక్3 ప్రారంభించిన సమయంలోనే మస్క్ వెల్లడించాడు. ఈ నేపథ్యంలో తాజాగా ప్రీమియ్ + సబ్‌స్క్రిప్షన్ ధరలు పెంచేశారు.ఇప్పటి వరకు ఇండియాలో ప్రీమియమ్ + సబ్‌స్క్రిప్షన్ ధర నెలకు రూ.1,750గా ఉంది. తాజా పెంపుతో అది రూ.3,470కి చేరింది. అంటే ఈ ప్లాన్ ధరలు దాదాపు రెట్టింపు పెరిగాయి. ఇక ఏడాది మొత్తానికి తీసుకునే ప్లాన్ ధరను రూ.18,300 నుంచి రూ.34,340కి పెంచింది. అంటే ఈ ప్లాన్ ధరలు దాదాపు రెట్టింపయ్యాయి. అయితే ట్విట్టర్ (Twitter) ను కొనుగోలు చేసిన ఎలాన్ మస్క్.. ఆ తర్వాత అందులో ఎన్నో సంచలన మార్పులు చేశారు. ఈ క్రమంలోనే ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన వెంటనే దానిపేరు ఎక్స్ గామార్చేశారు. తర్వాత ఎక్స్‌నుంచి ఆదాయం సమకూర్చుకునేందుకు 2020 అక్టోర్‌లోనే మొదటిసారి 6పీమియం + సబ్‌స్క్రిప్షన్‌ను ప్రవేశపెట్టారు. అయితే మొదట ప్రీమియం + ప్లాన్ ధర చాలా తక్కువగా నిర్ణయించారు. 2023 అక్టోబర్‌లో రూ.1,300గా ఉన్న ఎక్స్ ప్రీమియం + సబ్‌స్క్రిప్సన్ ధర.. ఆ తర్వాత 2024 డిసెంబర్‌లో రూ.1,750కి పెంచారు. తాజాగా మూడు నెలల వ్యవధిలోనే మరోమారు ప్లాన్ ధర పెంచారు. రూ.1,750 నుంచి ఒక్కసారి రూ.3,470కి పెంచడంతో యూజర్లపై భారం పడనుంది. అయితే ఎక్స్‌లో ఇతర ప్లాన్‌ల ధరలు మాత్రం పెంచకపోవడం ఊరటనిచ్చే అంశం. బేసిక్ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ ధర ప్రస్తుతం నెలకు రూ.244గా నిర్ణయించారు. ఇక ప్రీమియం + సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ ధర నెలకు రూ.650గా ఉంది. యాడ్-ఫ్రీ ఎక్స్‌పీరియన్స్, సుదీర్ఘ పదాలు రాసే అవకాశం ఈ ప్రీమియం ప్లాన్ల ధ్వారా ఎక్స్ యూజర్లకు లభిస్తుంది.

# ప్రభుత్వ పాఠశాలలలో పూర్తి సౌకర్యాలు కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 22**

ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ, గురుకుల పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్తో కలిసి జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్, వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి, అల్ప సంఖ్యాక వర్గాల శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ఆశ్రమ, గురుకుల పాఠశాలలు, కస్తూరిభా గాంధీ విద్యాలయాలు, వివిధ సంక్షేమశాఖ పరిధిలో కొనసాగుతున్న వసతి గృహాలలో విద్యార్థినీ, విద్యార్థుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలకు ధీటుగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల



సౌకర్యాలు కల్పించడంలో భాగంగావ ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, వంటశాలలు, భోజనశాలలు, మూత్రశాలలు, శౌచాలయాలు, ప్రహరీగోడ, అదనపు గదులు ఇతర అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గిరిజన సంక్షేమ, సాంఘిక సంక్షేమ, మైనార్టీ సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల పరిధిలోని పాఠశాలల్లో సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లాలోని నెన్నెల, కాసిపేట, హాజీపూర్, జన్నారం, తాండూర్ మండలాల గిరిజన విద్యార్థుల కొరకు ప్రధానమంత్రి జె.యు.జి.ఎ. పథకం క్రింద నూతన వసతిగృహ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్దం చేయాలని తెలిపారు. విద్యార్థుల సంక్షేమంపై వసతిగృహాల సంక్షేమ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని, వసతిగృహాలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైతే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సహకారం తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలల భవనాలకు ప్రహరీగోడ ఏర్పాటు చేసేందుకు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, భోదనేతర సిబ్బంది నిబంధనలు ఉల్లంఘించినట్లయితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం, జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, సాంఘిక సంక్షేమశాఖ అధికారి నాగేశ్వర్రావు, ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు చేరుకున్న ఎం.ఎల్.సి. ఎన్నికల సామాగ్రి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 22**

మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల సంబంధిత సామాగ్రి జిల్లాకు చేరుకుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాకు చేరుకున్న ఎన్నికల సామాగ్రిని జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో రక్షణ చర్యల మధ్య భద్రపరిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని





తెలిపారు. ఈ క్రమంలో ఎన్నికల నిర్వహణలో భాగంగా ఛాలెంజ్ ఓట్ల పేపర్లు, ఫారాలు 7బి, 14, 14ఎ, 15, బ్యాలెట్ పేపర్ అకౌంట్ ఫారం -16, బ్యాలెట్ బ్యాక్సు, బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ అధికారులు, పోలింగ్ ఏజెంట్లకు అందించే గుర్తింపు కార్డులు, బ్యాలెట్ పేపర్స్ కౌంటర్ ఫైల్స్, పేపర్ సీల్స్, మెటల్ సీల్స్, ఫర్నీచర్, ఇంకు బాటిళ్లు, సీలింగ్ వాక్స్, గన్నీ సంచులతో పాటు ఇతర ఎన్నికల సంబంధిత సామాగ్రి జిల్లాకు చేరుకుందని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులు, సిబ్బందికి పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్రావు, హరికృష్ణ, వివిధ మండలాల తహశిల్దార్లు కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజేశ్వర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కె.వై.ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంతు పట్టని దళపతి వ్యూహం

## ఆత్మ స్తుతి, పరనింద

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ( వెలుతురు)**

నెలల లాంగ్ రెస్ట్ తర్వాత గులాబీ బాస్ జనంలోకి వచ్చారు. పార్టీ ఆఫీస్ లో మీటింగ్ పెట్టారు. ఇంత చేసి భవిష్యత్ పై దిశానిర్దేశం చేస్తారని చాలా మంది గులాబీ లీడర్లు అనుకున్నారు. కానీ కేసీఆర్ మాత్రం తెలంగాణ ఉద్యమ చరిత్ర - బీఆర్ఎస్ పాత్రపై గంటలు గంటలు మాట్లాడారు. మళ్లీ సెంటిమెంట్ రగిల్చి లాభపడే ఉద్దేశమే తప్ప.. భవిష్యత్ లో ఏం చేద్దాం.. ఎలా ముందుకెళ్దాం అన్న పాయింట్లు లేకుండా పోయాయన్న వాదన వినిపిస్తోంది. ఆత్మ స్తుతి, పరనింద ఇదేనా గులాబీ బాస్ కొత్త సందేశం?మరోసారి తెలంగాణ ఉద్యమ చరిత్ర, అందులో కేసీఆర్ పాత్ర, సెంటిమెంట్ చుట్టూనే మ్యాటర్ మొత్తం తిప్పారు. పార్టీ నేతలతో మాట్లాడిన స్పీచ్ లో ఎక్కువ దానికే కేటాయించారు. ఎక్కడైనా చేసిన పని గెలిపిస్తుంది. నిలబెడుతుంది. ఇంకా ఎన్నాళ్లు సెంటిమెంట్ ను పట్టుకుంటారన్న విమర్శలను ప్రత్యర్థులు వినిపిస్తున్నారు. ఇంత చేసి గత పదేళ్లలో ఉద్యమకారులకు కేసీఆర్ ఏపాటి గౌరవం ఇచ్చారన్న ప్రశ్నలు వచ్చి పడుతున్నాయ్.రాకరాక జనంలోకి వచ్చి పార్టీని ఎలా జనంలోకి తీసుకెళ్లాలన్న విషయంపై దిశానిర్దేశం చేసుకోవాలి. కానీ విస్తృతస్థాయి మీటింగ్ లో అలా జరగలేదు. ఏదో అనుకుని ఇంకేదో చెప్పారా.. అన్న టాక్ ఇంటర్నల్ గా నడుస్తోంది. తమ పాలన భేష్, కాంగ్రెస్ పాలన బేకార్ అన్నట్లుగా మాట్లాడారు. అన్ని రంగాలు పడకేశాయన్నారు. అన్ని వర్గాల వారు రోడ్డున పడ్డారన్నారు. ప్రతిపక్ష నేతగా ఇవన్నీ రొటీన్ డైలాగ్సే. అయితే కొంత వరకైనా కనెక్ట్ అయ్యేలా ఉండాలి కదా అన్న పాయింట్ ను ప్రత్యర్థులు వినిపిస్తున్నారు.బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు ఏ పొజిషన్ లో ఉంది. అన్నది కేసీఆర్ చూసుకోవడం లేదా అన్న పాయింట్ కూడా చర్చకు వస్తోంది. నడిపించే నాయకుడు జనానికి దూరంగా.. ఉంటే నష్టం ఎవరికి అన్నది కూడా ఆలోచించడం లేదా అంటున్నారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి వచ్చి.. ప్రభుత్వం ఏవైనా తప్పులు చేస్తే నిలదీయడం, ఎండగట్టడం, సలహాలు ఇవ్వడం వంటివి కూడా చేయకపోతే ఎలా అన్న పాయింట్ కూడా తెరపైకి వస్తోంది. అంతెందుకు కులగణనలో పాల్గొనకుండా తిరిగి ఆ సర్వేపైనే విమర్శలు చేయడం.. ఇవన్నీ జనం అబ్జర్వ్ చేసే అంశాలే.అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం తర్వాత బీఆర్ఎస్ పార్టీ గ్రాఫ్ మరింతగా పడిపోయింది. తమకు తెలంగాణలో తిరుగే లేదు అనుకున్న గులాబీ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన సీట్లు సున్నా. ఇది ఎవరూ ఊహించలేదు. అయితే రాష్ట్రంలోనే ఓడారు.. ఇక ఎంపీ సీట్లు గెలిపించడం ఎందుకని జనం దూరం పెట్టేశారు. ఇప్పుడు ఏకంగా ఆదిలాబాద్-నిజామాబాద్-కరీంనగర్-మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి వరుసగా పోటీ పెట్టకపోవడం కూడా వేరే సిగ్నల్స్ ను పార్టీ శ్రేణుల్లోకి, జనంలోకి తీసుకెళ్తోందిఅంతెందుకు ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పరిధిలోనే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇలా సొంతంగా ప్రాతినిధ్యం వహించే చోట కూడా అభ్యర్థిని పెట్టి తమ స్టామినా ఏ పొజిషన్ లో ఉందో చూసుకోవాల్సిన టైంలో అస్త్ర సన్యాసం ఏంటన్న ప్రశ్నలకు కూడా తాజా మీటింగ్ లో



జవాబు రాకుండా పోయింది. బీఆర్ఎస్ టిక్కెట్ వస్తుందని నమ్ముకున్న రవీందర్ సింగ్ లాంటి లీడర్లు.. ఇండిపెండెంట్ గా నామినేషన్లు వేసుకున్నారు. ఇదేనా గులాబీ బాస్ తమ లీడర్లు, క్యాడర్ కు ఇచ్చుకునే సందేశం?సో తిరిగి పుంజుకున్నాం.. జనంలోనే ఉన్నాం.. అని చెప్పుకోవాల్సిన పోటీలో దూరం ఉండడం గులాబీ పార్టీకి చాలా నష్టం చేసే అంశం. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఫాంహౌజ్ సీఎం అన్న ప్రచారం జరిగి అది ఓటమికి దారి తీసింది. ఇప్పుడు కూడా పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అధ్యక్షుడిగా ముందుండి నడపాల్సిన టైంలో ఏకంగా 7 నెలల గ్యాప్ తర్వాత ఫాంహౌజ్ నుంచి బయటకు వచ్చారు. ఇలా జరిగితే క్యాడర్ లో జోష్ పెరిగేదెలా.. లీడర్లలో ఉత్సాహం వచ్చేదెలా అన్నది గులాబీ పార్టీలో ఇంటర్నల్ గా జరుగుతున్న డిబేట్. పనిలో పనిగా కాంగ్రెస్ నేతలు కూడా కేసీఆర్ సీజనల్ పొలిటీషియన్ అంటూ, ఆయన ఫాంహౌజ్ లో పర్మినెంట్ గా రెస్ట్ తీసుకుంటేనే బెటర్ అని కౌంటర్లు కూడా ఇస్తున్నారు.అయిపోయిందనుకున్న పార్టీలు లేచాయి. లేచిన పార్టీలు పడిపోయిన సందర్భాలు చరిత్రలో ఉన్నాయి. అయితే తెలంగాణలో మాత్రం బీఆర్ఎస్ స్పేస్ ను బీజేపీ క్రమంగా ఆక్రమిస్తూ వస్తోంది. ఇది ఆ పార్టీకి అన్నిటికంటే పెద్ద సవాల్. అలాంటి విషయాలపై దిశానిర్దేశాలు లేకుండా పోవడమే పెద్ద మైనస్ అన్న టాక్ ఆ పార్టీలోనే వినిపిస్తోంది.కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 ఎంపీ సీట్లున్నా నిధులు తేలేదన్నారు కేసీఆర్. మరి అదే అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ ఎన్నిసార్లు ఢిల్లీ వెళ్లి.. ఎన్నిసార్లు ప్రధానిని కలిశారన్న పాయింట్ వినిపిస్తోంది. అటు కృష్ణా జలాలను కాపాడుకోవడం తెలియట్లేదన్నారు. మరి బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సంగమేశ్వరం పనులు జరుగుతుంటే ఏం చేశారన్న ప్రశ్న తెరపైకి వస్తోంది. ఎమ్మెల్యేలు పార్టీ మారిన చోట్ల బైపోల్స్ రావడం ఖాయమే అంటున్నారు కేసీఆర్. బైపోల్స్ కు పోటీ చేసే ఉత్సాహం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో లేదా.. ధైర్యం చాలట్లేదా.. గతంలో బలం ఉన్నా ప్రత్యర్థి పార్టీల నుంచి ఎమ్మెల్యేలను ఎందుకు లాగేశారన్న ప్రశ్నలకు జవాబులు లేవు.పార్టీ పని అయిపోయిందని సొంత పార్టీ వాళ్లే ప్రచారం చేయడంతోనే పది మంది ఎమ్మెల్యేలు వెళ్లిపోయారని కేసీఆర్ మీటింగ్ లో అన్నారు. కానీ అక్కడ జరిగింది నిజంగా అదే ఫ్యాక్టరా.. అంటే కాదన్న జవాబు వస్తోంది. మరోవైపు కేసీఆర్ పవర్ లో ఉన్నప్పుడు కేంద్రంతో అంటీ ముట్టనట్లు ఉండడం, ప్రధాని మోడీ రాష్ట్రానికి వచ్చినా కనీసం వెళ్లి కలవకపోవడం, అలక పాన్పు ఎక్కడం, ఎడమొహం పెడమొహం అన్నట్లుగా డీల్ చేయడం ఇవన్నీ జరిగాయి. కేంద్రంతో గట్టిగా కొట్లాడలేదు.. అడగాల్సినవి అడగలేదు. ఫాలోఅప్ చేయాల్సినవి చేయలేదు.. మరి వచ్చేవి ఎలా వస్తాయన్న ప్రశ్నలకు జవాబు లేకుండా పోయింది.ఇంత చేసి తాజా విస్తృతస్థాయి మీటింగ్ లో గులాబీ బాస్ బీజేపీపై ఒక్క మాట కూడా మాట్లాడలేదంటున్నారు. ఇంతకు ముందు కూడా బీజేపీని పెద్దగా టార్గెట్ చేయడం లేదు. బీజేపీ ఇప్పుడు బీఆర్ఎస్ కు డేంజర్ గా మారింది. బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ బీజేపీకే వెళ్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లోనే ఇది క్లారిఫై అయింది.

అలాంటప్పుడు బీజేపీ విషయంలో సాఫ్ట్ గా ఉంటే ఇంకా సమస్యలు ఎదురవుతాయి. కానీ కేసీఆర్ మాత్రం బీజేపీని టార్గెట్ చేసే పరిస్థితిలో కూడా లేరంటున్నారు. అంతెందుకు ఉత్తర తెలంగాణ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ పెట్టకుండా బీజేపీకి పరోక్షంగా సపోర్ట్ ఇస్తున్నారన్నది కాంగ్రెస్ నేతల విమర్శ. ఇలా ఎన్ని కౌంటర్లు పడ్డా.., మాట మాత్రం మాట్లాడడం లేదు. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో వరుస ఓటములతో పార్టీ లీడర్స్, క్యాడర్ అంతా నైరాశ్యంలో ఉండడంతోనే ఎమ్మెల్సీకి పోటీ పెట్టడం లేదని ఓవైపు గులాబీ లీడర్లు చెబుతుంటే.. ఉప ఎన్నికలకు రెడీ అవ్వాలని, స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదామని కేసీఆర్ ఎలా చెబుతారన్న ప్రశ్నలకు మాత్రం జవాబు ఇవ్వలేని పరిస్థితి.పరిస్థితి చూస్తుంటే.. పోటీ చేయకపోయినా పర్వాలేదు.. ఓడినా పర్వాలేదు.. కానీ అధికార పార్టీ మాత్రం గెలవొద్దు ఇప్పుడు గులాబీ నాయకత్వం ఇదే కాన్సెప్ట్ తో పని చేస్తోందా అన్న డౌట్లు కూడా వస్తున్నాయి. సో ఫైనల్ గా కేసీఆర్ రాజకీయ వ్యూహాలను తక్కువ అంచనా వేయడానికి లేదు. అలాగని సీరియస్ గా తీసుకోవాల్సిన పని కూడా లేదన్నది ప్రత్యర్థుల మాటే. ఎందుకంటే ఆ వ్యూహాలకు కాలం చెల్లిపోయిందంటున్నారు. ఎన్ని చేసినా కథ మారదని గుర్తు చేస్తున్నారు. అయినా ఆశ ఉంటుంది కదా.

## జిల్లాలో యథేచ్ఛగా ఇసుక దోపిడీ

**నిజామాబాద్ ,ఫిబ్రవరి22( వెలుతురు):**
జిల్లాలో యాదేశచ్ఛగా ఇసుకు అక్రమ రవాణాకు గురవుతోంది. అనుమతుల పేరిట అక్రమ రవాణా సాగుతోంది. ఏరుగట్ల మండలం బట్టాపూర్ వద్ద పెద్ద వాగులో ఇసుక జాతర జరుగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా జేసిబిల తో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. సీఎం రేవంత్ ఆదేశాలు భే ఖాతర్ అయ్యాయి. 30 వే బిల్లులతో 3 వందల ట్రాక్టర్ల ఇసుక తరలింపు జరిగినట్లు సమాచారం.

## ఘనంగా గోమాత పుట్టిన రోజు

**నల్గొండ ,ఫిబ్రవరి22( వెలుతురు):**
నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి (మం) చిన్న నారాయణపురంలో గోమాత పట్ల భక్తి భావం చాటుకున్నరొకరు.గోమాత పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కటింగ్ కార్యక్రమం తోనే సరిపెట్టలేదు.వేడుకలకు ఊరందరినీ ఆహ్వానించాడు.కుటుంబ సభ్యుల ఫంక్షన్ మాదిరిగా తీరొక్క రుచులతో భోజనం వడ్డించి సంబరం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు... గ్రామానికి చెందిన సైదాచారి, ఓ రైతు వద్ద నెల రోజుల వయసు గల గోమాత ను తెచ్చుకుని పెంచుకుంటున్నాడు.దానికి ముద్దుగా గౌరీ అని పేరు పెట్టాడు.ఇంట్లోకి గోమాత ఎంట్రి తన జీవితాన్ని మార్చేసిందంటున్నారు సైదాచారి.ఇంట్లో సిరి సంపదలతో పాటు,ఆశీర్వచనం తీసుకుని బయటికి వెళితే అనుకున్న పని సక్సెస్ అవుతుందని చెబుతున్నారు.అందుకే గోవును కుటుంబ సభ్యుల్లో ఒకరిలా కంటికి రెప్పలా కాపాడుకుంటున్నానని గర్వంగా చెబుకుంటున్నారు. అందుకే బర్త్ డే వేడుకలను గ్రాండ్ గా నిర్వహించుకున్నానని సైదాచారి అంటున్నారు.ఇక ఈ వేడుకలకు వచ్చిన వారంతా గోమాత ను దీవించి,పూజించి ఆశీర్వచనం కూడా తీసుకున్నారు.

## హెూమో సెక్స్ వద్దన్నాడని హత్య

**సిద్దిపేట ,ఫిబ్రవరి22( వెలుతురు):**
సిద్ధిపేటలో ఈ నెల 19న జరిగిన హత్యకేసుని పోలీసులు ఛేదించారు. హెూమో సెక్స్ కి సహకరించలేదని స్నేహితుడిని నిందితుడు కొట్టి చంపినట్లు గుర్తించారు. శ్రీనివాస్(40), రాజు ఇద్దరు స్నేహితులు. గత కొంతకాలంగా రాజు భార్యతో గొడవల కారణంగా ఒంటరిగా ఉంటున్నాడు. ఈ నెల 19న నర్సాపూర్ చౌరస్తాలోని ఓ బిల్డింగ్ లో శ్రీనివాస్ కి రాజు మద్యం తాగించాడు. శ్రీనివాస్ మద్యం మత్తులోకి జారుకోగానే హెూమో సెక్స్ కి ప్రయత్నించాడు. శ్రీనివాస్ కి మెలుకువ వచ్చి ప్రతిఘటించడంతో కర్రతో కొట్టి చంపివేసాడు.


## యాదాద్రిలో కొనసాగుతున్న మహా కుంభాభిషేకం

**యాదాద్రి ,ఫిబ్రవరి22( వెలుతురు):**
యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి స్వర్ణ విమాన రాజగోపురం మహా కుంభాభిషేకం మూడో రోజు పూజలు నిర్వహించడం జరిగింది యాగశాలలో స్వామివారి అమ్మవారి ఉత్సవ మూర్తులను ప్రతిష్టించి యజ్ఞాతి హెూమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రుత్వికులను ఆహ్వానించడం జరిగింది. 23వ తేదీన ఉదయం 10:30 నుండి మహా కుంభాభిషేకం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు.

# అమరావతి నిర్మాణ పనులకు ముమూర్తం ఖరారు

- మార్చి 15నుంచి ప్రారంభం అవుతాయని వెల్లడి
- 30వేల మంది కార్మికులతో శరవేగంగా నిర్మాణ పనులు

**అమరావతి ,ఫిబ్రవరి22( వెలుతురు):**



రాజధాని అమరావతి పనుల ప్రారంభానికి ప్రభుత్వం ముహూర్తం నిర్ణయించింది. ఎప్పుడెప్పుడు ప్రారంభమవుతాయా అని ఎదురుచూస్తున్న వేళ కీలక సమాచారం వచ్చేసింది. మార్చి 15 నుంచి రాజధాని పనులు ప్రారంభంకానున్నట్లు వెల్లడించింది. . ఏప్రిల్ మొదటి వారం నుంచి అమరావతిలో 30 వేల మంది కార్మికులు పనులు చేస్తారని అధికారులు చెబుతున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో టెండర్ల ఖరారు ఆలస్యం అయ్యింది. టెండర్లు పిలుచుకోవచ్చు కానీ ఖరారు చేయవద్దని ఈసీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు దాదాపు 62 పనులకు సీఆర్డీఎ, ఏడీసీ టెండర్లను పిలిచింది. సుమారు 40 వేల కోట్ల విలువైన పనులకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. మరో 11 పనులకు త్వరలో టెండర్లు పిలువనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని అమరావతి నిర్మాణాన్ని ప్రాధాన్య ప్రాజెక్టు తీసుకుంది. అందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణ స్వయంగా అమరావతి ప్రాంతాల్లో పర్యటించి అక్కడ నిలిచిపోయిన పనులను పరిశీలించారు. తరువాత చెన్నై ఐఐటీ, హైదరాబాద్ ఐఐటీలకు చెందిన నిపుణుల బృందం అమరావతి ప్రాంతాన్ని సందర్శించారు. అమరావతిలో సెక్రటేరియెట్, అసెంబ్లీ వంటి ఐకానిక్ భవనాల పటిష్టతపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేశారు. ఇక్కడ నిర్మాణాలకు ఎలాంటి డోకా లేదంటూ ఐఐటీ బృందం నివేదిక ఇచ్చింది. లాగే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్స్, ఐఏఎస్, ఐపీఎస్ భవనాలు పటిష్టంగా ఉన్నాయని రిపోర్ట్ ఇచ్చారు. దాదాపు 40 వేల కోట్లకు సంబంధించి 62 పనులపై మార్చి 15 నుంచే శ్రీకారం చుట్టనున్నారు. మిగిలిన 11 పనులకు త్వరలో టెడర్లను పూర్తి చేసి రెండున్నరేళ్లలో అమరావతి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే అమరావతిలో పేరుకుపోయిన జంగిల్ క్లియరెన్స్‌ను పూర్తిస్థాయిలో తొలగించేశారు. దీంతో నిర్మాణాలకు ఎలాంటి ఆటంకం లేకుండా శరవేగంగా పనులు ముందుకు సాగుతాయనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

## కన్నవారిని విస్మరించే కారుణ్య ఉద్యోగులు జాగ్రత్త..

- సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్

**జగిత్యాల ,ఫిబ్రవరి22( వెలుతురు):**
కన్న తల్లి,దండ్రులను పోషించక నిరాధరిస్తున్న అనారోగ్య కారుణ్య నియామక పథకం కింద నియామకమైన కారుణ్య నియామక ఉద్యోగులైన కొడుకులు ,కూతుర్లు అనారోగ్య కారుణ్య నియామక పథకం రూల్స్ ప్రకారం సస్పెన్షన్ లేదా ఆ ఉద్యోగం నుంచి తొలగించ బడుతారని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ హెచ్చరించారు..శనివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం లో జిల్లాలోని కథలాపూర్, జగిత్యాల మండలాలకు చెందిన ఇద్దరు అనారోగ్య కారుణ్య నియామక ఉద్యోగులు వారి తల్లిదండ్రులను పోషించక పోవడంతో ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థన పై ఆ ఉద్యోగులను పిలిపించిన హరి ఆశోక్ కుమార్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కౌన్సెలింగ్ కేంద్రంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. వారికి అనారోగ్య కారుణ్య నియామక పథకం రూల్స్ పై, వయోవృద్ధుల చట్టంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ అనారోగ్యంతో వారి తల్లిదండ్రులు తమ కొడుకులకు,కూతుర్లకు అనారోగ్య కారుణ్య నియామక పథకం కింద తమ స్థానంలో ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తే ఆ తల్లిదండ్రులను జీవితాంతం ఆ ఉద్యోగం పొందిన వారు పోషించాల్సి ఉంటుందని,నిరదరిస్తే సంబంధించిన జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే వారిని సస్పెండ్ ,ఉద్యోగం నుంచి తొలగించే అధికారం అనారోగ్య కారుణ్య నియామక పథకం రూల్స్ లో ఉందన్నారు. కౌన్సెలింగ్ కు స్పందించిన ఆ ఉద్యోగులు స్టాంపు పేపర్ పై తమ తల్లిదండ్రులను ఏ లోటు లేకుండా చూసుకుంటామని ఒప్పంద పత్రం రాసిచ్చారు. ఆ తల్లిదండ్రులు హరి ఆశోక్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కౌన్సెలింగ్ లో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కౌన్సెలింగ్ ప్రతినిధులు పబ్బా శివానందం,జీ.రాజ్ మోహన్,వెల్మల ప్రకాష్ రావు,పి.హన్మంత్ రెడ్డి,విఠల్ లు పాల్గొన్నారు.

# మళ్లా తెలంగాణ సెంటిమెంట్...


**హైదరాబాద్, ఫిబ్రవరి 22( వెలుతురు)**
రాజకీయాల్లో నేతల ప్రతీ మాటకు ఓ లెక్క ఉంటుంది. కొద్ది మంది తమ మాటల ద్వారా ప్రజల్ని తమ వైపు తిప్పుకుంటారు. మరి కొద్ది మంది నేతలు తమ మాటల ద్వారా ప్రత్యర్థి నేతలను, పార్టీలను ఢిపెన్స్‌లోకి నెడతారు. మరి కొద్ది మంది నేతలు మాట జారి వివాదస్పదమై సెల్ఫ్ డిఫెన్స్‌లోకి జారుకుంటారు. అలాంటి వ్యాఖ్యలతో పార్టీకి, ప్రజలకు ఓ సంకేతాన్ని పంపుతారు ఇంకొందరు. ఇదంతా ఎందుకంటే రాజకీయ నేతలకు ప్రధాన ఆయుధం వారి మాటలే. బుధవారం తెలంగాణ భవన్‌లో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు చర్చాంశనీయమయ్యాయి. ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణలో పాగా వేసేందుకు ప్రయత్నిస్తున్నారు అని కేసీఆర్ వాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు కాకతాళీయంగా చేసినవి కాదన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. చాలా ఆచితూచి ప్రయోగించిన పాత అస్త్రంగా కేసీఆర్ రాజకీయాలన్ని దగ్గరి నుంచి చూస్తోన్న విశ్లేషకులు చెబుతున్నారు. విస్తృత స్థాయి సమావేశంలో కేసీఆర్ చంద్రబాబు పాలన నాటి రోజులను గుర్తు చేశారు. కరెంటు కోతలు, కరెంటు ఛార్జీల పెంపు, ఉద్యమం నాటి పరిస్థితులను చెప్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే తాను తెలంగాణ ఉద్యమాన్ని ఎత్తుకోవాల్సి వచ్చింది, కనీసం తన పార్టీకి కార్యాలయం దొరకనీయకుండా చంద్రబాబు చేశారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జల దృశ్యంలో తన ఇంటినే కార్యాలయంగా ఇస్తే దాన్ని చంద్రబాబు కూల్చివేశారని చెప్పుకొచ్చారు. ఈ వ్యాఖ్యల ద్వారా తెలంగాణ ప్రాంతానికి చంద్రబాబు ప్రధాన శత్రువు అని చెప్పే ప్రయత్నం చేశారు కేసీఆర్. చంద్రబాబు అడుగుపెడితే అవే పరిస్థితులు పునరావృతం అవుతాయని హెచ్చరికను పార్టీ శ్రేణులకు, ప్రజలకు పంపే ప్రయత్నం చేశారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన తొలి శాసన సభ ఎన్నికల్లోను కేసీఆర్ ప్రధాన ప్రచారాస్త్రం చంద్రబాబే. తెలంగాణను అడ్డుకున్న



వ్యక్తిగా చంద్రబాబును ఆ ఎన్నికల్లో కేసీఆర్ చిత్రీకరించారు. తెలంగాణను అడ్డుకునేందుకు టీడీపీ ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించిన చంద్రబాబు తిరిగి తెలంగాణ రాజకీయాల్లోకి ఎలా రానిద్దామంటూ ప్రతీ సభలో కేసీఆర్ ప్రజలను ప్రశ్నించారు. ఈ ప్రచారం ప్రజల్లోనీ తీవ్ర చర్చ రెకెత్తించింది. కేసీఆర్ ఎత్తుగడ ఫలించింది. ఆ ఎన్నికల్లో గులాబీ పార్టీ మెజార్టీ స్థానాలు గెల్చుకోని అధికారంలోకి వచ్చింది.2018లో కూడా చంద్రబాబును టార్గెట్ చేస్తూ ప్రచారం చేశారు. ఆయన టార్గెట్‌గానే కేసీఆర్ ప్రతి సభలో విమర్శలు చేశారు. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకొని తెలంగాణపై పెత్తనం చేయడానికి వస్తున్నారని తీవ్ర స్థాయిలో సెంటిమెంట్ రగిల్చారు. అప్పుడు కూడా చంద్రాస్త్రంతోనే కేసీఆర్ పవర్‌లోకి వచ్చారు. అధికారం కోల్పోయి ఏడాదిన్నర అవుతున్న టైంలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం వేదికగా కేసీఆర్ చంద్రబాబు అస్త్రాన్ని బయటకు తీశారు. తిరిగి ఎన్డీఏ పేరుతో చంద్రబాబు తెలంగాణలో రాజకీయాలు చేయనున్నారని ఇది తెలంగాణ ప్రాంతానికి నష్టం చేస్తోందని చెప్పేందుకు కేసీఆర్ విమర్శలు చేశారు. ఓవైపు చంద్రబాబు ఏపీ సీఎంగా ఉంటూ, తెలంగాణలో రాజకీయాల్లో కూడా అడుగుపెడితే తెలంగాణాకు అన్యాయం, ఏపీకి లాభం జరుగుతుందన్న లాజిక్‌ను వాడే ప్రయత్నం చేస్తున్నారు కేసీఆర్.ఎన్డీఏలో చక్రం తిప్పే పరిస్థితుల్లో ఉన్న చంద్రబాబు, తెలంగాణలోకి రానిస్తే కేంద్రం నుంచి వచ్చేవి రాకుండా అడ్డుపడే అవకాశం ఉంటుందని, గోదావరి, కృష్ణా జలాలను తరలించుకునే అవకాశం ఉందని అందుకే కేసీఆర్ ఈ వాఖ్యలు చేసినట్లు గులాబీ ముఖ్య నేతలు చెబుతున్నారు. చంద్రబాబు శిష్యుడైన రేవంత్ రెడ్డి ఇక్కడ సీఎంగా ఉండటంతో చంద్రబాబుకు అడ్డు లేకుండా పోతుందని అందుకే కేసీఆర్ ముందు చూపుతో చేసిన వ్యాఖ్యలగా బీఆర్ఎస్ నేతలు విశ్లేషిస్తున్నారు. ఎన్డీఏ పేరుతో తెలంగాణలోకి చంద్రబాబు రాకుండా చేసే ప్రచారం కేసీఆర్ చేపట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రచారంతో తెలంగాణ ప్రజల్లో మరోసారి సెంటిమెంట్ రేకెత్తించవచ్చన్నది ఆయన వ్యూహంగా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. 2014, 2018లో మెజార్టీ స్థానాలు బీఆర్ఎస్ గెలవడానికి కారణం తెలంగాణలో చంద్రబాబు ప్రచారం చేయడమే అన్న విశ్లేషణలు ఉన్నాయి. మళ్లీ ఇప్పుడు చంద్రబాబు తెలంగాణలో తిరిగితే అది కేసీఆర్‌కు ప్లస్ అవుతుందని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. ఇదే జరిగితే మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అది కేసీఆర్‌కు సెంటిమెంట్ అస్త్రంగా మారనుందని అంటున్నారు. ఇదే వ్యూహంతో కేసీఆర్ చాలా ఆలోచించే ఈ వ్యాఖ్యలు చేసినట్లు చెబుతున్నారు.

# హైడ్రాకు మరిన్ని పవర్ పోలీస్ స్టేషన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (వెలుతురు)**
హైడ్రా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. హైడ్రా పేరు వింటేనే అక్రమదారులు భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే హైడ్రాకు ప్రభుత్వం రోజురోజుకీ మరింత బలాన్ని చేకూరుస్తోంది. ఆర్థికంగా ప్రభుత్వం ఫుల్ సపోర్టు చేస్తోంది. గతంలో హైడ్రాకు పోలీస్ స్టేషన్ కూడా అందుబాటులోకి రానుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. పోలీస్ స్టేషన్ ఏర్పాటు అయ్యాక హైడ్రాకు మరింత బలం చేకూరనుంది.మార్చి మొదటి వారంలో హైడ్రా పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రానుంది. ఇప్పటికే హైడ్రా పోలీస్ స్టేషన్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. పోలీస్ స్టేషన్ కు సంబంధించిన అన్ని రకాల పనులు ఫిబ్రవరి చివరి వారంలోగా పూర్తి చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. దీంతో పోలీస్ స్టేషన్ లో కావాల్సిన సిబ్బంది గురించి కమిషనర్ ప్రభుత్వానికి లేఖ రాశారు. కావాల్సిన సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.హైడ్రాకు ఒక పోలీస్ స్టేషనే కాక వెబ్ సైట్, మొబైల్ యాప్ కూడా అందుబాటులోకి




రానున్నాయి. హైడ్రాకు సంబంధించిన వెబ్ సైట్ , మొబైల్ యాప్ కూడా రూపొందించేందుకు ఇప్పటికే అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే వీటికి సంబంధించిన పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయి. మొబైల్ యాప్ లో చెరువులు, కుంటలు, ఎఫ్టీఎల్, బఫర్ జోన్ ల వివరాలను తెలియజేయనున్నారు. దీంతో భాగ్యనగర వాసులకు ఎలాంటి స్థలం కొనాలో ఈజీగా తెలుసుకోవచ్చు. ఎక్కడ ల్యాండ్ కొనకూడదో తెలుసుకోవచ్చు. హైడ్రా పోలీస్ స్టేషన్, వెబ్ సైట్, యాప్ సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాలని నిర్ణయించారు. మార్చి ఫస్ట్ వీక్ లో ఈ మూడు అందుబాటులోకి రానున్నట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు.హైడ్రా ప్రధాన కార్యాలయానికి పైగా ప్యాలెస్ ను కేటాయించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ భవంతికి సంబంధించిన మరమ్మతులను హెచ్ఎండీఏ చేపడుతోంది. పైగా ప్యాలెస్ భవనానికి పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చింది. అయితే, ఈ మరమ్మతుల పనులు అన్నీ పూర్తి కావడానికి సంవత్సర కాలం పట్టే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. అలాగే రీజనల్ ఆఫీసులను కూడా ఏర్పాటు చేయనున్నారు.భాగ్యనగరానికి సంబంధించిన రీజినల్ కార్యాలయాన్ని బుద్ధ భవన్ లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాచకొండకు సంబంధించిన రీజనల్ కార్యాలయాన్ని తార్నాకలోని పాత హెచ్ఎండీఏ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్నారు. సైబరాబాద్ కు సంబంధించిన రీజనల్ కార్యాలయాన్ని నానక్ రాం గూడలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (HGCL) లో ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే వీటి పనులు ప్రారంభమయ్యాయి. ఈ విధంగా రీజనల్ కార్యాలయాలు: హైదరాబాద్ – బుద్ధభవన్ రాచకొండ– తార్నాక ఓల్డ్ హెచ్ఎండీఏ ఆఫీస్ సైబరాబాద్ – నానాక్ రాం గూడ (హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్).

# లగడపాటి దారిలో కేశినేని నాని- కాకపోతే చిన్న ట్విస్ట్

**విజయవాడ, ఫిబ్రవరి 22 (వెలుతురు)**
బెజవాడలో రాజకీయ నేతలు ఓడిపోతే రాజకీయాలకు దూరమైనట్టేనా? కాంగ్రెస్ మాజీ ఎంపీ లగడపాటి దారిలోనే కేశినేని నాని నడుస్తున్నారా? కేశినేని నాని కామెంట్స్ వెనుక అసలేం జరుగుతోంది? నాని చూపంతా కమలంపై పడిందా? పదవి లేకపోయినా.. ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎందుకన్నారు? ఇదే చర్చ ఏపీ రాజకీయాల్లో సాగుతోంది.విజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని తిరిగి రాజకీయాల్లో యాక్టివ్ అవుతున్నట్లు కనిపిస్తోంది. విజయవాడ పార్లమెంట్ సెగ్మెంట్‌లో తిరువూరు, నందిగామ, మైలవరం ప్రాంతాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల కోసం ఇప్పటి నుంచే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకున్నట్లు ఓ టాక్ నడుస్తోంది. తాను బరిలోకి దిగుతానని సన్నిహితుల వద్ద ఆయన చెప్పినట్టు ఓ ఫీలర్ బెదవాడ పొలిటికల్ సర్కిల్స్ లో హంగామా చేస్తోంది. ఆయన ఏ పార్టీ వైపు వెళ్తారు అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.చిరంజీవి పెట్టిన ప్రజారాజ్యం పార్టీతో రాజకీయాల్లోకి వచ్చారు కేశినేని నాని. కొద్దిరోజుల తర్వాత ఆ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. కొత్త పార్టీ కంటే పాత పార్టీలే బెటరని భావించారు. ఆ తర్వాత టీడీపీలోకి ఎంట్రీ ఇచ్చారు. 2014, 19 ఎన్నికల్లో టీడీపీ నుంచి ఎంపీగా గెలిచారు. తన జిల్లాకు చెయాల్సిన పనులు చేపట్టారు. కాకపోతే రెండుసార్లు ఎంపీగా గెలవడంతో తనకు తిరుగులేదని భావించారు. ఆ తర్వాత పార్టీకి వ్యతిరేకంగా గళం వినిపించారు. గత ఎన్నికల ముందు వైసీపీ తీర్థం పుచ్చుకున్న ఆయన, తన తమ్ముడు శివనాథ్ చేతిలో ఓటమి పాలయ్యారు. ఆనాటి నుంచి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.లేటెస్ట్‌గా నందిగామలో జరిగిన ఓ కార్యక్రమంలో మాజీ ఎంపీ కేశినేని నాని పాల్గొన్నారు. తాను రాజకీయాల నుంచి తప్పుకున్నానని, కాకపోతే ప్రజా సేవ మాత్రం వీడలేదన్నది ఆయన మాట. పదవిలో లేకపోయినా ప్రజలకు నిత్యం అందుబాటులోనే ఉంటానని తన మనసులోని మాట బయపెట్టారు. గడిచిన పదేళ్లు ఎవరి



దగ్గర కప్పు టీ కూడా తాగకుండా పని చేశానని తన గురించి కాసింత మంచి మాటలు చెప్పుకొచ్చారు.ప్రస్తుతం కేశినేని నాని చూపు బీజేపీపై పడింది. ఎంపీగా ఉన్న పదేళ్ల కాలంలో బీజేపీ నేతలతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. ఈ సంబంధాలను ఉపయోగించుకుని కాషాయం పార్టీలో చేరాలని భావిస్తున్నట్లు నాని అనుచరుల మాట. మరోవైపు ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరితో ఆయన ఇప్పటికే మంతనాలు చేసినట్టు తెలుస్తోంది. ఈ విషయమై పార్టీ హైకమాండ్ తో ఆయన చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.కూతురు శ్వేతకు రాజకీయ భవిష్యత్తు ఇవ్వడం కోసం ఆయన బీజేపీని ఎంచుకున్నట్లు వార్తలు లేకపోలేదు. కేశినేని నాని చేరికను టీడీపీ అంగీకరిస్తుందా? అనేది ఇక్కడ ఆసక్తికరమైన విషయం. ఒకవేళ కేశినేని నాని బీజేపీ తీర్థం పుచ్చుకుంటే విజయవాడ రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారే అవకాశాలున్నాయి.ఒక్కసారి విజయవాడ ఎంపీ నియోజకవర్గం విషయానికొస్తే.. విజయవాడలో కంటిన్యూగా రెండుసార్లు ఎంపీగా గెలిచినవారు ఆ తర్వాత రాజకీయాలకు దూరమైన సందర్భాలు ఉన్నాయి. గతంలో ఉపేంద్ర రెండుసార్లు (1996, 1998) కాంగ్రెస్ ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత రాజకీయాలకు దూరమయ్యారు. మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ కూడా అంతే. 2004, 2009 ఎన్నికల్లో ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత ఆయన గుడ్ బై చెప్పేశారు. ఇప్పుడు మాజీ ఎంపీ కేశినేని నాని వంతైంది. ఆయన కూడా 2014, 2019 ఎన్నికల్లో ఎంపీగా గెలిచి పార్లమెంటులో అడుగుపెట్టారు. ఈ క్రమంలో కేశినేని కూడా రాజకీయాలకు దూరమయ్యారు.

# కులవివక్షపై ఎక్కుపెట్టిన అస్త్రం “ఓ ప్రేమ కథ”




ప్రేమ. లవ్. ఇష్క్. కాదల్. రెండక్షరాల ఈ పదం యువతను ఎలా మెస్మరైజ్ చేస్తుందో తెలుసు కదా. ఎవరు, ఎప్పుడు, ఎలా, ఎవరితో లవ్‌లో పడతారో తెలీదు. ప్రేమకు కులం-మతం అడ్డుకావని నిరూపించిన ఘటనలెన్నో. కుల వివక్షకు, పరువు కోసం బలైన ప్రాణాలు -ప్రేమలెన్నెన్నో. ముఖ్యంగా కుల దురహంకారానికి బలైన యువ జంటలు చాలానే. అలాంటి కుల వివక్ష, పరువు హత్యలపై ఎక్కుపెట్టిన చిన్న సినిమానే “ఓ ప్రేమ కథ”. రాజ్ కుమార్ మండల డైరెక్షన్‌లో వచ్చిన ఈ సినిమా... యువతను, తల్లిదండ్రులను ఖచ్చితంగా ఆలోచింపజేసే సందేశాత్మక ప్రేమ కథ ఇది. వాలెంటైన్స్ డే రోజున రవీంద్ర భారతి పైడి జయరాజ్ ఆడిటోరియంలో సీనియర్ డైరెక్టర్ వీ. సముద్ర ఆధ్వర్యంలో రిలీజైంది.

**కథ-కథనం**

హరిప్రసాద్-సింధూర లీడ్ రోల్ చేశారు. బీటెక్ చదివి క్యాంపస్ సెలెక్షన్స్‌లో జాబ్ వచ్చినా తాత కోసం ఉన్న ఊర్లోనే వ్యవసాయం చేస్తుంటారు హరి. ఊర్లో అందరికీ తలలో నాలుకలా వ్యవహరిస్తుంటారు. ఉన్నతమైన భావాలు గల హరి... తన ఊర్లోనే ప్రెసిడెంట్ కూతురు సింధూరను లవ్ చేస్తారు. కులాంతర వివాహం చేసుకున్నందుకు తన తల్లిదండ్రులిద్దరినీ పెత్తందారులు హతమారుస్తారు. తన మనవడు కూడా అలాగే పరువు హత్యకు బలవుతాడా అని హరి తాత మదనపడుతూ ఉంటారు. తమ ప్రేమను అంగీకరించరని లేచిపోయి పెళ్లి చేస్కుందామని ప్రపోజల్ పెడుతుంది సింధూర. దానికి ఒప్పుకోని హరి... పెద్దల్ని ఒప్పించే పెళ్లి చేసుకుందాం అంటారు. ఓ దశలో సింధూర తండ్రి-తన అన్న హరిని చంపే ప్రయత్నం కూడా చేస్తారు. ఇంతకీ హరి-సింధూర ఒక్కటవుతారా ? పెద్దలను ఎదురించి ఏకమవుతారా ? లేక కులరక్కసికి బలవుతారా అన్నది క్లైమాక్స్. రైటర్ బాలు రాసిన డైలాగ్స్ అద్భుతం. తమాడ మీడియా సమర్పించిన “ఓ ప్రేమ కథ” రన్‌వే రీల్ యూట్యూబ్ ఛానల్‌లో ఉంటుంది. మీరూ ఓ లుక్కేయండి. ఖచ్చితంగా నచ్చుతుంది.





# ఛావాకు మోడీ ప్రశంసలు


## సంతోషాన్ని వెల్లడించిన నటుడు విక్కీ కౌశల్



విక్కీకౌశల్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఛావా' పై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించడంపై నటుడు విక్కీ కౌశల్ ఆనందం వ్యక్తంచేశారు. తమ చిత్రాన్ని ప్రశంసించిన ప్రధానికి ధన్యవాదాలు చెప్పారు. సంతోషంతో మాటలు రావడం లేదని తెలుపుతూ ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. ఒక చారిత్రక గౌరవం. గౌరవనీయులైన ప్రధాని నరేంద్రమోదీ ఛావాను ప్రశంసించడం, ఛత్రపతి శంభాజీ మహారాజ్ త్యాగాన్ని కీర్తించడం గర్వించదగిన గొప్ప క్షణం అని పేర్కొన్నారు. 98వ అఖిల భారత మరాఠీ సాహిత్య సమ్మేళనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఛావా' చిత్రాన్ని ఉద్దేశించి మాట్లాడారు. హిందీ సినిమాతో పాటు మరాఠీ చిత్రాల స్థాయిని పెంచడంలో మహారాష్ట్ర, ముంబయి కీలకపాత్ర పోషించింది. కొత్త సినిమా 'ఛావా' ప్రస్తుతం అంతటా ఆదరణ సొంతం చేసుకుంది. శివాజీ సావంత్ మరాఠీ నవల వల్లే ఈ శంభాజీ మహారాజ్ వీరత్వాన్ని చిత్ర రూపంలో పరిచయం చేయడం సాధ్యమైందని అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు శంభాజీ మహారాజ్ జీవితాధారంగా రూపొందిన చిత్రమే 'ఛావా'. శంభాజీ మహారాజ్‌గా విక్కీ కౌశల్, ఆయన భార్య యేసుబాయి పాత్రలో రష్మిక నటించారు. శంభాజీ కథలో కీలకమైన ఔరంగజేబు పాత్రను అక్షయ్ ఖన్నా పోషించారు. ఫిబ్రవరి 14న సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చి విశేష ఆదరణను సొంతం చేసుకుంది. విక్కీ కౌశల్ యాక్టింగ్‌కు సినీ ప్రముఖులు సైతం ఫిదా అవుతున్నారు. విక్కీ అద్భుతంగా నటించారంటూ ప్రశంసిస్తున్నారు. విడుదలైన తొలి వారంలో ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా రూ.300 కోట్లకు పైగా వసూలుచేసినట్లు విశ్లేషకుల అంచనా.




# హిచ్‌కాక్ రెండో ఎడిసన్ ప్రారంభించిన చిరు



ప్రపంచ సినిమాపై తనదైన ముద్ర వేసిన దర్శకుల్లో ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ ఒకరు. సస్పెన్స్ థ్రిల్లర్స్ తీసే దర్శక రచయితలకు ఆయన సినిమాలు ఇన్స్పిరేషన్. ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ 125వ జయంతి సందర్భంగా, అలానే ఆయన తొలి సినిమా విడుదలై వందేళ్లు అయిన సందర్భంగా హిచ్‌కాక్ సినీ జీవితంపై 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' పేరుతో సీనియర్ జర్నలిస్ట్, సినీ రచయిత పులగం చిన్నారాయణ,ఐఆర్‌టిఎస్ అధికారి రవి పాడితో కలిసి పుస్తకం తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 18న ఈ పుస్తకం ఫస్ట్ కాపీ విడుదలై, పుస్తకాలన్నీ అమ్ముడు కావడంతో సరికొత్త చేర్పులతో సెకండ్ ఎడిషన్ లాంచ్ చేశారు. 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' బుక్ సెకండ్ ఎడిషన్ తీసుకొచ్చారు. దీనిని మెగాస్టార్ చిరంజీవి లాంచ్ చేశారు. మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' బుక్ చూసిన చిరంజీవి ఆసక్తి కనబరిచారు. తాను పుస్తకం చదువుతానని తెలిపారు. తెలుగులో ఇటువంటి పుస్తకం తీసుకు రావడం అభినందనీయం అని ప్రశంసించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ... 'హిచ్ కాక్ సినిమాలు కొన్నిటిని నేను కాలేజీ చదువుతున్న రోజుల్లో చూశాను. ఈ పుస్తకాన్ని ఖాళీ సమయం దొరికినప్పుడల్లా పది పదిహేను రోజుల్లో చదివేస్తాను. ప్రపంచ సినిమా చరిత్రలో దిగ్గజ దర్శకుడి గురించి తెలుగులో బుక్ రావడం అభినందనీయం. ఇలాంటి పుస్తకాలను పులగం చిన్నారాయణ, రవి పాడి మరిన్ని సంకల్పించాలి' అని అన్నారు. ప్రసిద్ధ నవలా రచయిత మల్లాది వెంకట కృష్ణమూర్తి ఈ పుస్తకానికి ముందుమాట రాయడంతో పాటు ఆయన కెరీర్ లో తొలిసారి ఒక పుస్తకాన్ని ప్రశంసిస్తూ పాడ్ కాస్ట్ విడుదల చేశారు. అలాగే సంచలన దర్శకులు రామ్ గోపాల్ వర్మ కూడా ముందుమాట రాశారు.

# ఓటిటికి ముందే టీవీల్లో సక్రాంతికి వస్తున్నాం మూవీ

విక్టరీ వెంకటేష్ ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం సినిమాఓటిటికి ముందే టీవీలో ప్రేక్షకులను అలరించనుంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించారు. ఈ సంక్రాంతి పండుగకు ప్రేక్షకుల ముందుకు వచ్చిన బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ సినిమా ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఓటీటీ లవర్స్‌కి షాక్ ఇస్తూ..



ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సినిమాను ఓటీటీ కంటే ముందుగా టీవీలో టెలికాస్ట్ చేయబోతున్నట్లు ప్రకటించింది. మార్చి 1 సాయంత్రం 6 గంటలకు జీతెలుగులో ఈ సినిమా ప్రీమియర్ కాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. మరోవైపు ఈ చిత్రం ఓటీటీ తేదీ మరింత ఆలస్యం కాబోతున్నట్లు తెలుస్తుంది.

# ఓదెల-2లో నాగసాధుగా తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఓదెల 2 ఓదెల రైల్వే స్టేషన్ సినిమాకు సీక్వెల్‌గా ఈ సినిమా రాబోతుంది. సూపర్‌నాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాకు టాలీవుడ్ దర్శకుడు సంపత్ నంది కథను అందిస్తుండగా.. అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నాడు. మధు క్రియేషన్స్ మరియు సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్‌లపై డి. మధు నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో తమన్నా ఒక నాగ సాధువు పాత్రలో కనిపించనుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు. ఈ టీజర్ చూస్తుంటే.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్ చూస్తుంటే.. ఓదెల గ్రామాన్ని దుష్ట శక్తుల నుంచి నాగ సాధువు అయిన తమన్నా ఎలా రక్షిస్తుంది అనే కథాంశంతో ఈ సినిమా రాబోతుంది. ఇక టీజర్ బ్యాక్‌గ్రౌండ్‌లో వినిపించే శివ భక్తి గీతం గుస్ బంప్స్ తెప్పించేలా ఉండగా.. తమన్నా యొక్క నాగ సాధువు లుక్, ఆమె తీవ్రమైన యాక్షన్ సన్నివేశాలు టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి.



# ఈడీ తీరుపై మండిపడ్డ దర్శకుడు శంకరన్

## ఆస్తుల అటాచ్‌మెంట్ అక్రమమని వెల్లడి



కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు శంకర్ కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. 'ఎంథిరన్' సినిమాకు సంబంధించి నమోదైన కాపీరైట్ ఉల్లంఘన కేసులో శంకర్‌కు చెందిన దాదాపు రూ.10 కోట్ల విలువైన మూడు స్థిరాస్తులను ఈడీ అటాచ్ చేయడంపై ఆయన మౌనం వీడారు. ఈడీ చర్యలపై ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. కోర్టు తీర్పును పక్కనపెట్టి ఈడీ ఇలాంటి చర్యలకు పాల్పడటం తనని ఎంతగానో బాధించిందని ఆయన పేర్కొన్నారు. చెన్నై జోనల్ కార్యాలయం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తీసుకున్న చర్యలను ఉద్దేశించి పలు విషయాలను ప్రేక్షకుల దృష్టికి తీసుకురావాల నుకుంటున్నా. 'ఎంథిరన్' చిత్రానికి సంబంధించి నిరాధారమైన ఆరోపణలను ఆధారంగా చూపించి నాకు సంబంధించిన మూడు స్థిరాస్తులను తాత్కాలికంగా అటాచ్ చేశారు. ఈ చర్య న్యాయపరమైన వాస్తవాలను తప్పుదోవ పట్టించడమే కాకుండా చట్ట పక్రియ దుర్వినియోగాన్ని సూచిస్తుంది. 'ఎంథిరన్' కాపీరైట్ కేసుకు సంబంధించి ఇప్పటికే హైకోర్టు క్షుణ్ణంగా విచారణ జరిపి తీర్పునిచ్చిన విషయాన్ని హైలైట్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సాక్ష్యాధారాలు, ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం 'ఎంథిరన్' చిత్రానికి సంబంధించిన అసలైన హక్కులు తనకే ఉన్నాయంటూ అరూర్ తమిళనాథన్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ కేసుపై ఇప్పటికే న్యాయస్థానం తీర్పునిచ్చినప్పటికీ, ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీఐఐ) ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకొని ఈవిధంగా ఈడీ నా ఆస్తులను అటాచ్ చేసింది. కాపీరైట్ ఉల్లంఘన అనేది జరగలేదని న్యాయస్థానం ఇచ్చిన తీర్పును పక్కనపెట్టి ఇలా చర్యలు తీసుకోవడం నన్నెంతో బాధించింది' అని ఆయన పేర్కొన్నారు. తన కథ 'జిగుబా'ను కాపీ కొట్టి శంకర్ 'ఎంథిరన్' సినిమా తెరకెక్కించారంటూ అరూర్ తమిళనాథన్ అనే వ్యక్తి 2011లో కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. శంకర్ కాపీరైట్ చట్టాన్ని ఉల్లంఘించారని పిటిషన్‌లో పేర్కొన్నారు. మరోవైపు, ఈ కేసు విషయమై ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీఐఐ) నివేదిక కూడా శంకర్‌కు వ్యతిరేకంగా వచ్చింది. జిగుబా కథకు, రోబో సినిమాకు మధ్య చాలా పోలికలు ఉన్నాయని తెలిపింది. శంకర్ కాపీరైట్ చట్టంలోని సెక్షన్ 63ని ఉల్లంఘించినట్లు ఆ వివరాల ఆధారంగా ఈడీ స్పష్టం చేసింది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు జరుగుతోందని పేర్కొంది.

# కుంభమేళాకు కొనసాగుతున్న తాకిడి

- 60కోట్ల మంది వచ్చారని వెల్లడించిన యోగి



**లక్నో,ఫిబ్రవరి22( వెలుతురు):**
ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతోన్న కుంభమేళాకు పెద్దఎత్తున భక్తులు పోటెత్తుతున్నారు. కుంభమేళా తుదిదశకు చేరుకోవడంతో రోజురోజుకు భక్తుల రాక పెరుగుతోంది. పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసేందకు భారీగా తరలి వస్తున్నారు. ఈ క్రమంలో అయోధ్య, వారణాసిలను సందర్శించుకునేందుకు వెళ్లడంతో అక్కడా భక్తజనసందోహంగా మారింది. ఈ క్రమంలో జనవరి 13 నుంచి ఫిబ్రవరి 22 మధ్య 60 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. మహాకుంభ్ శక్తిని యావత్ ప్రపంచం కీర్తిస్తోందని ఆయన పేర్కొన్నారు. మన రాష్ట్ర సామర్థ్యం, అభివృద్ధిపై నమ్మకం లేనివారు కుంభమేళాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మహాశివరాత్రి లోపు 60 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరిస్తారని ముందు అనుకున్నామని.. కానీ దానికి ముందే అంచనాలకు మించి ప్రజలు హాజరయ్యారని అన్నారు. ప్రతీ 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలుకాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. మొత్తం 40 నుంచి 45 కోట్ల మంది రావచ్చని తొలుత అంచనా వేశారు. కానీ, ప్రపంచం నలుమూలల నుంచి నిత్యం సరాసరి కోటిన్నర మంది వరకు వస్తున్నారు. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు వచ్చినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం మరో నాలుగు రోజుల్లో ముగియనుండడంతో భక్తులు భారీగా తరలివస్తున్నారు. అలాగే యూపి ప్రభుత్వం ఎప్పటికప్పుడు భద్రతా చర్యలు తీసుకుంటోంది.

# ఉనికిలో లేని శాఖకు మంత్రి

- 20 నెలల తరవాత గుర్తించిన ఆప్ ప్రభుత్వం
- దుమ్మెత్తి పోసిన బిజెపి



**చండీఘడ్ , ఫిబ్రవరి22( వెలుతురు):**
ఉనికిలో లేని ఒక శాఖకు పంజాబ్‌లో ఓ మంత్రి బాధ్యతలు నిర్వహించటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అధికారంలో ఉన్న ఆప్‌ను ఇరుకున పెట్టేలా ఉంది. . ఈవిషయాన్ని 20 నెలల తర్వాత పంజాబ్ ప్రభుత్వం గుర్తించింది. దానిని సవరించేందుకు ఇచ్చిన ఒక గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ఈ విషయం వెల్లడైంది. దీనిపై భాజపా తీవ్ర విమర్శలు గుప్పించింది. 2022 మార్చిలో పంజాబ్‌లో భగవంత్ మాన్ నేతృత్వంలో ఆప్ ప్రభుత్వం ఏర్పడింది. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2023 మేలో కుల్దీప్‌సింగ్ ధలివాల్ కు రెండు శాఖలు కేటాయించింది. ఎన్ఆర్ఐ వ్యవహారాలు, అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ డిపార్ట్‌మెంట్ బాధ్యతలు అప్పగించింది. 2024లో చివర్లో మరోసారి పునర్వ్యవస్థీకరణ జరిగింది. ఆమేరకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. తాజాగా దానిని సవరించింది. కుల్దీప్‌సింగ్‌కు కేటాయించిన అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ శాఖ ఉనికి లేకపోవడం వల్ల సెప్టెంబర్‌లో ఇచ్చిన నోటిఫికేషన్‌లో మార్పులు చేస్తున్నట్లు అందులో పేర్కొంది. దీనిపై భాజపా విమర్శలు గుప్పించింది. పంజాబ్‌లో పాలనను ఆప్ ఒక జోక్‌గా మార్చింది. ఉనికిలో లేని శాఖకు 20 నెలలుగా ఆ మంత్రి బాధ్యతలు నిర్వర్తించారు. అలాంటి ఒక శాఖను తన మంత్రి నిర్వహిస్తున్నారనే విషయం సీఎంకు కూడా తెలియదంటే పరిస్థితి ఎలా ఉందో ఆలోచించుకోండని మండిపడింది. ఇప్పుడు బిజెపి చేతికి ఇదో అస్త్రంగా మారింది.

# పాక్ జైలు నుంచి 22మంది మత్స్యకారుల విడుదల

**లాహోర్,ఫిబ్రవరి22( వెలుతురు):**



పాకిస్థాన్ జైలు నుంచి 22 మంది మత్స్యకారులు విడుదలయ్యారు. గతకొంతకాలంగా వీరు కరాచీ కారాగారంలో మగ్గుతున్నారు. వీరంతా అంతర్జాతీయ జలసంధిని దాటినందుకు అరెస్ట్ అయ్యారు. వారి శిక్షాకాలం పూర్తికావడంతో కరాచీలోని మాలిర్ కారాగారం నుంచి శుక్రవారం బయటకువచ్చారు. ఆ మత్స్యకారుల్ని భారత్‌కు అప్పగించే అవకాశం ఉందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ క్రమంలో భారత జాలర్లకు ఈది ఫౌండేషన్ సహాయసహకారాలు అందించింది. వారు కరాచీ నుంచి లాహోర్‌కు వెళ్లడానికి కావాల్సిన రవాణా సౌకర్యాలు ఏర్పాటుచేసింది. అక్కడి నుంచి వారు భారత్‌కు రానున్నారు. ఆ సంస్థ మత్స్యకారులకు ప్రయాణఖర్చులు, కొన్ని బహుమతులు, నగదు అందించింది. ఈ సందర్భంగా భారత్–పాక్ ప్రభుత్వాలకు ఈది ఫౌండేషన్ ఛైర్మన్‌ ÷జైల్ ఈది ఒక అభ్యర్థన చేశారు. ఎలాంటి దురుద్దేశం లేకుండా పొరపాటున అంతర్జాతీయ జలాల సరిహద్దులు దాటుతున్న వారిపై దయతో వ్యవహరించాలని అభ్యర్థించారు. వాఘా సరిహద్దు ద్వారా పాక్ అధికారులు ఈ జాలర్లను భారత్‌కు అప్పగిస్తారు. అన్ని ప్రక్రియలు పూర్తిచేసిన తర్వాత మన అధికారులు వారిని స్వస్థలాలకు పంపేందుకు ఏర్పాట్లుచేస్తారు. మత్స్యకారులు సరిహద్దులను సరిగా గుర్తించక పోవడంతో ఇరువైపులా ఈ అరెస్టులు జరుగుతున్నాయి. ఇదిలాఉంటే.. జనవరి 1న ఇరుదేశాల ఖైదీల జాబితా మార్పిడి జరిగింది. పాకిస్థాన్‌లో 266 మంది భారత ఖైదీలు ఉన్నారు. భారత జైళ్లలో మొత్తం 462 మంది పాకిస్థానీయులు ఉన్నట్లు మన దేశ జాబితా పేర్కొంది. ఈ సందర్భంగా ఇరు దేశాలు ఈ విషయంలో కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది.

# ఉన్నతాధికారి ఇంట్లో ముగ్గరు మృత్యువాత

- హత్యా..ఆత్మహత్యా అన్న అనుమానాలు
- దర్యాప్తు చేపట్టిన పోలీసు విభాగం





**తిరువనంతపురం,ఫిబ్రవరి22( వెలుతురు):**
కేంద్ర ప్రభుత్వంలో ఉన్నతహోదాలో ఉన్న ఓ అధికారి ఇంట్లో మరణాలు మిస్టరీగా మారాయి. ఆయనతో పాటు తల్లి, సోదరి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. కేరళలో జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. మనీశ్ విజయ్ కొచ్చిలో సెంట్రల్ ఎక్సైజ్ అండ్ జీఎస్టీ విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల ఆఫీసుకు నాలుగు రోజులు సెలవులు పెట్టారు. అవి పూర్తయిన తర్వాత కూడా ఆయన తిరిగి విధుల్లోకి రాలేదు. దాంతో మనీశ్‌ను కలిసేందుకు స్నేహితులు ఎర్నాకుళం జిల్లాలోని అతని క్వార్టర్స్‌కు వెళ్లి చూశారు. కానీ అక్కడికి వెళ్లగానే దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి తలుపులు తీయగా మనీశ్ ఒక గదిలో, ఆయన సోదరి షాలిని మరో గదిలో ఉరికి వేలాడుతూ కనిపించారు. వారి తల్లి వేరే గదిలో మంచంపై నిర్జీవంగా కనిపించింది. ఆ మృతదేహాన్ని తెల్లని వస్త్రంలో చుట్టి పూలు చల్లినట్లుగా ఉంది. పక్కనే వీరు ముగ్గురూ దిగిన ఫొటో ఉంది. దీంతో ఈ ఘటన అనుమానాలకు దారితీసింది. ఆమె ముందే చనిపోయి ఉండొచ్చని, లేకపోతే ముందే చంపేసి, వీరు ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. కొద్దిరోజుల క్రితమే వారు మృతి చెందినట్లు కొచ్చి పోలీస్ కమిషనర్ మీడియాకు వెల్లడించారు. ఫొరెన్సిక్ పరీక్ష తర్వాత ఈ మరణాలకు గల కారణాలు తెలుస్తాయన్నారు. అలాగే ఒక గదిలో డైరీని గుర్తించారు. విదేశాల్లో ఉన్న సోదరికి తమ మరణం గురించి సమాచారం ఇవ్వాలని, ఇంట్లో ఉన్న అన్ని పత్రాలను ఆమెకు అందించాలని కేరళ పోలీసులను ఉద్దేశించి అందులో పేర్కొన్నట్లు సమాచారం. దీంతో వీరు ఆత్మహత్యకు పాల్పడి ఉంటారన్న అనుమానాలు బలపడుతున్నాయి. మనీశ్ కుటుంబం స్వరాష్ట్రం ఝార్ఖండ్. ఆయన గతంలో కోళికోడ్ ఎయిర్‌పోర్ట్‌లో కస్టమ్స్ విభాగంలో పనిచేశారు. తర్వాత సెంట్రల్ ఎక్సైజ్ అండ్ జీఎస్టీ విభాగానికి బదిలీ అయ్యారు. కొద్దినెలల నుంచి ఆయనతో పాటు తల్లి, సోదరి కూడా ఉంటున్నారు. ఇక షాలిని ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో తొలిర్యాంకు సాధించారు. ఆ పరీక్షల్లో జరిగిన అవకతవకలకు సంబంధించిన కేసును సీబీఐ విచారిస్తోంది. ఈ కేసులో ఆమె నిందితురాలిగా ఉన్నారు. దీంతో మనస్తాపానికి గురై వీరి కుటుంబం ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఇటీవల మనీశ్ లీవ్ పెట్టింది కూడా ఆ లీగల్ కేసు పనిమీదే అని తెలుస్తోంది. దీనిపై దర్యాప్తు జరుగుతోందని పోలీసులు తెలిపారు.

# పాలమూరుపై పంతాల్

## బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్






**మహబూబ్ నగర్, ఫిబ్రవరి 22, ( వెలుతురు)**
పాలమూరు జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. పాలమూరు ప్రగతిపై పచ్చి అబద్ధాలు చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా జలాలను ఏపీ యథేచ్చగా తరలించుకపోతుంటే ఆపడం చేతగాక.. బీఆర్ఎస్ మీద రంకెలేయడమేంటని ప్రశ్నించారు.టీడీపీ, కాంగ్రెస్ పాలమూరుకు తీరని ద్రోహం చేసింది రేవంత్ రెడ్డి. ఇదిచరిత్ర చెపుతున్న సత్యం. పాలమూరును దత్తత తీసుకున్న అని చెబుతూనే పడావు పెట్టిండు నీ గురువు చంద్రబాబు. పాలమూరు ప్రాజెక్టులను పెండింగ్ ప్రాజెక్టులుగా మార్చి.. పాలమూరు ప్రజల బతుకుల్లో నిప్పులు పోసింది కాంగ్రెస్. పాలమూరును ఎండబెట్టిన పాపం కాంగ్రెస్, టీడీపీలదే. ఆ 2 పార్టీల్లో ఉన్న రేవంత్ రెడ్డికి ఆ రెండు పాపాల్లో వాటా ఉంది. నువ్వు వక్రీకరించినంత మాత్రాన చరిత్ర మారుతుందా..? నీ వక్రబుద్ధి ప్రజలకు తెలియకుండా పోతుందా..?" అని హరీశ్ రావు ప్రశ్నించారు."పోతిరెడ్డిపాడు నీళ్లు తరలిస్తుంటే హారతులు ఇచ్చి.. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఊడిగం చేసింది కాంగ్రెస్ నేతలే. అలాంటి చరిత్ర మరిచి రేవంత్ మాట్లాడటం గురివింద సామెత ను గుర్తు చేస్తోంది. చంద్రబాబుకు ఊడిగం చేసినా మోదీకి భయపడి బడే భాయ్ అన్నా అది రేవంత్ రెడ్డికే సాధ్యం. రేవంత్ కు నీటి విలువ తెలియదు. నోటి విలువ తెలియదు. తెలిసింది ఒక్క అవినీతి నోట్ల విలువ మాత్రమే. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతలకు అడ్డుపడుతూ కేసులు వేయించిన వ్యక్తివి నువ్వే" అని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకుంటే పాలమూరు ఎత్తిపోతల పూర్తి చేసి నారాయణపేట కొడంగల్ రైతుల కాళ్లు కడిగేవాళ్లమని హరీశ్ రావు అన్నారు. వలసలకు, ఆకలి చావులకు నిలయంగా మారిన పాలమూరు తలరాతను మార్చింది కేసీఆర్ అని స్పష్టం చేశారు. పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చారని గుర్తు చేశారు."పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో దాదాపు 12 లక్షల ఎకరాల ఆయకట్టుకు పాలమూరులో నీళ్లు అందించిన ఘనత మాది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పూర్తికాగానే మరో ఏడు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఒక్క ఎకరానికి నీళ్లు ఇవ్వని నువ్వు కేసీఆర్ మీద రంకెలేస్తావా..? సూర్యుడి మీద ఉమ్మేసినట్టే. 14 నెలల్లో ఒక్క చెక్ డాం కూడా కట్టని ముఖ్యమంత్రివి నువ్వు కేసీఆర్ గురించి మాట్లాడుతావా..? నీ 14 నెలల పాలన మీద చర్చకు నేను సిద్ధం. నీ సవాలును స్వీకరిస్తున్నా. ఏ రోజు చర్చ చేద్దాము, ఎక్కడ చర్చ చేద్దామో నువ్వే చెప్పు. నువ్వు చెప్పిన చోటికి, చెప్పిన సమయానికి వస్తా. నీ కొడంగల్ నియోజకవర్గమైన సరే, చివరకు నీ ఇంట్లో అయినా సరే తప్పకుండా వస్తా" అంటూ హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు.నారాయణపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. గత పాలకులు పాలమూరు జిల్లాను పట్టించుకోలేదని విమర్శించారు. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ పాలన సరిగా లేదని విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. "10 ఏళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు.. 12 ఏళ్ల నుంచి మోడీ ప్రధానిగా ఉన్నారు. 12 నెలలుగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలో ఉంది. ప్రతిపక్ష నేతగా కేసీఆర్, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు వస్తే సీఎం నేను సిద్ధం. గత పదేళ్ల పాలనపై చర్చిద్దాం" అంటూ సవాల్ విసిరారు.

# బతికిన బతుకమ్మ కుంట



**హైదరాబాద్, ఫిబ్రవరి 22 ( వెలుతురు)**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో చెరువులు కుంటల సంరక్షణ పునరుద్ధరణలో.. హైడ్రా మరో విజయం సాధించింది. బఫర్ జోన్లలో నాళాలపైన అక్రమ నిర్మాణాలను కూల్చివేయడంతో పాటు చెరువులను పునరుద్ధరించే పనులు నిర్వహిస్తున్న హైడ్రా.. అంబర్ పేట్ బతుకమ్మ కుంటలో తవ్వకాలు చేపట్టింది. మోకాల లోతు తవ్వగానే బతుకమ్మ కుంటలో నీళ్లు వచ్చాయి. దీంతో బతుకమ్మకుంట బ్రతికే ఉందంటూ స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.రేవంత్ సర్కారు ఏర్పాటు చేసిన హైడ్రా పుణ్యమా అంటూ అంబర్ పేట్‌లోని బతుకమ్మకుంట బయటపడింది. కబ్జా చెర వీడడంతో దీని అభివృద్ధి పైన హైడ్రా దృష్టి పెట్టింది. ఇళ్లను కూల్చకుండా కుంటపైనే దృష్టిపెట్టింది. ఆ తర్వాత చెత్త, మొక్కల్ని తొలగించిన అధికారులు తాజాగా చెరువులో పూడిక తీయడం స్టార్ట్ చేశారు. బుధవారం జేసీబీలు కేవలం అడుగున్నర తవ్వగా లోపల నుంచి వాటర్ ఉబికి వచ్చాయి. ఈ దృశ్యాన్ని చూస్తున్న స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ.. కుంట అభివృద్ధిలో తమ వంతు సహకారాన్ని అందించడానికి ముందుకు వచ్చారుబడాబాబుల కబ్జాలకు గురై కుంట ఎండిపోయి జీవం పోయిందనుకున్న బతుకమ్మ కుంట బ్రతికే ఉందని తెలిసి స్థానికులు చేరుకుంటున్నారు. ఆ కుంటలో మోకాళ్ల లోతు మట్టి తీయగానే బిరబిర గంగమ్మ బయటకు వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. అయితే ఇటీవల కొందరు ఇది బతుకమ్మకుంట కాదు.. మా స్థలమని నమ్మబలికిన వారు ఇప్పుడేమంటారు అక్కడి స్థానికులు ప్రశ్నిస్తున్నారు.కాగా హైదరాబాద్‌ను మహా నగరంగా తీర్చిదిద్దేందుకు హైడ్రా చర్యలు చేపడుతుంది. నగరంలో ట్రాఫిక్ సమస్యలను తీర్చిదిద్దేందుకు చర్యలు చేసేందుకు కృషి చేస్తున్నారు. దాని కోసం జీహెచ్ఎంసీ హెచ్-సిటీ ప్రాజెక్టు పేరులో ఫ్లై ఓవర్లు, జంక్షన్ల అభివృద్ధి, అండర్‌పాస్‌ల నిర్మాణాలకు రూ.5,942 కోట్ల విలువైన 38 పనులకు ప్రభుత్వం పాలనా పరమైన అనుమతులు ఇచ్చింది. ఇక ఫోర్త్ సిటీ లక్ష్యం, నగరం నలుమూలలా మెట్రో విస్తరణ, అంతర్జాతీయ సంస్థలకు హైదరబాద్ ఫస్ట్ ఛాయిస్‌గా ఎదుగుతుండడంతో కొత్త టెక్నాలజీ రంగాలకు హబ్‌గా హైదరాబాద్‌ను నిలిపేందుకు, ఏఐ, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు.రాబోయే రోజుల్లో హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున ఆధునిక సదుపాయాల వృద్ధికి.. ప్రభుత్వం నడుంబిగించడమే కాకుండా నగరాన్ని సస్టైనబుల్ సిటీగా తీర్చిదిద్దడమే హైడ్రా లక్ష్యమని ప్రభుత్వం చెబుతుంది. ఇందులో భాగంగా బతుకమ్మ కుంటలో కొన్ని అడుగుల తవ్వకాలకే నీళ్లు ఉబికిరావడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. హైడ్రా చర్యల వల్లే బతుకమ్మకుంటకు పునరుజ్జీవం దక్కిందని కాంగ్రెస్ నేతలు కుంట వద్ద సంబరాలు చేసుకుంటున్నారు.ఏర్పాటైన అతి తక్కువ కాలంలోనే ఔటర్ రింగ్ రోడ్డు వరకు తన పరిధిని పెంచుకొని చెరువులు, కుంటలు, నాళాలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యతలను హైడ్రా చేపట్టింది. కాగా అతి త్వరలోనే హైడ్రా మొదటి పోలీసు స్టేషన్ కూడా ఏర్పాటు కానుంది. ఈ నేపథ్యంలో రాబోయే హైడ్రా చర్యలపై ఆసక్తి నెలకొంది.

# ఐదేళ్ల తర్వాత సేమ్ సీన్

- నీటి దొంగలు అంటూ ఆరోపణలు




**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ( వెలుతురు)**
తెలంగాణలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్ లో ఐదేళ్ల పాటు జగన్ సీఎంగా ఉన్నారు. అప్పుడు కాంగ్రెస్ ఇద్దరు కుమ్మక్కయ్యారని, జగన్ తో లాలూచీపడి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టారని ఆరోపించింది. ఇప్పుడు ముఖ్యమంత్రులు మారినా అదే విమర్శ మళ్లీ వినపడుతుంది. ఈసారి తెలంగాణలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉండగా, ఏపీలో చంద్రబాబు సీఎంగా ఉన్నారు. కృష్ణానది నీటిని ఏపీ తరలించుకుపోతున్నా పట్టించుకోవడం లేదని అప్పుడూ..ఇప్పుడూ ఆరోపణలు ఒక్కటే. దీనికి ముఖ్యమైన కారణం ఇద్దరి ముఖ్యమంత్రుల మధ్య ఉన్న సాన్నిహిత్యమే కారణమని చెప్పకతపపదు. అదే విపక్షాలకు వరంగా మారిందని చెప్పాలి. ఎందుకంటే కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏపీలో జగన్ సీఎంగా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్లి వచ్చారు. తర్వాత ఇద్దరి మధ్య బంధం బలపడింది. జగన్ కూడా ప్రగతి భవన్ కు వచ్చి కేసీఆర్ తో ముచ్చటించారు. కేటీఆర్ కూడా జగన్ సీఎం కాక ముందు ఆయన నివాసానికి వెళ్లి మాట్లాడి వచ్చారు. ఇలా ఈ ఇద్దరి మధ్య సఖ్యత అనేది బాగా ఉందని అందరికీ తెలిసిందే. బహిరంగ రహస్యమే. అయితే రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య సఖ్యత ఉండటాన్ని ఎవరూ తప్పుపట్టడానికి వీలులేదు. కానీ దానిని రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ విపక్షాలు ఎదిగేందుకు చేస్తున్న ప్రయత్నమే ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. మొన్నటి ఎన్నికల్లోనూ జగన్ గెలుస్తారని కేసీఆర్ వ్యాఖ్యానించారురేవంత్, చంద్రబాబు... ఇక 2023 ఎన్నికల్లో తెలంగాణ లో కాంగ్రెస్ రాగా, 2024 ఎన్నికల్లో ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చింది. రెండు ప్రభుత్వాలకు సారూప్యత లేదు. అయితే ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన వారే కావడంతో పాటు ఆయన రాజకీయ గురువు అని భావించే చంద్రబాబుతో లాలూచీ పడి రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టుపెడుతున్నారని ప్రస్తుత బీఆర్ఎస్ ఆరోపిస్తుంది. కొంతకాలం క్రితం చంద్రబాబు కూడా వచ్చి రేవంత్ రెడ్డితో సమావేశమై రాష్ట్ర విభజన సమస్యలపై చర్చించి వెళ్లారు. అయితే ఇద్దరి పార్టీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరి రాష్ట్రం వారికి కావాలి. జగన్ కోసం కేసీఆర్, చంద్రబాబు కోసం రేవంత్ లు రాష్ట్రాన్ని పణంగా పెట్టరు. ఎందుకంటే ఏమాత్రం నలుగురి లో ఏ ఒక్కరు రాష్ట్ర ప్రయోజనాలు పణంగా పెట్టినా ప్రజలు రాజకీయ సమాధి కట్టేస్తారని తెలయని నేతలు కాదు. కృష్ణా నదిని తరలించుకుపోతుంటే కేసీఆర్ చూస్తూ ఊరుకుండరు. అలాగే రేవంత్ రెడ్డి కూడా మౌనంగా ఉండరు. ఖచ్చితంగా పోరాడతారు. కేఆర్ఎంబీ ఒకటి ఉంది. అది నిర్ణయించిన మేరకే నీటి వాటాలుంటాయి తప్పించి ఎవరిష్టం వారు నీటిని తోడుకుపోయే అవకాశం ఉండదు. కానీ రాజకీయాలకు ఇవన్నీ అనవసరం. ఎవరు విపక్షంలో ఉన్నప్పటికీ ఈ ఆరోపణలను కట్టిపెట్టి వాస్తవాలను ప్రజల ముందుంచాలి. అయితే రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులుగా ఎవరున్నా సఖ్యతగానే ఉంటూ ఇరురాష్ట్రాల రైతుల, ప్రజల కు సాగు,తాగునీరు అందించగలగాలి. అదే కదా? ఎవరైనా కోరుకునేది. అందుకే విపక్షాలు విమర్శలు మాని సహేతుకమైన సూచనలు చేస్తే బాగుంటుంది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com